f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
27-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 207
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : ఏకాదశి సా.09.32 వరకు, నక్షత్రం: మూల, ఉ:07.16 వరకు, వర్జ్యం: మ.12.24-01.50 వరకు, దుర్ముహూర్తం: ఉ.04.50-05.40 వరకు, రాహుకాలం: మ.04.57-06.30 వరకు



## శివశక్తి పాయింట్ వద్ద రోవర్ చక్కర్లు..

మరో వీడియో షేర్ చేసిన ఇస్రో

2

### ప్రధాని ప్రకటన చరిత్రాత్మకం : అమిత్ షా



## భానుడిపై పరిశోధనలకు ఇస్రో సిద్ధం..

సెప్టెంబరు 2న ఆదిత్య-ఎల్ 1 ప్రయోగం

**బెంగళూరు, ఆగస్టు 26 :** జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3ని విజయవంతంగా దించి అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థ. ఇప్పుడు అదే ఉత్సాహంపై సూర్యుడి రహస్యాలను కనుగొనేందుకు ఇస్రో సిద్ధమైంది. సెప్టెంబరు 2వ తేదీన ఆదిత్య-ఎల్ 1 ప్రయోగం చేపట్టనుంది. ఈ విషయాన్ని ఇస్రో అధికారి ఒకరు వెల్లడించారు. సెప్టెంబరు 2న ఈ ప్రయోగం చేపట్టే అవకాశాలున్నాయి అని సదరు అధికారి తెలిపారు. ఇప్పటికే ఈ ఉపగ్రహాన్ని సతీశ్ ధవన్ ..మిగతా 2లో

Chandrayaan-3

# జై విజ్ఞాన్ జై అనుసంధాన్



విదేశీ పర్యటన నుంచి నేరుగా ఇస్రోకి చేరిక

ఇది అసాధారణ విజయం

శాస్త్రవేత్తలకు ప్రధాని అభినందనలు, ప్రశంసలు

భారత్ వెలుగు దిక్సూచిగా మారిందని కితాబు

ఇంటిపైనే కాదు.. చంద్రుడిపైనా మన త్రివర్ణ పతాకం

విజయాల స్ఫూర్తితో గగన్‌యాన్‌కు సిద్ధమవుదాం

ప్రధాని నరేంద్ర మోడీ

పూర్తి వివరాలు.. 2లో

### ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవం

చంద్రయాన్-3 దిగిన ప్రదేశాకి 'శివశక్తి' పాయింట్‌గా నామకరణం

చంద్రయాన్-2 కూలిపోయిన ప్రదేశానికి 'తిరంగా' పేరు

గతంలో ఎవరూ సాధించని విజయాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు సాధించారు.. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ దూసుకెళ్తోంది.. మన దేశం ప్రపంచానికి దిక్సూచిగా మారింది. దక్షిణాఫ్రికాలో పర్యటిస్తున్నప్పటికీ, నా మనసంతా చంద్రయాన్3పైనే ఉంది.. ఇస్రో సాధించిన విజయం చాలా గర్వకారణం.. ఈ విజయం అసాధారణమైనది.. అంతరిక్ష చరిత్రలో భారత్ సరికొత్త చరిత్రను సృష్టించింది.. విజ్ఞానాన్ని మానవ కల్యాణం కోసం వినియోగించాలి.. మీ వైజ్ఞానిక సేవలకు గౌరవ వందనం చేస్తున్నాను.. -ప్రధాని

సృష్టికి ఆధారం నారీశక్తి.. చంద్రయాన్3లో మహిళలు తమ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పారు.. చంద్రయాన్-3 కోసం మహిళలు చేసిన కృషి ప్రశంసనీయం.. ప్రపంచంలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపగలమని మనం నిరూపించాం.. -ప్రధాని మోడీ

### అందుకే 'శివశక్తి' పేరు సూచించా: మోడీ



## సిలిండర్ పేలి 10మంది సజీవదహనం

మరో 20 మంది గాయాలు

రైల్లోకి అక్రమంగా తీసుకొచ్చిన సిలిండర్‌పై టీ చేస్తుండగా ప్రమాదం

ప్రమాద సమయంలో బోగీలో 65 మంది ఉన్నట్లు రైల్వే అధికారులు వెల్లడి

మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం..

మదురై రైలు ప్రమాదంపై దీదీ దిగ్భ్రాంతి

**మదురై, ఆగస్టు 26:** తమిళనాడులో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. మదురై రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న రైలు బోగీ (ప్రైవేటు పార్టీ కోచ్)లో అగ్నిప్రమాదం సంభవించింది. శనివారం తెల్లవారుజామున 5.15 గంటల ప్రాంతంలో జరిగిన ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం చెందారు. రైల్లోకి అక్రమంగా తీసుకొచ్చిన సిలిండర్‌పై టీ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు దక్షిణ రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ప్రైవేటు ..మిగతా 2లో

### మంచిమాట

నీకంటూ ఒక లక్ష్యం ఏర్పరుచుకోకపోతే, ఎవరో ఒకరు తమ లక్ష్యం కోసం నిన్ను వాడుకుంటారు.

శుభోదయం

## నేడు ఖమ్మంకు అమిత్ షా



ఖమ్మంలో భారీ బహిరంగ సభ

ముస్తాబైన ఖమ్మం నగరం

పర్యటన, బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, సీపీ



**ఖమ్మం, ఆగస్టు 26 (మనం బ్యూరో) :** కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేడు ఖమ్మం రానున్నారు. ఢిల్లీ నుండి నేరుగా విజయవాడకు చేరుకుంటారు. అక్కడ నుండి ప్రత్యేకమైన హెలికాప్టర్‌లో ఖమ్మం చేరుకుంటారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభలో అమిత్‌షా పాల్గొని ప్రసంగిస్తారు. ఆ తర్వాత బిజెపి నేతలతో సమావేశమవుతారు. అమిత్ షా రాక సందర్భంగా ఖమ్మం ముస్తాబైంది. నగరమంతా తోరణాలు, ప్లెక్సీలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. లక్ష మంది జనాన్ని సమీకరించనున్నట్లు జిల్లా బీజేపీ నేతలు తెలిపారు.

**పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, సీపి**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, సీఆర్పీఎఫ్ కమాండెంట్ ధరమ్ వీర్ జాఖర్‌లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో కేంద్ర హోంమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యటనకు ..మిగతా 2లో

## కుటుంబ పాలనను అంతమొందించాలి

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

తెలంగాణ కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి

పోరాటం ప్రజలది.. బాగుపడ్డది కేసీఆర్ కుటుంబం

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌నే మోసం చేసిన కేసీఆర్

చేవెళ్ల వేదికగా కాంగ్రెస్ అధ్యక్షుడు కర్గే పిలుపు



**చేవెళ్ల, ఆగస్టు 26 (మనం న్యూస్):** కేసీఆర్ కుటుంబ పాలనను అంతమొందించేదుకు కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని చేవెళ్ల వేదికగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపునిచ్చారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌నే కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. చేవెళ్ల ప్రజాగర్జన కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఉద్యమం గుర్తు చేసుకుంటే దుఖం వస్తుంది. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది పాల్గొన్నారు. అయితే తెలంగాణ వల్ల ఒకే కుటుంబం లాభపడింది. పోరాటం ప్రజలది అయితే లాభపడ్డది మాత్రం కేసీఆర్ కుటుంబమన్నారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస అధినేత్రి సోనియా ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారు. కాంగ్రెస్ లేకుంటే తెలంగాణ తెచ్చే శక్తి కేసీఆర్‌కు ఎక్కడిదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు బలం ఇచ్చింది మేమే. మాకు మద్దతు ఇవ్వాల్సిన కేసీఆర్ ఇవ్వకపోగా ఇప్పుడు మాపైనే విమర్శలకు దిగుతున్నారని దుయయబట్టారు. తెలంగాణ క్రెడిట్ అంతా ..మిగతా 2లో

### దళిత గిరిజనులకు పెద్దపీట వేస్తాం

## అధికారం కాంగ్రెస్ దే

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12స్థానాలు గెలుస్తాం

హుజూర్‌నగర్-కోదాడలో 50వేల మెజార్టీ సాధిస్తాం

నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హుజూర్‌నగర్, ఆగస్టు26, (మనం న్యూస్):** ఎన్నికల సర్వేలు అన్ని కాంగ్రెస్ వైపే ఉన్నాయని 70స్థానాలు గెలిచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ భవన్‌లో శనివారం నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనాయకులు, బూత్‌లెవల్ ఏజెంట్లతో ఓటర్ జాబితా సవరణపై నిర్వహించిన సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ..మిగతా 2లో



## కేసీఆర్ గుప్పిట్లో మీడియా సంస్థలు

బీజేపీ వార్తలు రాకుండా కుట్రలు

సోషల్ మీడియానే నా నిజాయితీని, నిబద్ధతను చాటుతోంది

ఎన్నికలయ్యే వరకు సోషల్ మీడియా మరింత చురుగ్గా ఉండాలి

బీజేపీ అధికారంలోకి రాకపోతే.. తెలంగాణ మరో పశ్చిమబెంగాల్ అవుతుంది

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 26 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ గుప్పిట్లోనే చాలా మీడియా సంస్థలు ఉన్నాయని, వాస్తవాలు బయటకు రాకుండా, బీజేపీ వార్తలకు ..మిగతా 2లో



## ఆకుపచ్చ సిద్దిపేటను కొనసాగిద్దాం

త్వరలోనే దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ

తెలంగాణకు హరితహారం చరిత్రకెక్కనుంది

దివ్యాంగులకు అత్యధిక పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ఆగస్టు26, (మనం ప్రతినిధి):** ప్రజాభాగస్వామ్యంతో సిద్దిపేటను ఆకుపచ్చగా మార్చుకున్నామని, దాన్ని అలాగే కొనసాగిద్దామని మంత్రి హరీష్ రావు అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా సీఎం కేసీఆర్ పిలుపు మేరకు ఒకేరోజు కోటి మొక్కలు నాటే వృక్షార్చన కార్యక్రమాన్ని శనివారం రంగనాయక సాగర్ తేజోవనంలో జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి 30 వేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు హరితహారం ద్వారా 273.33 కోట్ల మొక్కలు నాటి దేశంలోనే అత్యధిక మొక్కలు నాటిన రాష్ట్రంగా తెలంగాణ రికార్డులకెక్కిందని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందన్నారు. బ్రెజిల్, చైనా తర్వాత తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అతిపెద్ద మానవ ప్రయత్నంగా తెలంగాణ హరితహారం చరిత్రకెక్కిందన్నారు. ఊర్లల్లో కోతులు తిరగొద్దంటే అడవులను ..మిగతా 2లో

Follow : @Manamnews
ఆదివారం | హైదరాబాద్
27 | 08 | 2023
www.manamnews.com
epaper.manamnews.com

## భానుడిపై పరిశోధనలకు ఇస్రో సిద్ధం..

(మొదటిపేజీ తరువాయి)

స్పేస్ సెంటర్ (షార్)కు తీసుకొచ్చారు. పీఎస్ఎల్వీ-సి57 వాహకనౌక.. ఆదిత్య-ఎల్ 1ను మోసుకుని నింగిలోకి దూసుకెళ్లనుంది. కరోనాగ్రఫీ పరికరం సాయంతో సౌర వాతావరణాన్ని లోతుగా పరిశోధించడమే ఈ ప్రాజెక్టు ఉద్దేశం. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, ఆస్ట్రేలియా, ఇతర దేశాల అంతరిక్ష సంస్థల సాయంతో ఇస్రో సౌర అధ్యయన ప్రక్రియను చేపట్టనుంది.

**ఆదిత్య-ఎల్ 1 విశేషాలు..**

సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో చేపడుతున్న తొలి మిషన్ ఇది. 1500 కిలోల బరువున్న శాటిలైట్ ఇది.

భూమి నుంచి సూర్యుని దిశగా 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలోని లాగ్రాంజ్ పాయింట్ 1 (ఎల్ 1) చుట్టూ ఉన్న కక్ష్యలో దీన్ని ప్రవేశపెట్టనున్నారు. ఈ కక్ష్యలోకి పంపించడం ద్వారా గ్రహణాలతో సంబంధం లేకుండా సూర్యుడిని నిరంతరం అధ్యయనం చేసేందుకు వీలు లభిస్తుంది.

ఆదిత్య-ఎల్ 1 మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లనుంది. ఇందులో ప్రధానమైన 'విజిబుల్ ఎమిషన్ లైన్ కొరోనాగ్రాఫ్ (వీఈఎల్సీ)తో పాటు సోలార్ అల్ట్రావైలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్, ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పెరిమెంట్, ప్లాస్మా అనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య, సోలార్‌లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, హైఎనర్జీ ఎల్-1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, మ్యాగ్నెటోమీటర్ పేలోడ్లను అమర్చనున్నారు.

సూర్యగోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తిమంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యయనం చేసేందుకు అనువుగా ఈ పేలోడ్లను రూపొందించారు. ఈ పేలోడ్లు ఎలక్ట్రోమ్యాగ్నెటిక్, మ్యాగ్నెటిక్ ఫీల్డ్ డిటెక్టర్ల సాయంతో సూర్యుడిలోని పొరలైన ఫొటోస్ఫియర్, క్రోమోస్ఫియర్, వెలుపల ఉండే కరోనాను అధ్యయనం చేస్తాయి.

ఎల్-1 ప్రదేశానికి ఉన్న సానుకూలతల దృష్ట్యా నాలుగు పరికరాలు నేరుగా సూర్యుడిని అధ్యయనం చేస్తాయి. మిగతా మూడు సాధనాలు.. సమీపంలోని సౌర రేణువులు, అయస్కాంత క్షేత్రాల గురించి శోధిస్తాయి.

ఈ నెల 23న చంద్రయాన్-3 ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అందులోని రోవర్ చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు సాగిస్తోంది.



# జై విజ్ఞాన్.. జై అనుసంధాన్



బెంగళూరు, ఆగస్టు 26 (మనం న్యూస్): చంద్రయాన్-3 ద్వారా అసాధారణ విజయం నమోదు చేశామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ మేరకు ఇస్రో శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు భావోద్వేగానికి గురయ్యారు. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించేందుకు.. విదేశీ పర్యటన ముగించుకొని ప్రధాని నేరుగా బెంగళూరుకు వచ్చారు. విమానాశ్రయం వద్దకు వచ్చిన అభిమానులకు మోదీ అభివాదం చేశారు. అక్కడి నుంచి నేరుగా పీణ్యలోని ఇస్రో కేంద్రానికి వెళ్లి.. శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ సందర్భంగా చంద్రయాన్-3 ప్రయోగం తీరును ప్రధానికి ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వివరించారు. అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. 'జై విజ్ఞాన్.. జై అనుసంధాన్' నినాదం ఇచ్చారు. ఇస్రో సాధించిన విజయం చాలా గర్వకారణం. చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో దక్షిణాఫ్రికాలో ఉన్నా. నా మనసంతా చంద్రయాన్-3 విజయంపైనే ఉంది. విజయం పట్ల శాస్త్రవేత్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఇది అసాధారణ విజయం. చంద్రుడిపై భారత్ అడుగుపెట్టింది. అంతరిక్ష చరిత్రలో సరికొత్త చరిత్ర సృష్టించాం. ఇప్పుడు భారత్ చంద్రుడిపై ఉంది. మన సత్తా ఏమిటో ప్రపంచానికి చాటాం. ప్రపంచంలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపగలమని నిరూపించాం. గతంలో ఎవరూ చేయలేనిది ఇప్పుడు ఇస్రో చేసింది చంద్రయాన్-3 దిగిన ప్రదేశానికి శివశక్తి పేరు పెట్టుకుందాం. 2019లో చంద్రయాన్-2 క్రాష్ ల్యాండ్ అయిన ప్రదేశానికి గుర్తింపునిస్తూ దానిని 'తిరంగా పాయింట్' అని పిలుచుకుందాం. చంద్రయాన్ -2 వైఫల్యంతో మనం వెనకడుగు వేయలేదు. మరింత పట్టుదలతో పనిచేసి చంద్రయాన్ -3 విజయం సాధించాం. ఇప్పుడు ప్రతి ఇంటిపైనే కాదు.. చంద్రుడిపైనా త్రివర్ణ పతాకం ఎగురుతోంది.. శాస్త్ర, సాంకేతికరంగాల్లో భారత్ దూసుకెళ్తోంది. ప్రపంచానికే భారత్ దిక్సూచిగా మారుతోంది. చంద్రయాన్-3 కృషిలో మహిళా శాస్త్రవేత్తలు ఉండటం గర్వకారణం. మన నారీ శక్తి ఏమిటో ప్రపంచానికి మరోసారి చాటాం. ఇస్రో సాధించిన విజయం ఎన్నో దేశాలకు స్ఫూర్తినిస్తుంది

**ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం**

'మేకిన్ ఇండియా' ఇప్పుడు చంద్రుడి వరకు సాగింది. మంగళ్యాన్, చంద్రయాన్ విజయం స్ఫూర్తిని కొనసాగిద్దాం. ఈ విజయాల స్ఫూర్తితో గగన్‌యాన్‌కు సిద్ధమవుదాం. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా నిర్వహించుకుందాం. అంతరిక్ష విజ్ఞానంతో ఎన్నో ఫలితాలు అందుకోవాలి. వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో ఈ విజ్ఞానం ఉపయోగపడాలి. తుపానులను అంచనా వేయడంలో మరింత నైపుణ్యం సాధించాలి. వాతావరణ మార్పులను మరింత కచ్చితంగా తెలుసుకోవాలి అని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

## అందుకే 'శివశక్తి' పేరు సూచించా: మోదీ

న్యూఢిల్లీ: చంద్రయాన్-3 దిగిన ప్రదేశానికి శివశక్తి పేరు సూచించడం వెనక ఉన్న కారణాన్ని ప్రధాని మోదీ వివరించారు. బెంగళూరు నుంచి ఢిల్లీ చేరుకున్న ఆయన.. విమానాశ్రయం వెలుపల బీజేపీ నేతలు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. 'చంద్రయాన్- 3 దిగిన ప్రాంతానికి శివశక్తి అని పెట్టాం. మనం శివ అనే పదాన్ని శుభంగా భావిస్తాం. దేశంలోని నారీ మణుల గురించి మాట్లాడే సమయంలో శక్తి పదాన్ని వాడుతాం. ఆ పేరు వెనక ఉద్దేశం అదే. అలాగే చంద్రయాన్-2 క్రాష్ ల్యాండ్ అయిన ప్రదేశానికి గుర్తింపునిస్తూ దానిని 'తిరంగా పాయింట్' అని పిలుచుకుందాం అని అన్నారు. 'నేను బ్రిక్స్ సదస్సు కోసం దక్షిణాఫ్రికా వెళ్లాను. ఆ సమయంలో చంద్రయాన్-3 విజయంపై ప్రపంచ దేశాల నుంచి ఎన్నో అభినందన సందేశాలు వచ్చాయి' అని చెప్పారు.

**ఆ పది రోజులు కాస్త ఓపిక పట్టండి: మోదీ**

'జీ20 సదస్సు నేపథ్యంలో ఢిల్లీ ప్రజలకు మరింత బాధ్యతలు ఉన్నాయి. సెప్టెంబర్ 5 నుంచి 15 వరకు భారీ సంఖ్యలో అతిథులు రానున్నారు. ట్రాఫిక్ నిబంధనల్లో మార్పులు రానున్నాయి. దాని వల్ల మీకు అసౌకర్యం కలగొచ్చు. ఈ విషయంలో నేను మీకు ముందుగానే క్షమాపణలు తెలియజేస్తున్నాను' అని అన్నారు.

ఇదిలా ఉంటే.. మోదీ మాట్లాడుతున్న సమయంలో ఓ వ్యక్తి అస్వస్థతకు గురయ్యారు. దీనిని గమనించిన ప్రధాని.. తక్షణమే తన వ్యక్తిగత వైద్యులకు సూచన చేశారు. ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని ఆదేశించారు.

## శివశక్తి పాయింట్ వద్ద రోవర్ చక్కర్లు..

బెంగళూరు: జాబిల్లి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా అడుగుపెట్టిన రోవర్.. చంద్రుడి ఉపరితలంపై పరిశోధనల్లో నిమగ్నమైంది. అయితే, చంద్రయాన్-3 ల్యాండర్ మాడ్యూల్ సురక్షితంగా దిగిన తర్వాత.. ఆ చారిత్రక క్షణాల దృశ్య మాలికను ఇస్రో సోషల్‌మీడియాతో పంచుకుంటోంది. తాజాగా రోవర్‌కు సంబంధించిన మరో వీడియోను షేర్ చేసింది. అందులో ల్యాండర్ నుంచి బయటకు వచ్చిన తర్వాత జాబిల్లి ఉపరితలంపై రోవర్ నడుచుకుంటూ వెళ్లిన దృశ్యాలు ఉన్నాయి. 'చంద్రుడి రహస్యాలను తెలుసుకునేందుకు ప్రజ్ఞాన్ రోవర్.. శివశక్తి పాయింట్ వద్ద చక్కర్లు కొడుతోంది' అని ఇస్రో ఈ సందర్భంగా రాసుకొచ్చింది. అంతకుముందు, విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై దిగుతున్న వీడియోను, అందులో నుంచి రోవర్ జారుకుంటూ బయటకు వచ్చిన వీడియోలను కూడా ఇస్రో విడుదల చేసింది.

కాగా.. జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 దిగిన ప్రదేశానికి ప్రధాని మోదీ శివశక్తి అని పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఈ ఉదయం బెంగళూరులోని ఇస్రో శాస్త్రవేత్తలను కలిసి అనంతరం.. ప్రధాని ఈ ప్రకటన చేశారు. అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించిన శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు.



## ప్రధాని ప్రకటన చరిత్రాత్మకం: అమిత్ షా

న్యూఢిల్లీ: ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 చంద్రుడిపై అడుగుపెట్టిన ఆగస్టు 23వ తేదీని ప్రధాని మోడీ జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించడాన్ని కేంద్రం హోంశాఖ మంత్రి అమిత్షా స్వాగతించారు. ప్రధాని చేసిన ఈ ప్రకటన భారత్ సాధించిన అపూర్వ విజయాన్ని భావితరాలు గుర్తు పెట్టుకునేందుకు దోహదం చేస్తుందని అన్నారు. అంతేకాకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిస్తుందని చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన ఓ సమావేశంలో అమిత్ షా మాట్లాడుతూ.. నిజమైన నాయకుడు అన్ని వేళలా ప్రజలకు అండగా ఉంటాడని, చంద్రయాన్-3 కోసం అహర్నిశలు శ్రమించిన శాస్త్రవేత్తలను ప్రత్యక్షంగా కలిసేందుకు ప్రధాని మోడీ విదేశాల నుంచి నేరుగా బెంగుళూరుకు వెళ్లడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. చంద్రయాన్-2 విఫలమైన సందర్భంలోనూ అప్పటి ఇస్రో ఛైర్మన్ శివన్ను మోడీ ఓదార్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బెంగళూరులో శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రధాని చేసిన స్ఫూర్తిదాయక ప్రసంగం.. భారతదేశం సాధించిన అద్భుత విజయానికి నిదర్శనమని అమిత్ షా అన్నారు. ఆగస్టు 23ను అమిత్ షా ఓ చారిత్రక దినంగా అభివర్ణించారు. చంద్రయాన్-3 విజయానికి గుర్తుగా చంద్రుడిపై ల్యాండర్ దిగిన ప్రాంతాన్ని 'శివశక్తి' అని, చంద్రయాన్-2 కూలిపోయిన ప్రదేశానికి 'తిరంగా' అని ప్రధాని పేరు పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఏ వైఫల్యం శాశ్వతం కాదనే విషయాన్ని అందరికీ గుర్తు చేసేందుకే మోడీ ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

## సిలిండర్ పేలి 10 మంది సజీవదహనం

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ కోచ్ ఆగస్టు 17న ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూ నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించింది. శుక్రవారం నాగర్‌కోయిల్ జంక్షన్ వద్ద దీన్ని పునలూరు-మదురై ఎక్స్‌ప్రెస్ రైలుకు అటాచ్ చేశారు. నిన్న రాత్రి మదురై రైల్వే స్టేషన్ వద్ద దీన్ని డిటాచ్ చేసి స్టాబ్లింగ్ లైన్లో నిలిపి ఉంచారు. అయితే, ఈ ప్రైవేట్ పార్టీ కోచ్లో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు రైల్లోకి రహస్యంగా గ్యాస్ సిలిండర్ను తీసుకొచ్చారు. శనివారం తెల్లవారుజామున దానిపై టీ చేస్తుండగా అది ఒక్కసారిగా పేలింది. దీంతో మంటలు చెలరేగాయి. చూస్తుండగానే బోగీ అంతా వ్యాపించాయి. మంటలను గుర్తించిన కొంతమంది ప్రయాణికులు వెంటనే బోగీ నుంచి కిందకు దిగారు. సమాచారమందుకున్న రైల్వే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఈ ఘటనలో 10మంది మృతి చెందగా.. మరో 20 మంది గాయపడ్డారు. ప్రమాద సమయంలో బోగీలో 65 మంది ఉన్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ఘటనపై దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

**రూ.10లక్షల పరిహారం..**

ఘటనపై రైల్వే శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ ప్రైవేటు పార్టీ కోచ్ను ఐఆర్సీటీసీ పోర్టల్ నుంచి ఎవరైనా బుక్ చేసుకోవచ్చు.

**మదురై రైలు ప్రమాదంపై దీదీ దిగ్భ్రాంతి**

ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విచారం వ్యక్తం చేశారు. ప్రయాణికుల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని రైల్వేని కోరారు. సోషల్ మీడియాలో బెనర్జీ పోస్ట్ చేస్తూ, రైల్వేలో మరో విషాద సంఘటన జరిగింది. మరణించిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ప్రమాదంపై విచారణ జరిపిన తర్వాత త్వరలో బాధ్యతలు పరిష్కరించబడతాయని ఆశిస్తున్నాను. భద్రత, మానవ జీవితం పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని నేను రైల్వే అధికారులను కోరుతున్నానని దీదీ పేర్కొన్నారు.

## నేడు ఖమ్మంకి అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత అధికారులు పర్యటన పూర్తయ్యేవరకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు, అన్ని సదుపాయాల అంబులెన్స్, ఫైర్ ఇంజన్, కావాల్సిన వాహనాలు స్పేర్‌తో సహా సిద్ధం చేయాలన్నారు. పటిష్ట కార్యాచరణ చేసి, అమలు చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సహా సన్నద్ధం అవ్వాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ఏ.సీ.బోస్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.బి.మాలతి, జిల్లా రవాణాధికారి కిషన్ రావు, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత గిరిజనులకు పెద్దపీట వేస్తాం

- ఎస్సీలకు 18శాతం,ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్లు
- రాష్ట్రంలో కొత్తగా 5 ఐటిడిఎలు ఏర్పాటు
- అంబేడ్కర్ అభయహస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షలు
- పదో తరగతి పాస్ అయితే రూ.10వేలు
- ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్



చేవెళ్ల, ఆగస్టు 26 (మనం న్యూస్): పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా సోనియా గాంధీ తెలంగాణను ఇచ్చిందని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్లలో కాంగ్రెస్ ప్రజా గర్జన సభ నిర్వహించింది. ఈ సభ వేదిక మీద నుంచి రేవంత్ రెడ్డి ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ను ప్రకటించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడతూ.. 'దళితులు, గిరిజనులను ఆదుకోవడానికి ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ఏర్పాటు. సోనియా గాంధీ సూచన మేరకు ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్. కేసీఆర్ చేతిలో దళితులు, గిరిజనులు మోసపోయారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తాం. గ్రాడ్యుయేషన్, పిజి చదివే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు వసతి కల్పిస్తాం. అంబేడ్కర్ అభయహస్తం కింద ఎస్సి, ఎస్టి కుటుంబాలకు రూ.12లక్షలు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎస్సీ,ఎస్టీలకు రూ.6లక్షలు ఇస్తాం. పోడు భూములకు పట్టాలిస్తాం. ఎస్సి, ఎస్టిలకు మూడు కార్పొరేషన్ల చొప్పున ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో కొత్తగా 5 ఐటిడిఎలు ఏర్పాటు చేస్తాం. ఎస్సి, ఎస్టి విద్యార్థులు పదో తరగతి పాస్ అయితే రూ.10వేలు ఇస్తాం. గ్రాడ్యుయేషన్, పిజి చదివే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు వసతి కల్పిస్తాం' అని పేర్కొన్నారు.చేవెళ్లలో ప్రజా గర్జన పేరుతో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ బహిరంగ సభలో ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణ చేస్తామని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ప్రకటించారు. సభకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. వేదికపై గద్దర్ చిత్రపటానికి ఖర్గే, రేవంత్, భట్టి, తదితరులు నివాళులు అర్పించారు. చేవెళ్ల ప్రజాగర్జన సభలో చేరికలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. డిక్లరేషన్‌ను పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చదివి వినిపించారు. ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ చదవడంతో నా జన్మ ధన్యమైంది. అంబేద్కర్ అభయహస్తం పేరుతో 12 లక్షల ఆర్థిక సహాయం. ఎస్సీలకు 18శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు పెంచుతామని తెలిపారు. ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేస్తాం. ఇందిరమ్మ ఇంటి స్కీమ్, స్థలం లేని వాళ్ళకి స్థలం ఇచ్చి రూ.6లక్షల ఆర్థిక సహాయం చేస్తామన్నారు. అసైన్డ్, అటవీభూములు, పోడు భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని రేవంత్ రెడ్డి అన్నారు.ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఆర్మూర్ నేతలు గోర్త రాజేందర్, వినయ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి చేరారు. ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కోట శ్రీనివాస్ చేరారు.

## కుటుంబ పాలనను అంతమొందించాలి

(మొదటిపేజీ తరువాయి)

నాదే అన్నట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ఇచ్చినందుకు సోనియా నివాసానికి వచ్చి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తీరుతుందన్నారు. కర్ణాటకలో ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తున్నాం. తెలంగాణలో ఇచ్చి న వాగ్దానాలను అమలు చేస్తాం. సోనియా, రాహుల్ చెప్పిన మాటను అమలు పరచి చూపిస్తారు. కన్యాకుమారీ నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేశారు. అది కాంగ్రెస్ పార్టీ శక్తి. రేపు తెలంగాణకి షా వస్తున్నారు. ఇన్ని ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని అడుగుతాడు. కేసీఆర్ పార్టీకి బీజేపీతో అంతర్గత ఒప్పంది ఉంది. కేసీఆర్ బీజేపీని, బీజేపీ కేసీఆర్‌ని అందుకే ఏం అనడం లేదు. హైదరాబాద్ సంస్థానానికి స్వేచ్ఛ కల్పించింది కాంగ్రెస్. మా పార్టీ నేతలు పటేల్, నెహ్రూ కలిసి హైదరాబాద్ సంస్థానం ఇండియాలో కలిపారు. భారత రాజ్యాంగాన్ని ఇచ్చింది కాంగ్రెస్. ఐఐటీ, ఐఐఎం ఇచ్చింది కాంగ్రెస్.' అని ఖర్గే అన్నారు. కానీ ఇవన్నీ మరచిమోడీ కాంగ్రెస్ ఏం చేసిందని అంటున్నారు. ఆంధ్రాలో సాగర్ లాంటి డ్యామ్‌లను కట్టింది కాంగ్రెస్ పార్టీ అని మరువరాదన్నారు.

## కేసీఆర్ గుప్పిట్లో మీడియా సంస్థలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రాధాన్యతనివ్వకుండా కుట్ర చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మండిపడ్డారు. అయినప్పటికీ తన నిజాయితీ, నిబద్ధతను కాపాడుతోంది సోషల్ మీడియానే అని చెప్పారు. కరీంనగర్ ఎంపిగా గెలిపించిన ప్రజలు తనకు పేదల సమస్యలపై పోరాడుతూ హిందుత్వాన్ని జనంలోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. వారి అభీష్టానికి అనుగుణంగానే పార్లమెంటులో కూడా హిందుత్వ అంశాన్ని ప్రస్తావించేందుకు తాను వెనుకాడలేదన్నారు. కరీంనగర్‌లోని రేకుర్తిలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సోషల్ మీడియా వాలంటీర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి సంజయ్ తోపాటు అసోం ఎమ్మెల్యే దిగంత కలిత, పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, మధుకర్, వెంకటరమణ, బోయినిపల్లి ప్రవీణ్ రావు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ గురించి ప్రజల్లో చర్చనే జరగడం లేదని చెప్పారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఇంకా సజీవంగా ఉన్నాయన్నారు. బీజేపీ గ్రాఫ్‌ను తగ్గించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్ గ్రాఫ్‌ను పెంచే కుట్రకు తెరదీశారని ఆరోపించారు. ఇందులో భాగంగా కొంతమందితో కలిసి తనపై అవినీతి ఆరోపణలు చేయడం ద్వారా బీజేపీ గ్రాఫ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. గ్రానైట్ సంస్థల వద్ద డబ్బులు తీసుకున్నానని, వేల కోట్లు సంపాదించాననే ఆరోపణలు అందులో భాగమేనన్నారు. తాను గ్రానైట్ సంస్థల అక్రమాలపై కేంద్రానికి ఫిర్యాదు చేయడంతోనే ఈడీ విచారణ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికలొస్తున్న నేపథ్యంలో బీజేపీ వార్తలు రాకుండా కెసిఆర్ కుట్రలు పన్నే ప్రమాదముందని సంజయ్ వ్యాఖ్యానించారు. అయినప్పటికీ భయపడే ప్రసక్తే లేదని, సోషల్ మీడియా ఆయుధంగా జనంలోకి వెళతామన్నారు. ఎన్నికల వరకు సోషల్ మీడియా మరింత అప్రమత్తంగా ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలతోపాటు మోదీ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను, మోసపూరిత హామీలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరగనేలేదని, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్న ప్రవాసీ ఎమ్మెల్యేలు సైతం ఇదే మాట చెబుతున్నారని తెలిపారు. అయినప్పటికీ కేసీఆర్ కావాలనే కాంగ్రెస్ గ్రాఫ్ పెంచడం ద్వారా బీజేపీని దెబ్బతీసే కుట్రకు తెరదీశారన్నారు. ఈసారి బీజేపీని అధికారంలోకి తీసుకురాలేకపోతే పార్టీ కార్యకర్తలను బతకనీయరని, బెంగాల్‌లో మాదిరిగా అరాచకాలు సృష్టిస్తారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలొస్తున్నందున రాబోయే రోజుల్లో కేసీఆర్ మరిన్ని కుట్రలు, దాడులకు తెరదీసే అవకాశముందని, అప్రమత్తంగా ఉంటూ కేసీఆర్ మోసాలను, కుట్రలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. తాను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే పర్యటిస్తూ కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా కొట్లాడతానని చెప్పారు.

## అధికారం కాంగ్రెస్ దే

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం అవినీతి మయంగా మారిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, దళిత ముఖ్యమంత్రి, దళితులకు, గిరిజనులకు 3ఎకరాల భూపంపిణి, ముస్లీం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు, నిరుద్యోగ భృతి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఏ ఒక్కటి అమలు చేయకుండా అబద్ధపు మాటలతో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలపై, ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు బణాయిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములు, అటవి భూముల అక్రమణలు, కమిషన్లతో అక్రమంగా సంపాదించి డబ్బుతో మళ్ళీ గెలవాలని చూస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెపుతారన్నారు. ఎమ్మెల్యేలు, ప్రభుత్వంపై ప్రజలకున్న వ్యతిరేఖతే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70స్థానాలకు పైగా గెలిచి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని అన్ని సర్వేలు చెపుతున్నాయన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని హుజూర్‌నగర్‌లో నేను, కోదాడలో నా సతీమణి ఉత్తమ్‌పద్మవతి 50వేల మెజార్టీతో గెలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టీ యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, భూక్య మంజూనాయక్, మోతీలాల్‌నాయక్, గోపాల నాయక్, సుబ్బారావు, బాచిమంచి గిరిబాబు, అరుణ్‌కుమా ర్‌దేశ్‌ముఖ్, గల్లా వెంకటేశ్వర్లు, సుంకరి శివరాం, కుక్కడపు మహే ష్, కోలపూడి యోహాన్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకుపచ్చ సిద్దిపేటను కొనసాగిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

పెంచాలన్నారు. అన్నింటా ఆదర్శంగా నిలిచినట్లే హరితహారం కార్యక్రమాన్ని కూడా కొనసాగిద్దామని, ఎక్కడ మొక్క పడిపోయినా దానిని సరి చేయాలని విద్యార్థులకు దిశానిర్ధేశం చేశారు. వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో 760 మొక్కలను, మున్సిపాలిటీలో 30వేల మొక్కలు నాటుతున్నామన్నారు. గతంలో నాటిన మొక్కలను 80 నుండి 90శాతం వరకు బ్రతికించుకున్నామన్నారు. అనంతరం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో టిటిసి భవన్‌లో ఉచిత ఉపకరణాల పంపిణీకి హాజరై 233 మంది దివ్యాంగులకు రూ.17లక్షల విలువైన ఉపకరణాలు ఉచితంగా అందజేశారు. దేశంలోనే అత్యధికంగా దివ్యాంగులకు రూ.4016 వేలు పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీజేపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వేయి రూపాలకు మించి పింఛన్ ఇవ్వడం లేదన్నారు. భవిష్యత్తులో కూడా డివిజన్‌ల వారీగా ఉపకరణాలు అందిస్తామన్నారు. సిద్దిపేటలో భవిత సెంటర్, సైకోవేటర్ పార్కు ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

సిద్దిపేట | www.manamnews.com | epaper.manamnews.com | ఆదివారం | హైదరాబాద్ | 27 08 2023 | Follow : @Manamnews | మనం 3

## చట్టాలపై అవగాహన కోసమే న్యాయ సదస్సులు

- రాజీకి ముందుకు వస్తే తుది తీర్పునిస్తాం
- జూనియర్ సివిల్ జడ్జీ శివరంజనీ



హుస్నాబాద్,ఆగస్టు 26,(మనం న్యూస్): ప్రజలకు చట్టాలపై అవగాహన తేవడానికి న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని జూనియర్ సివిల్ జడ్జీ శివరంజనీ అన్నారు. అక్కనపేట మండలం లోని జనగామ గ్రామంలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యం లో నిర్వహించిన సదస్సులో ఆమె చట్టాలపై వివరించారు. ఈ సం దర్భంగా జడ్జీ శివరంజనీ మాట్లాడుతూ చట్టాల పై న్యాయ విజ్ఞా న సదస్సులతో పాటు చట్టాలపై అవగాహన కల్పించడానికి కార్యక్ర మాలతో నేరుగా ప్రజల వద్దకు వస్తున్నామన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని, కోర్టులో కేసుల పై కొట్లాడలేని వారికి ఉచి త న్యాయ సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. చట్టాల గురించి తెలి యకపోవడం వల్లే ప్రజలు నేరాలకు పాల్పడుతున్నారని, క్రయ విక్ర యాలు, లావాదేవీలలో మోసాలకు గురువుతున్నారని, వివాదాలలో ఇరుక్కుని ఆస్తుల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. అం దుకే గ్రామాలలో న్యాయ సలహాలు అందించడానికి సదస్సులు నిర్వ హిస్తున్నామన్నారు. లోక్ అదాలత్, మెగా లోక్ అదాలత్ల ద్వారా రాజీకి వీలున్న క్రిమినల్ కేసులతో పాటు అన్ని సివిల్ కేసులను వా యిదాలతో నిమిత్తం లేకుండా ఇరువర్గాలు రాజీకి ముందుకు వస్తే వాటిపై తుది తీర్పునిస్తామని, దీనిపై తిరిగి అప్పీలుకు ఆస్కారం ఉం డదని, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే ఉభయాలు కేసులో విజయం సాధిస్తారని, కేసుల సంఖ్య తగ్గి ప్రభుత్వంపై భారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తుల మాన స, అక్కనపేట సబ్ఇన్స్పెక్టర్ తాంద్ర వివేక్, న్యాయవాదులు, ప్రజ లు, తదితరులున్నారు.

## రోడ్డు పక్కన గంజాయి మొక్కలు.. కేసు నమోదు

- అక్కనపేట సబ్ఇన్స్పెక్టర్ తాంద్ర వివేక్



అక్కనపేట,ఆగస్టు 26,(మనం న్యూస్: గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలోని అంతక పేట గ్రామంలో చోటు చేసుకుంది. అక్కనపేట సబ్ఇన్స్పెక్టర్ తాంద్ర వివేక్ తెలిపిన వివరాల ప్రకారం అక్కనపేట మండలంలోని అంతక పేట గ్రామంలో యాళ్ల రమేశ్ అనే వ్యక్తి ఇంటి దగ్గరలోని వీధి రోడ్డు పక్కన నాలుగు గంజాయి మొక్కలు ఉన్నాయన్న సమాచారంతో త హసీల్దార్ సంజీవ్కుమార్తో కలిసి అక్కడి వెళ్లడం జరిగిందన్నారు. వెంటనే తహసీల్దార్ పంచనామ నిర్వహించగా వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ.వివేక్ తె లిపారు. అట్టి మొక్కలు ఎవరైనా పెట్టినరా లేక ప్రకృతి సిద్ధంగా పెరి గినయా అనే కోణంలో దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. సం ఘటన స్థలాన్ని హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎర్రల కిరణ్ పరి శీలించారు.

## మీ సేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

- తహసీల్దార్కు వినతిపత్రం అందజేత



కొండపాక, ఆగస్టు 26, మనం న్యూస్: కొండపాక మండల మీ సేవ కేంద్రాల నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొండపాక మండల తహసీల్దార్ చల్లా శ్రీనివాస్కు వినతిపత్రం అం దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 నాటికి మీ సేవ ట్రాన్సాక్షన్లు రూ. 10 కోట్లు దాటాయని, మీసేవ నిర్వాహకు లకు కనీస గుర్తింపు కూడా లేకుండాపోయిందని వాపోయారు. మీ సేవ కేంద్రం నలుగురికి జీవనోపాధి కలిగి ఉండేదని, నేడు అదే మీ సేవ తో నిర్వహణ గగనంగా మారిందని 2010లో ఉన్న సర్వీస్లను పహాని, అడంగల్ పత్రాలు, 1బి అనేక సర్వీసులను పునరుద్ధరించాల ని, మీసేవ సెంటర్లు ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు కమీ షన్లను ఒక్కసారి కూడా పెంచలేదని ప్రస్తుత కాలానుగుణంగా అన్ని ధరలు పెరిగాయని, కమీషన్లు మాత్రం ప్రభుత్వం పెంచలేద న్నారు. కావున ప్రభుత్వం మీ సేవ కమీషన్లు పెంచాలని, ధరణికి సం బంధించిన సర్వీసులు అన్నీ మీసేవ లాగిన్లోనే ఉండాలని, మీసేవ యజమాని కుటుంబానికి హెల్త్ కార్డులు ప్రతి సంవత్సరం మీసేవ రెన్యువల్ ఫీజు రద్దు చేయాలని, స్టేషనరీ పేపర్లను ఉచితంగా పంపి ణీ చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో ఐటి రంగం పురోగతి సాధిం చి దేశంలోనే సాంకేతిక రంగంలో నెంబర్ వన్గా నిలిచందని, తెలం గాణ దేశంలో సాంకేతిక సర్వీసులలో పురోగతి సాధించడంలో మీసేవ సెంటర్లు ఎంతగానో కృషి చేశాన్నారు. నేడు దీనావస్థ స్థితిలో, దుర్భ రమైన జీవనంలో మీసేవ నిర్వాహకులు బ్రతుకును ఈడుస్తున్నారని, కావున ప్రభుత్వం కమీషన్లు పెంచి తమ సమస్యలు పరిష్కరించా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు మార బోయిన అనిల్, ఏలూరి నరేష్రెడ్డి, కుమార్, గజబింకార్ శ్యామల్, కాటా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపచ్చ తెలంగాణ కావాలి

- పిల్లల్ని పెంచినట్టే మొక్కల్ని పెంచాలి
- ప్రతి మండలంలో ఐదు వేల మొక్కలు నాటాలి
- స్టీలు బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి
- ఎంపీగా పొన్నం ఏమి చేసాడో చెప్పాలి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్





హుస్నాబాద్, ఆగస్టు 26, (మనం న్యూస్): ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు కట్ట పై హ రితహరం కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత వజ్రోత్సవాల ముగిం పు సందర్భంగా కోటి వృక్షార్చన కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చు ట్టింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్కుమార్ మొక్కలను నాటారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద మూడో మానవ ప్రయత్నం అన్నారు. తెలంగా ణలో ''హరితహారం'' నేడు దేశానికి ఒక రోల్ మోడల్ అయ్యిందన్నారు. పర్యావరణ హితానికే తెలంగాణకు హరితహారం కార్యక్రమం అన్నారు. సీఎం కేసీఆర్ రూపొందించిన ఈ పథకం దేశంలో మరెక్కడ లేదన్నారు. అడవుల్లో ఉండే కోతులు తిరిగి పోవడానికి, కానరాకుండా పోతున్న వా నలు వాపస్ రావడానికి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఆయ న తెలిపారు. హరితహరం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. భూమి మీద పెరుగుతున్న జనాభా, ఉన్న సహజవనరుల వినియోగం వల్ల వాతావరణ సమతౌల్యం దెబ్బతి న్నదన్నారు. అడవుల్లో ఉండాల్సిన జంతువులు అంతరించిపోయి జీవవై విధ్యం దెబ్బతినే దుస్థితి వచ్చిందన్నారు. వానలు సకాలంలో పడకపో వడంతో పాటు పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. వీటన్నిటి నుంచి మనల్ని కాపాడే అడవులు అంతరించిపోవడం మన స్వయంకృ తాపరాధం అన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహరం అద్భుత కా ర్యక్రమం అని దీనిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలన్నారు. ప్రతి మండలంలో ఐదు వేల మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్పర్సన్ అ యిలేని అనితారెడ్డి, కౌన్సిలర్లు భాగ్యరెడ్డి, వాల సుప్రజ, పున్న లా వణ్య, కోమటి స్వర్ణలత, కొంకటి నళినిదేవి, బొజ్జ హరీశ్, మాజీ ఎం పీపీ ఆకుల వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగ వెంకటరాంరెడ్డి, నాయకులు ఆయూబ్, పట్ట ణ అధ్యక్షుడు అన్వర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.





### స్టీలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

స్టీలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని పేదరికి నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పట్టణ మహిళా సమాఖ్య వారి స్టీలు బ్యాంకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పట్టణ ప్రజలందరూ స్టీలు బ్యాంకు సేవలను సద్వినియోగ పరుచుకోవలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుని పర్యావరణ పరిర క్షణకు తోడ్పడాలన్నారు. మున్సిపాలిటీ చేపట్టిన కార్యక్రమం అభినందనీ యమన్నారు.

### ఎంపీగా పొన్నం ఏమి చేసాడో చెప్పాలి

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ తాను ఎంపీగా ఉ న్నప్పుడు ఏమి అభివృద్ధి చెసాడో చెప్పాలంటూ ఎమ్మెల్యే సతీశ్కుమార్ డిమాండ్ చేసారు. కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం హుస్నాబాద్ అభి వృద్ధిలో వెనుకబడిందని మాట్లాడటం సరికాదన్నారు. నోటికి ఏదీ వస్తే అది మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎంపీగా ఉన్న ఐదేండ్ల కాలంలో పొ న్నం ప్రభాకర్ హుస్నాబాద్ అభివృద్ధికి ఏమి చేసాడో చెప్తే, నేను తొమ్మి దేండ్ల కాలంలో హుస్నాబాద్ అభివృద్ధికి ఏం చేసానో చెప్తాను అన్నారు. ఏడి పడితే అది మాట్లాడి ఉన్న గౌరవాన్ని పోగొట్టుకోవద్దన్నారు. మరో సారి పొన్నం ఇదే దృక్పథంతో మాట్లాడితే నేను కూడా అదే దృక్పథంతో మాట్లాడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఊరంతా ఒకే దిక్కు



- గంపగుత్తగా బిఆర్ఎస్కే మద్దతు
- మీ వెంటే ఉంటామంటూ మంత్రికి మాట



సిద్దిపేట రూరల్, ఆగస్టు 26, మనం న్యూస్: ఎన్నికలొస్తే ప్రజల వద్ద కు వెళ్లి రాజకీయ నాయకులు ఓట్లడగడం పరిపాటి. తామడిగినవన్నీ చేస్తున్న నాయకునికి ఈ సారి మేమంతా గంపగుత్తగా ఓట్లేస్తామంటూ సిద్దిపేట రూరల్ మండలం రాంపూర్ గ్రామం ముందుకొచ్చింది. జనా భాలో చిన్న గ్రామపంచాయతీ అయినా పెద్ద మనసును చాటుతూ గత ఎన్నికల్లో మాదిరిగానే మంత్రి హరీష్రావుకే మా మద్దతు అంటూ మరో సారి నియోజకవర్గంలోనే తొలిసారిగా రాంపూర్ గ్రామం మంత్రి హరీష్ రావుకు అండగా నిలిచింది. డబుల్ హ్యాట్రిక్ విజయాలతో రికార్డు మెజా ర్టీని సొంతం చేసుకున్న మంత్రి హరీష్రావుకు గత ఎన్నికల్లోనూ రాంపూ ర్గ్రామమే మొదటి ఏకగ్రీవ తీర్మానం అందించింది. మొన్నటికి మొన్న సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ అభ్యర్థుల లిస్టును ప్రకటించగా ఏడవసారి సిద్దిపే ట నుండి హరీష్రావుకు అవకాశం దక్కడంతో జాబితా విడుదల అనంత రం తొలిసారిగా సిద్దిపేటకు వచ్చిన హరీష్రావుకు మరోమారు ఆ గ్రామ మంతా గంపగుత్తగా మీకే ఓట్లేస్తామంటూ కులాలకతీతంగా ఏకగ్రీవ తీర్మానాలు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్రావు గ్రామం చిన్నదైనా పెద్ద మనసు చాటుకుంటూ రాంపూర్ ప్రత్యేకతను చాటుకుందని, మీ అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని, ఐదేళ్లు మీకు ఏ కష్టం ఉన్నా అం డగా ఉంటామంటూ మాటిచ్చారు. మీరు చూపిస్తున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సిద్దిపేట పేరును అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతూ వస్తు న్నానని, మీ మాటే నా మాటగా ఇకముందు ఉంటానన్నారు. మీ ప్రేమ గుండెల్లో పెట్టుకుంటానని, కాళేశ్వరం నీళ్లతో మొన్నటి యాసంగిలో గ్రా మంలో 18 లారీల ధాన్యం వచ్చిందని, గతంలో అధికారంలో ఉన్న కాం గ్రెస్, బీజేపిలు ఎందుకు ఈ పనులు చేయలేకపోయాయన్నారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ దొంగరాత్రి కరెంటుతో రైతులు దుఃఖాన్ని వెల్లదీసారని, ఇది చాలదన్నట్లు 24 గంటల ఉచిత విద్యుత్ను బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుంటే మూడు గంటల కరెంటు చాలంటూ మాట్లాడు తున్న కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర ఆర్థిక వెసులుబాటుకు అనుగుణంగా సంక్షేమ పథకాల పెంపును చేస్తున్నామన్నారు. పెన్షన్లు 2016లు చేయడం, కళ్యాణలక్ష్మిని రూ.1 లక్ష 16 వేలకు పెంచడం, రైతుబంధుకు గతంలో కంటే వేయి కలిపి ఎకరాకు రూ.5 వేలు ఇస్తున్నా మని, కాలంతో పని లేకుండా ఎండాకాలంలోనూ కాళేశ్వరం నీళ్లతో చెరు వులు మత్తళ్లు దుంకుతున్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పుట్లకొద్దీ వడ్లు పండించడంలో పోటీ పడుతుంటే కాంగ్రెస్, బీజేపిలు మాత్రం కేసీఆర్ను తిట్లు తిట్టడంలో పోటీ పడుతున్నాయన్నారు. మీరేదడిగినా కాదననని, రోడ్డు విస్తరణ, హనుమాన్ దేవాలయ నిర్మాణం, పోచమ్మ గుడికి వెళ్లేం దుకు తోవ, ఇల్లు లేని వారికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, శుభాకార్యాలు చేసుకునేందుకు మినీ ఫంక్ష న్ హాల్ను నిర్మించి ఇస్తామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి, ఉప సర్పంచ్ విఠల్రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం కిషన్, సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్రెడ్డి, జెడ్పిటిసి శ్రీహరి, రైతు సమన్వయ సమతి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్వర్మ, అరవింద్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఘన స్వాగతం

ఏడవసారి అభ్యర్థిగా ప్రకటన అనంతరం తొలిసారిగా గ్రామానికి విచ్చేసిన హరీష్రావుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లు, మంగళహారతులతో, బాణాసంచాల మోతలతో, పూల వర్షంతో మంత్రి హరీష్రావుకు ఘన స్వాగతం పలికారు.

## వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్గా ప్రకటించాలి

- జేఏసి ఛైర్మన్ రామగల్ల పరమేశ్వర్



చేర్యాల, ఆగస్టు 26, మనం న్యూస్: ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయకుండా చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ కేం ద్రంగా ప్రకటించాలని జేఏసి ఛైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వ ర్ అన్నారు. శనివారం వాసవి గార్డెన్లో జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. చేర్యాల ప్రాంత ఉనికి కోసం, అస్తిత్వం కోసం ఈ ప్రాంత గౌరవాన్ని కాపాడుకోవడానికి రెవె న్యూడివిజన్ సాధన కోసం జరిగే పోరాటాన్ని చేర్యాల ప్రాంత ఆత్మగౌరవ పోరాటంగా గుర్తించి ప్రభుత్వం చేర్యాల రెవెన్యూ డివిజన్గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉద్య మం తీవ్ర రూపం దాల్చకముందే తక్షణమే రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ మెదక్ పట్టణ పర్యటన సందర్భంగా మెదక్, సంగారెడ్డి జిల్లాలకు కూతవేటు దూరంలో ఉన్న రామాయంపేట, పటాన్చెరు ప్రాంతాలను డి విజన్గా ప్రకటించారని రెవెన్యూ డివిజన్ కేంద్రానికి 50 కి.మీ. ల దూరంలో ఉండి ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాలను ఎం దుకు రెన్యూ డివిజన్గా ప్రకటించడం లేదో తెలియడం లేద న్నారు. ఈ అంశంపై సెప్టెంబర్ 2న విద్యా సంస్థల బంద్కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసి నాయకులు పూర్మ ఆగంరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, ఆది శ్రీనివాస్, అందె అశోక్, కొమ్ము నర్సింగరావు, ఉడుముల భా స్కర్రెడ్డి, దాసరి కళావతి, తాడెం ప్రశాంత్, గద్దల మహేందర్, బుట్టి బిక్షపతి, మిట్టపలి నారాయణరెడ్డి, కురారం బాలనర్స య్య, పబ్బోజు రాములు చారి, గూడ రాజిరెడ్డితోపాటు తదిత రులు పాల్గొన్నారు.

# పగటి వేషగాళ్ల మాటలు నమ్మితే మోసపోతారు

- అధికారం కోసమే ప్రతిపక్షాలు పగటి వేషాలు
- ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారు
- కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



బెజ్జంకి, ఆగస్టు 26, మనం న్యూస్: ఎన్నికలు రాగానే ప్రతిపక్ష పార్టీలు పగటి వేషగాళ్ల మాదిరిగా ప్రజల ముందుకు వస్తారని, పూటకో మాట, రోజుకో వేషం మారుస్తూ మాయమాటలు చెప్పే ప్రతిపక్షాల మా టలు వింటే ప్రజలు మోసపోతారని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బెజ్జంకి మంల కేంద్రంలో రూ. 20 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం కెజిబివి పాఠశాల ఆవరణలో భారత స్వాతంత్ర్య వ జ్రోత్సవ ఉత్సవాల ముగింపు సందర్భంగా మొక్కలు నాటి, బెజ్జంకి మి నీ స్టేడియం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ నలభై ఏళ్ల కాలంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేయలేని ప నులు నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన కేవలం తొమ్మిదేళ్లలోనే సీఎం కేసీఆర్ సాధ్యం చేసి చూపారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని, ప్రతిపక్షాలు దీన్ని చూసి ఓర్వ లేక రాజకీయాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. గత కాంగ్రెస్ పాలనలో రైతులు నీళ్ల లేక, సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోవడంతో పెట్టి న పెట్టుబడులు నష్టపోయి, రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. దళితబంధు ద్వారా రూ. 10 లక్షల సాయం అందిస్తున్నామని, గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 3 లక్షల సాయం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ పెద్ద మన సుతో వికలాంగులకు అండగా ఉండాలనే లక్ష్యంతో రూ. 3016లు ఉన్న పెన్షన్ను రూ. 4016వేలకు పెంచారన్నారు. ప్రజలు మాయమాటలు చె ప్పే ప్రతిపక్షాలను కాకుండా అభివృద్ధి చేసే బిఆర్ఎస్నే ఆదరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల లక్ష్మణ జెడ్పిటిసి కనగండ్ల కవిత తిరుపతి, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల శ్రీనివాస్, మండల అధ్య క్షులు పాకాల మహిపాల్రెడ్డి, ఎంపిటిసి గుభిరె శారద మల్లేశం, ఏఎంసి ఛైర్మన్ కచ్చు చంద్రకళ రాజయ్య, ఎంపిడిఓ దమ్మని రాము, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్త, ఉప సర్పంచ్ బండి వేణు, వార్డు సభ్యులు, మండల అధికార ప్రతినిధి బోనగిరి శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుకు ప్రత్యేక ప్రక్రియ

- తహసీల్దార్ గోవర్ధన్



మిరుదొడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్: 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటు హక్కు కోసం పేరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ గోవర్ధన్ అన్నారు. శనివారం మిరు దొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోన పలు గ్రా మాల్లో గ్రామ పంచాయతీల వద్ద బిఎల్ఓలు చేస్తున్న ఓటరు నమోదు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అన్ని బూత్లలో ఈనెలలో రెండు రోజులు, వచ్చే నెలలో రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, జాబితాలో పేరు ఉండి తప్పులు ఉంటే వాటిని సరి చేసుకోవాలని సూచించారు. ఓట రు లిస్టులో తమ పేరు ఉందో లేదో చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంగన్వాడి టీచర్లు ఓటరు లిస్టు ను సక్రమంగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

# అమ్మకానికి రెవెన్యూ రికార్డులు

- రూ. 10 వేలు కొట్టు.... రికార్డు పట్టు
- పరిశీలిస్తే సెటిల్మెంట్ పట్టా
- మండలంలో రెవెన్యూ బ్రోకర్ల ఆగడాలు
- ఇష్టారీతిలో దొంగ సెటిల్మెంట్ల దందా
- రూ. లక్షల్లో సంపాదిస్తున్న మాయగాళ్లు




వెంకటాపురం నుగూరు, ఆగష్టు 26, మనం న్యూస్ : అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది వెంకటాపురం నుగూరు మండలం. పైసలిస్తే చాలు ఎంతటి పనులునైనా చేసే కేటుగాళ్లు అధికమైపోయారు. ఒకప్పుడు రైతులను నట్టేట ముంచిన వ్యక్తులే నేడు దర్జాగా తిరుగుతున్నారు. వీటన్నిటికీ మూలం రెవెన్యూ శాఖ నే అంటే ఆశ్చర్యం కలగక మానదు. ఇటీవల కాలం వరకు ఇక్కడ తహసిల్దారుగా పనిచేసిన వ్యక్తితో పరిచయాలు పెంచుకున్న మండలంలోని కొందరు వ్యక్తులు మార్కెట్లో ఇష్టానుసారంగా కొందరు రైతుల నుండి పట్టాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికి రూ. లక్షల్లో డబ్బులు వసూలు చేశారు. వీరికి అప్పటి తహసీల్దార్ తో చీకటి ఒప్పందాలు ఉండటంతో వీరి ఆగడాలు మితిమీరి పోయాయనే ఆరోపణలు ఉన్నాయి. ఏకంగా రెవెన్యూ రికార్డులే కొందరు అమ్మకానికి పెట్టారు. అయితే సెటిల్మెంట్ పట్టాల పేరుతో కొందరు వ్యక్తులు పదివేల రూపాయలు చెల్లిస్తే చాలు ఎవరి పేరు మీదైనా ఎంత విస్తీర్ణమైన సెటిల్మెంట్ పట్టా సష్టించి రైతులకు ఇచ్చేశారు. రెవిన్యూ రికార్డుల్లో వారి పేరు ఉండదు. కానీ సెటిల్మెంట్ పట్టా కేటుగాళ్లకు సొమ్ములు చెల్లించిన రైతుల వద్ద ఉంటుంది. అవన్నీ నకిలీ పట్టాలే. పూర్వము ఈ ప్రాంతమంతా కాకినాడ జిల్లాలో అంతర్భాగముగా ఉండేది. పూర్వపు నుఖ్య కూడా తాలూకా వెంకటాపురం జమీందారు పరిపాలనలో ఉండేది. జమీందారీ వ్యవస్థ రద్దు అయిన తర్వాత పట్టాలు కొందరివి డిజే లవ్ అయినాయి. భూమిపై హక్కులు ఉన్న రైతులు రాజమండ్రి, భద్రాచలం ప్రాంతాల్లోని సెటిల్మెంట్ ఆఫీసులకు వెళ్లి దరఖాస్తు చేసుకొని భూమికి సంబంధించిన ఆధారాలు చూపిస్తే డిజేలవుడు సెటిల్మెంట్ పట్టాకు సెటిల్మెంట్ పట్టా ఇచ్చేవారు. ఈ విధంగా కొన్ని సంవత్సరాల పాటు ఇదే పద్ధతి కొనసాగింది. అయితే ఇక్కడ భూమికి సంబంధించిన పాత రికార్డులన్నీ సెటిల్మెంట్ ఆఫీసులో ఉండేవి కాబట్టి అసలైన రైతులు పట్టా లు పొందేవారు. గత దశాబ్ద కాలంగా సెటిల్మెంట్ ఆఫీసుల్లో కొందరు మాయగాళ్లు నెక్లెస్ సెటిల్మెంట్ పెట్టాలి ఇవ్వడంలో ఆరితేరిపోయి కొందరు ఏజెంట్ల ద్వారా వేలాది రూపాయలు వసూలు చేసి నెక్లెస్ సెటిల్మెంట్ పెట్టాలి ఇవ్వడం మొదలుపెట్టారు. సెటిల్మెంట్ ఆఫీసులోని రికార్డుల్లో ఉన్న పేర్లలో జిరాక్స్ రూపంలో కొత్తగా సష్టించి రికార్డులను ఇష్టాన్ని రీతిలో బయటకు ఇచ్చేసున్నారు. ఇది ఆసరాగా చేసుకొని నకిలీ సెటిల్మెంట్ పట్టా కాపీలను సష్టించి రైతులను దోచేసే కేటుగాళ్లు మార్కెట్లోకి వచ్చారు. ఇంకేముంది వారు ఆడిందే ఆట, వాడిందే పాటగా మారిపోయింది. ఇప్పటివరకు మండలంలో నకిలీ సెటిల్మెంట్ పట్టా కాపీలు మార్కెట్లో వందల సంఖ్యలో ఉన్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొందరు రైతులతోపాటు ఈ ప్రాంతంలో తమకు భూమి కావాలనుకునే కొందరు స్వార్థపరులు ఇటువంటి కేటుగాళ్లను ఆశ్రయిస్తుండడంతో మాయగాళ్లకు మరింత కలిసి వస్తోంది. బ్రోకర్లకు రూ. వేళల్లో సొమ్ములు చెల్లించి నకిలీ సెటిల్మెంట్ పట్టాలు పొందిన వ్యక్తులు, ఆ రికార్డులతో రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదిస్తున్నారు. మీసేవ ద్వారా పట్టా కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే దరఖాస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళాక అక్కడ వాటిని పరిశీలిస్తే తమ వద్ద ఆ రికార్డులకు సంబంధించిన ఆధారాలు ఏమీ లేవని అక్కడి నుండి దరఖాస్తు తిరిగి ఇక్కడికి వస్తోంది. వాస్తవానికి భూప్రక్షాళన, రెవెన్యూ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ అనంతరం తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికార్డులను క్రమబద్ధీకరించింది. ఆయా మండలాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు తహసిల్దార్ కార్యాలయంతో పాటు ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో రికార్డును అందుబాటులో ఉంచింది. ఇక్కడ తప్పుడు సెటిల్మెంట్ కాపీ తెచ్చిన వ్యక్తి దరఖాస్తు చేస్తే తమ వద్ద అందుబాటులో లేదని చెప్పి పంపే కేసులే ఇటీవల అధికం అయ్యాయి. రెవెన్యూ రికార్డులు బహిరంగ మార్కెట్లో విచ్చలవిడిగా అమ్మకానికి వస్తున్నా వీటిపై స్పందించి విచారణ జరిపే ప్రయత్నాన్ని ఏ అధికారి చేయడం లేదు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చలవిడిగా ఇటువంటి తప్పుడు దరఖాస్తులు వస్తున్నా, వాటిపై కనీస విచారణ చేయాలన్న ఆలోచన జిల్లా ఉన్నతాధికారికి కలగకపోవడం విడ్డూరం. ఒకే ప్రాంతం నుండి ఇలాంటి దరఖాస్తులు వస్తున్న జిల్లా అధికారులకు కనీస అనుమానం రాకపోవడం విశేషం. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి నకిలీ సెటిల్మెంట్ పట్టాడపై విచారణ జరపాలని, రెవెన్యూ కేటుగాళ్లపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, ఆగష్టు 26, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటి పచ్చదనంతో కనపడాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ''తెలంగాణకు హరితహారం'' కార్యక్రమంలో భాగంగా శనివారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు సర్వాపురంలోని పట్టణ ప్రకతి వనం నందు మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన మేయర్, కలెక్టర్, బల్దియా కమిషనర్



వరంగల్, ఆగష్టు 26, మనం న్యూస్ : తెలంగాణకు హరితహారంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం కరిమాబాద్ మంకి ఫుడ్ కోర్ట్ లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రీజ్వాన్ బాషా, కార్పొరేటర్ మరుపెల్లి రవి మొక్కలు నాటారు.

## కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటిన ఎంపిపి



లింగాల ఘనపురం, ఆగస్టు 26, మనం న్యూస్ : స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టగా స్థానిక ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి మండలంలోని నాగరం, నెల్లుట్ల, బండ్ల గూడెం గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పిల్లలతో కలిసి మొక్కలు నాటిన్నారు. ఈ కార్యమంలో ఎంపీడీఓ సురేందర్ నాయక్, ఎంపీఓ మల్లిఖార్జున్, సర్పంచ్ లు సాదం విజయ మనోహర్, చిట్ల స్వరూపారాణి భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## స్థానిక పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఈవి శ్రీనివాస్ రావు



హనుమకొండ టౌన్, ఆగస్టు 26, మనం న్యూస్ : స్థానిక పోలింగ్ స్టేషన్‌ను సామజిక వేత్త ఈవి శ్రీనివాస్ రావు సందర్శించి బూత్ లెవల్ ఆఫీసర్‌లతో చర్చించి, కుటుంబ ఓట్లను 2 వ ఎస్ఎస్ఆర్ ఓటర్ జాబితాలో ధ్రువీకరించుకున్నారు. మీరు జాబితాలో ఉన్న పేర్లను స్థానిక పోలింగ్ స్టేషన్ లో ధ్రువీకరించుకోవడం ప్రజల భాద్యత అని, ఆగష్టు 27, సెప్టెంబర్ 2, 3వ తేదీలలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్‌లో మీ పోలింగ్ స్టేషన్‌లో మీఓటును ధ్రువీకరించుకోవాలని, ఓటరు నమోదు సవరణలు చేసుకునే అవకాశం ఉందన్నారు.

## కోటి మొక్కల పెంపకం కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎంపీపీ

కాటారం, ఆగస్టు 26, మనం న్యూస్ : కాటారం మండలంలోని రైతు వేదిక సమీపంలోని తిమ్మన కుంట వద్ద కోటి మొక్కలు పెంపడమే లక్ష్యంగా తిమ్మన కుంట సమీపంలో కాటారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కొంతకాని సమ్మయ్య మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచడంలో నాటి అశోకుని స్ఫూర్తిగా తీసుకొని మొక్కలను పెంచాలని తెలిపారు మొక్కల నుండి మనుషులకు ఆక్సిజన్ వస్తుందని మొక్కలు పండ్లు పూలు కలప వివిధ రూపాలలో మనిషికి సహాయపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కాటారం సర్పంచ్ తోటరాదమ్మ, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపీటీసీ తోట జనార్ధన్, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ పెంద్రయ్య నాయకులు, కుంభం రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్ర





పరకాల, ఆగస్టు 26, మనం న్యూస్ : ధర్మ సమాజ్ పార్టీ డీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి పూరెల్ల రమేష్ చేపట్టిన పాదయాత్ర 6 ఆరవ రోజుకు చేరుకుంది పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు పరకాల నియోజకవర్గంలో అగ్రకులాల మూడు పార్టీలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలను మూడు ముక్కలను చేసి వారిని ముడి సరుకులుగా వాడుకొని అగ్రకులాలు అధికారంలోకి వచ్చి అణగారిన ప్రజలని అంధకారంలోకి నెట్టివేసారని మన బ్రతుకులు మారాలంటే మన జీవితాల్లో వెలుగులు చూడాలంటే మనం స్వయంగా అధికారంలోకి రావాలని అన్నారు అందుకోసం మాన్యశ్రీ కాన్షీరామ్ రాజకీయ యుద్ధం రీతిలో యుద్ధం చేయాలని అన్నారు.

డీఎస్పీ అధి కారంలోకి వస్తేనే అందరికీ సమన్యాయం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జ్ చుక్క రత్నాకర్ డీఎస్పీ రాష్ట్ర నాయకులు రాజు పూలమాల జిల్లా నాయకులు మేకల యుగంధర్ గోల్కొండ రాజేష్, సిలువేరు రవి నియోజకవర్గ నాయకులు బొచ్చు నాగరాజు కష్ణ రవీందర్ సలీం పాషా అమరేందర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు పట్టించుకోండి

- ఆర్డీఓ గారు చర్యలు తీసుకోండి...
- తాటికొండలో ఇసుక తవ్వకాలను నిలుపుదల చేయండి
- మొర పెట్టుకుంటున్న కుల సంఘాలు





స్టేషన్ఘన్పూర్, ఆగస్టు 26, మనం న్యూస్ : మండలంలోని తాటికొండ గ్రామంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు రోజురోజుకు పెరుగుతున్నాయి దీనివలన బొందల గడ్డ కరువయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఎన్నిసార్లు ట్రాక్టర్ యజమానులకు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదు అధికారుల అండదండలు ఉన్నాయా రెవెన్యూ ప్రోత్సాహం ఉందా మాకు తెలియటం లేదు చివరకు చనిపోయిన శవాల గడ్డల పైన కూడా ఇసుక తీస్తున్నారంటే ఎవరి వలన ఈ తతంగం జరుగుతున్నదని పలువురు కుల సంఘాల నాయకులు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు వెంటనే కలెక్టర్ స్పందించాలని ఆర్డీవో చర్యలు తీసుకోవాలని రజక. నాయి బ్రాహ్మణ. విశ్వబ్రాహ్మణ. మాల కుల సంఘాలకు చెందిన నాయకులు అధికారులను కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే తాత ముత్తాతల కాలం నుండి చిట్యాల గడ్డ దీనికి మరో పేరు సర్దార్ సర్వాయి పాపన్న ఏలిన గడ్డ ఈ ప్రాంతంలో చాకలి మంగలి నాయి బ్రాహ్మణ మాల కులస్తులు చనిపోయిన శవాలను కాల్ చేస్తుంటారు కొందరిని బొందా పెడుతుంటారు అయితే ఇటీవల భారీ వర్షం వచ్చి చెత్తాచెదారం తొలగిపోయింది ఇక్కడ ఇసుక పేరుకుపోయి చూడచక్కగా ఉన్నది దీనిని కన్నేసి నా ట్రాక్టర్ యజమానులు రాత్రి వేళలో యదేచ్ఛగా త్రవ్వకాలు మొదలుపెట్టారు ఇక ఇట్టి విషయాన్ని గ్రామపంచాయతీ అధికారులకు మండల మరియు జిల్లా స్థాయి అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోవటం లేదని వెంటనే జనగామ కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలని అట్టి యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కోటి వక్షార్చనలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే చల్లా

వరంగల్, ఆగస్టు 26, మనం ప్రతినిధి : రాష్ట్రంలో గ్రామాలు, పట్ట ణాలు, నగరాలు పచ్చగా ఉండేందుకు, ఆహ్లాదకర వాతావరణం అంత టా విస్తరించేలా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కోటి వక్షార్చన కార్యక్ర మం చేపట్టిందని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. సం గెం మండలం కుంటపల్లి గ్రామంలో కోటి వక్షార్చన కార్యక్రమంలో భా గంగా పకతి వనంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచడానికి, గ్రామా లు, పట్టణాలు, నగరాలు పచ్చగా ఉండేందుకు, ఆహ్లాదకర వాతావరణం అంతటా విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎం తో దోహదం చేసింద న్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా దష్టి సారించారని. అందులో భాగం గా వక్ష సంపదను పెంచేందుకు వర్షాకాలంలో కోట్లాది మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామూహి కంగా ఒక మహాయజ్ఞంలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు.

రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ పథకం లో భాగంగా రైతులు వారి పొలాల వద్ద మొక్కల పెంపకాన్ని చేపట్టా లని పి లుపునిచ్చారు. గడచిన తొమ్మిదేండ్లలో హరితహారం ఫలితాలు అబ్బుర ప రిచేలా ఉన్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సరి కొత్త ఆలోచనతో ప్రారంభించిన హరితహారం ఎటు చూసినా పచ్చదనా నికి, ఆహ్లాదకర వాతావరణానికి జీవం పోస్తున్నదన్నారు. జీవ వైవిధ్యానికి బలమైన పునాదులు వేసిన ప్రభుత్వం ప్రపంచ రికార్డు వైపు దూసుకు పోతున్నదని, ఈ మెత్తరమైన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్య మై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన 40 కాంగ్రెస్ కుటుంబాలు



నెక్కొండ, ఆగస్టు 26, మనం న్యూస్ : నెక్కొండ మండలం బంజరపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి 40 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీ దళంలో చేరడం రివాజుగా మారింది. కేసీఆర్ సర్కారుతోనే అభివద్ధి సాధ్యం అనేది నానుడిగా మారింది. అందుకే అభివద్ధి కావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు. ఈ నమ్మకంతోనే శుక్రవారం నెక్కొండ మండలం బంజరపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, సర్పంచ్, గ్రామ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, క్లస్టర్ భాద్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులకు పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం

- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ, ఆగస్టు 26, మనం న్యూస్ : కులవత్తులకు తెలంగాణ సర్కార్ పెద్దపీట వేసి ఆదుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ లోని వడ్డేపల్లి చెరువులో సమీకత మత్స్య శాఖ అభివద్ధి పథకంలో బాగంగా 3 లక్షల 60 వేల చేప పిల్లలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలోనే అమలవుతున్నాయని అన్నారు. మత్స్యకారుల అభివద్ధి కోసం మొబైల్ వాహనాలు, మోటర్ బైక్ లు అందిస్తున్నామని తెలిపారు తద్వారా మత్స్యకారులు సమీప పట్టణప్రాంతాలలో అమ్ముకునే అవకాశం ఉందని అన్నారు. చెరువుల్లో చేపలు వదలడంతో సత్ఫలితాలు వచ్చి నీలి విప్లవం వైపు బాటలు పడుతున్నాయని అన్నారు. 2016 వ సంవత్సరంలో సీఎం కేసీఆర్ మెన్నత లక్ష్యంతో ప్రారంభించిన ఉచిత చేపల పంపిణీ కార్యక్రమం నేడు ఇతర రాష్ట్రాలు హర్షించేవిధంగా ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 ఔట్ లెట్ల ఏర్పాటు ద్వారా తెలంగాణ బ్రాండ్ పేరుతో చేపల విక్రయాలు, చేపల వంటకాలు అందు బాటులోకి వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాకాధికారి విజయ భారతి, కార్పొరేటర్లు అభినవ్ భాస్కర్, ఎలుకాంటి రాములు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

• ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



ఎల్బీనగర్ ఆగస్టు 26, (మనం న్యూస్): ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. శనివారం ఆర్కే పురం డివిజన్ హరిపురి కాలనీ పార్కులో డివిజన్ బిఆర్ఎస్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యామ్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓటర్ నమోదు కార్యక్రమానికి అరవింద శర్మ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్‌లు ముఖ్యఅతిథిగా ఉచిత ఓటరు నమోదు కార్యక్రమంకు హాజరై ప్రారంభించారు. వారు మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ కార్డ్‌లో తప్పు ఒప్పులున్న, చిరునామా మార్చుకోవాలన్న మంచి అవకాశం ఉందన్నారు. శ్యామ్ గుప్త మాట్లాడతు గత 40 రోజులుగా డివిజన్లో నిరంతరాయంగా ఓటర్ నమోదు ప్రక్రియ చేపడుతున్నామని అన్నారు. ఈ 40 రోజుల సమయంలో దాదాపు 1500 కొత్త అప్లికేషన్స్ వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిపురి కాలనీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, వెంకటేశం గుప్తా, గౌడుగు శ్రీనివాస్, దుబ్బాక శేఖర్ వెంకటేష్ గౌడ్, కంచర్ల శేఖర్ , లింగస్వామి గౌడ్, రామాచారి, కొండ్ర శ్రీనివాస్,ముచ్చింతల జగన్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, మారం సుజాత రెడ్డి, అల్లావుద్దీన్ పటేల్ ,ఎస్కే మహమ్మద్, సోమేశ్వరరావు, జగన్మోహన్ రెడ్డి ,పెంబర్తి శ్రీనివాస్, సంతోష్, వల్లూరి రమేష్, పగడాల దీపక్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద రజకులకు సహాయ సహకారం అందిస్తా

• కొత్త మనోహర్ రెడ్డి



ఎల్బీనగర్. ఆగస్టు 26, (మనం న్యూస్) నిరుపేదలైన రజకులకు నా వంతు సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ గాడ్గి రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దవూర బ్రహ్మాయ్య రజకులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలపై వారిని కలిసి వివరించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని, నిరుపేదలైన రజకులను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్నాల మడేల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పున్నం రాములు, ఉప్పునూతల సుగుణ, ముసలి గారి పద్మ, మౌనిక పాల్గొన్నారు.

## అభివృద్ధిలో కలిసి సాగుతాం బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

• అగ్గనూరు బీమప్ప



యాలాల్, ఆగస్టు 26, మనం న్యూస్ : అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో ముందుకు సాగడమే కాకుండా గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అగ్గనూరు సర్పంచ్ బీమాప్ప అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే తండ్రి విటల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సర్పంచ్ భీమప్ప మాట్లాడుతూ పార్టీ అభివృద్ధిలో కలిసి సాగుతామన్నారు. తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విజయానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తామన్నారు.

## చెట్లను నాటుదాం ప్రగతిని పెంచుదాం

• పిలుపునిచ్చిన ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్



దౌల్తాబాద్, ఆగస్టు, 26, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని హరితహారం మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, జడ్పిటిసి కోట్ల మైపాల్, వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతయుతంగా చెట్లను పెంచి దేశ ప్రగతిని పెంచడంలో భాగస్వాములై భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు దౌల్తాబాద్ సర్పంచ్ శిరీష రమేష్, అధికారులు స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఎంపిఓ, పార్టీ నాయకులు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి వాటి సంరక్షణకు తోడ్పడాలి

• జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





వికారాబాద్, ఆగస్టు, 26, మనం ప్రతినిధి: భావితరాలకు ఆహ్లాదకరమైన జీవన విధానం అందించే దిశగా మనమంతా మొక్కలు నాటి వాటి సంరక్షణకు తోడ్పడాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా, పరిగి మున్సిపల్ పరిధిలో మరియు సాలె పూల బాట తాండలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలలో భాగంగా ప్రభుత్వం ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటేందుకు వృక్షార్చన కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా మన వికారాబాద్ జిల్లాలో లక్ష్యం మేరకు 5 లక్షల 30 వేల మొక్కలు నాటుతున్నామని కలెక్టర్ అన్నారు. ఇందులో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలో 5 వేల మొక్కలను, మండలంలోని సాలె పూలబాట తండాలో 10 ఎకరాల అటవీ స్థలంలో 30 వేల మొక్కలు నాటుతున్నా మని అన్నారు. వీటి సంరక్షణ బాధ్యతను అధికారులు తీసుకోని ఫెన్సింగ్‌తో పాటు నీరు పోసి సంరక్షించాలని కలెక్టర్ కోరారు. మన భవిష్యత్తు తరాలు ఆహ్లాదకర జీవనం కొనసాగించేందుకు మంచి వాతావరణం, కాలుష్యరహిత పర్యావరణం అందించడం చాలా ముఖ్యమని, చెట్ల ద్వారా ప్రాణవాయువు లభిస్తుందని,నేడు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే భవిష్యత్తులో చెట్లుగా ఎదిగి పర్యావరణ సమతుల్యత పాటించడంలో దోహదపడతాయని కలెక్టర్ అన్నారు. భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మంచి జీవన ప్రమాణాలు అందించే దిశగా అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పరిగి శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ఎంపీపీ అరవింద రావు, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, జడ్పిటిసి హరిప్రియ, మండల స్పెషల్ ఆఫీసర్ బాబు మోజెస్, ఎంపీడీవో శేషగిరి శర్మ, తహసిల్దార్ దానయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

• ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



వికారాబాద్, ఆగస్టు 26, మనం ప్రతినిధి: ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలలో సవరణలు, మార్పులు, చేర్పులు చేసుకునే కార్యక్రమం జరుగుతుందని అందరూ బూతు లెవల్ అధికారులు తమ తమ పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటారని కలెక్టర్ సి.నారాయణరెడ్డి శనివారం తెలిపారు. శనివారం ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిగి మండల కేంద్రము జిల్లా ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సమాచారాన్ని అందజేయాలన్నారు. సవరణలు, మార్పులు, చేర్పులు, ఏమైనా ఉంటే సంబంధిత ఫారం ద్వారా దరఖాస్తులు తీసుకోని సరి చేయాలన్నారు. గ్రామాలలో చనిపోయిన ఓటరు వివరాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలు సేకరించి విచారణ చేసి జాబితా నుండి తొలగించాలని ఆయన బూత్ లెవల్ అధికారులకు సూచించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. బిఎల్ఓలు కూడా తమ ఓటర్ జాబితాను పరిశీలించుకుని, ఇంటింటికి తిరిగి ఇప్పటి వరకు ఓటర్‌గా నమోదు కాని వారి వివరాలను సేకరించి పారదర్శకంగా ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఈ జాబితాతోనే శాసనసభ ఎన్నికలతో పాటు పార్లమెంటు, సర్పంచ్ ఎన్నికలకు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓలు నిర్వహిస్తున్న రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. బిఎల్ఓలు ఓటర్ జాబితాలో తప్పులు దొర్లకొండ మనసుపెట్టి పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ నం. 1 పాఠశాలలో మన ఊరు మన బడి క్రింద చేపట్టిన డైనింగ్ హాల్ పనులను పరిశీలించారు. అలాగే పాఠశాలలోని 600 మంది విద్యార్థులకు ప్రతి రోజు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, మంచి ఉపాధ్యాయులు, పాఠశాల, హాస్టల్ వసతులు బాగున్నందున చదువుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి తాహసిల్దార్ దానయ్య , డిప్యూటీ తహసిల్దార్ నరసింహారెడ్డి, హెడ్ మాస్టర్ బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ పుటేజీల టెక్నాలజీ ఆధారంగా దొంగల ముఠా అరెస్టు..!





• చోరీ కేసును చేధించిన పట్టణ పోలీసులు
• పోలీసులకు ఎలా దొరికిపోయారంటే.. ?
• మీడియా సమావేశంలో డీఎస్పీ శేఖర్ గౌడ్

తాండూరు, ఆగస్టు 26 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్లో జరిగిన చోరీ కేసును పోలీసులు చేధించారు. సీసీ పుటేజీలు, క్లూస్, టెక్నాలజీ ఆధారంగా దొంగలను గుర్తించి కటకటాల్లోకి పంపారు. శనివారం మీడియా సమావేశంలో తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం సేడం తాలుకా, కల్బుర్గి జిల్లా సీల్దార్ కోట్ గ్రామానికి చెందిన కొరుకు నవీన్ (22), కుర్వ శ్రీనివాస్(23), సుగ్గాళ సంజీవ (22), డబ్బా సంజీవ(23)లు ఊళ్లో కూలీ పనులు, కులవృత్తులు చేసుకుంటూనే గత కొన్నేళ్లుగా ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే నవీన్, శ్రీనివాస్, సంజీవులు ఈనెల 21న తాండూరు పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్‌లో చోరీకి పాల్పడ్డారు. షెట్టర్‌ను ధ్వసం చేసి దుకాణంలోని గోద్రేజ్ లాకర్ లో సుమారు రూ. 2లక్షలు, మరో రూ. 36 వేల నగదుతో పాటు సెల్ ఫోన్ ను దొంగిలించారు. మోర్ సూపర్ మార్కెట్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు తాండూరు. పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు విచారణ ముమ్మరం చేశారు. సీసీ పుటేజీలు, టెక్నాలజీ సహాకారంతో నిందితులను గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు.ముదేళ్, కోడంగల్లో చోరీలుమరోవైపు నిందితుల్లో నవీస్, శ్రీనివాస్, సంజీవ, డబ్బా సంజీవలు కర్ణాటకలోని ముదేళ్ల పోలీస్టేషన్ పరిధిలో 2 దొంగతనాలు, వికారాబాద్ జిల్లాలోని కోడంగల్ ప్రాంతాల్లో చోరీలకు 3 దొంగతనాలకు పాల్పడినట్లు కేసులు ఉన్నాయని డీఎస్పీ వివరించారు. కోడంగల్ పట్టణంలో మే 26, 27 తేదిలలో వరుస చోరీలు, గత నెల జూలై 7, 9వ తేదిలలో చోరీలకు పాల్పడి నగదుతో పాటు వెండి వస్తువులు, లాప్ టాప్, మోబైల్ ఫోన్లు చోరీ చేశారని వివరించారు. అయితే రాత్రిళ్లు మాత్రమే చోరీ చేసే ప్రాంతాన్ని ఎంచుకుంటారని, వెంట తెచ్చుకున్న గడ్డపారతో షెట్టర్లను ధ్వసం చేసి దొరికిన వాటికి ఎత్తుకెళ్లడమే వీళ్ల ప్రత్యేకత అని తెలిపారు. 6వ దొంగతనంగా తాండూరులో చోరీకి పాల్పడి పోలీసులకు చిక్కారని తెలిపారు.డబ్బుల లాకర్, బైకుల స్వాదీనంఅయితే తాండూరు పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్ లో చోరీ చేసిన నగదులో వారి వద్ద నుంచి దాదాపు రూ. 1లక్ష 70 వేల నగదు, సెల్ ఫోన్, గోద్రేజ్ లాకర్ లను స్వాధీనం చేసుకున్నారు.పాత కేసుల్లో కూడా బట్టలు, లాప్ టాప్, సెల్ ఫోన్లు, దొంగతనానికి వినియోగించిన రెండు బైకులను స్వాదీనం చేసుకున్నామని వెల్లడించారు. నిందితుల్లో నవీన్, శ్రీనివాస్, సుగ్గాల సంజీవలను మాత్రమే అరెస్టు చేశామని, మరో నిందితుడు డబ్బా సంజీవ పరారిలో ఉన్నారని తెలిపారు. అదేవిధంగా కేసు చేధింపులో తీవ్రంగా శ్రమించిన సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ అబ్దుల్ రవూఫ్, పోలీసు సిబ్బంది అంజద్, శివ, షబ్బీల్, ఇతర టీం సభ్యులను డీఎస్పీ అభినందించారు. రివార్డులను కూడా అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ అబ్దుల్ రవూఫ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.జరిగిన చోరీ కేసును పోలీసులు చేధించారు. సీసీ పుటేజీలు, క్లూస్, టెక్నాలజీ ఆధారంగా దొంగలను గుర్తించి కటకటాల్లోకి పంపారు. శనివారం మీడియా సమావేశంలో తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం సేడం తాలుకా, కల్బుర్గి జిల్లా సీల్దార్ కోట్ గ్రామానికి చెందిన కొరుకు నవీన్ (22), కుర్వ శ్రీనివాస్(23), సుగ్గాళ సంజీవ (22), డబ్బా సంజీవ(23)లు ఊళ్లో కూలీ పనులు, కులవృత్తులు చేసుకుంటూనే గత కొన్నేళ్లుగా ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే నవీన్, శ్రీనివాస్, సంజీవులు ఈనెల 21న తాండూరు పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్ లో చోరీకి పాల్పడ్డారు. షెట్టర్ ను ధ్వసం చేసి దుకాణంలోని గోద్రేజ్ లాకర్ లో సుమారు రూ. 2లక్షలు, మరో రూ. 36 వేల నగదుతో పాటు సెల్ ఫోన్ ను దొంగిలించారు. మోర్ సూపర్ మార్కెట్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు తాండూరు. పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు విచారణ ముమ్మరం చేశారు. సీసీ పుటేజీలు, టెక్నాలజీ సహాకారంతో నిందితులను గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు.ముదేళ్, కోడంగల్లో చోరీలుమరోవైపు నిందితుల్లో నవీస్, శ్రీనివాస్, సంజీవ, డబ్బా సంజీవలు కర్ణాటకలోని ముదేళ్ల పోలీస్టేషన్ పరిధిలో 2 దొంగతనాలు, వికారాబాద్ జిల్లాలోని కోడంగల్ ప్రాంతాల్లో చోరీలకు 3 దొంగతనాలకు పాల్పడినట్లు కేసులు ఉన్నాయని డీఎస్పీ వివరించారు. కోడంగల్ పట్టణంలో మే 26, 27 తేదిలలో వరుస చోరీలు, గత నెల జూలై 7, 9వ తేదిలలో చోరీలకు పాల్పడి నగదుతో పాటు వెండి వస్తువులు, లాప్ టాప్, మోబైల్ ఫోన్లు చోరీ చేశారని వివరించారు. అయితే రాత్రిళ్లు మాత్రమే చోరీ చేసే ప్రాంతాన్ని ఎంచుకుంటారని, వెంట తెచ్చుకున్న గడ్డపారతో షెట్టర్లను ధ్వసం చేసి దొరికిన వాటికి ఎత్తుకెళ్లడమే వీళ్ల ప్రత్యేకత అని తెలిపారు. 6వ దొంగతనంగా తాండూరులో చోరీకి పాల్పడి పోలీసులకు చిక్కారని తెలిపారు.డబ్బుల లాకర్, బైకుల స్వాదీనంఅయితే తాండూరు పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్ లో చోరీ చేసిన నగదులో వారి వద్ద నుంచి దాదాపు రూ. 1లక్ష 70 వేల నగదు, సెల్ ఫోన్, గోద్రేజ్ లాకర్ లను స్వాధీనం చేసుకున్నారు.పాత కేసుల్లో కూడా బట్టలు, లాప్ టాప్, సెల్ ఫోన్లు, దొంగతనానికి వినియోగించిన రెండు బైకులను స్వాదీనం చేసుకున్నామని వెల్లడించారు. నిందితుల్లో నవీన్, శ్రీనివాస్, సుగ్గాల సంజీవలను మాత్రమే అరెస్టు చేశామని, మరో నిందితుడు డబ్బా సంజీవ పరారిలో ఉన్నారని తెలిపారు. అదేవిధంగా కేసు చేధింపులో తీవ్రంగా శ్రమించిన సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ అబ్దుల్ రవూఫ్, పోలీసు సిబ్బంది అంజద్, శివ, షబ్బీల్, ఇతర టీం సభ్యులను డీఎస్పీ అభినందించారు. రివార్డులను కూడా అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ అబ్దుల్ రవూఫ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ శిబిరాన్ని తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్



దౌల్తాబాద్ ,ఆగస్టు, 26, (మనం న్యూస్) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని యువకులు మరియు యువత అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్ల పూర్తి చేసుకోబోయే ప్రతి ఒక్కరిని కొత్త ఓటరుగా నమోదు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ నాయక్ తెలిపారు. శనివారం దౌల్తాబాద్ మండలంలోని మాటూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఓటర్ నమోదు సవరణ ప్రక్రియ కేంద్రలను రెవెన్యూ అదన కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ విజయ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి బూత్ లెవెల్ అధికారి పరిష్, తదితరులు పాల్గొన్నారు.

## కోడంగల్‌లో కారు జోరు షురువైంది



కోడంగల్, ఆగష్టు 26 మనం న్యూస్ : యంఎల్ ఎ ర్యాలీని విజయవంతం చేసిన కొడంగల్ ప్రజలకు ధన్యవాదములు. -కొడంగల్‌లో అబద్దాలకు- అభివృద్ధికీ మధ్య జరిగే యుద్ధం- కుట్రలు, మోసాలు, కుతంత్రలు ఒక్క వైపు-జనం ను నమ్ముకున్న నరేంద్రన్న ఒక్క వైపు-మడిగెశ్రీనివాస్ బిఆర్ ఎస్ నాయకుడు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డిని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన తర్వాత మెదటి సారి కోడంగల్ కీ వచ్చిన నరేందర్ రెడ్డి కీ,మరియు మంత్రులు, ఎంపీలకు ఘన స్వాగతం పలికిన కొడంగల్ నియోజకవర్గం ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు కోడంగల్ నియోజకవర్గ బిఆర్ ఎస్ యువనాయకుడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేందర్ రెడ్డిని చూసి ఓర్వలేని వారంతా ఒక్కటై ఎన్నికల టూరిస్టు లాగా చాల మంది వస్తున్నారని పరోక్షంగా కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించారు.ఈ సారి నరేందర్ రెడ్డి కొడంగల్ ప్రజల్దు భారీ మెజారిటీ ఇవ్వనున్నారనీ,రాజకీయంగా వారికి చెప్పపెట్టు లాంటిదని ఆయన అన్నారు.

## పార్థివదేహానికి నివాళులు అర్పించిన తిరుపతి రెడ్డి



దౌల్తాబాద్ ,ఆగస్టు 26 (మనం న్యూస్) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని కుప్పగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాబుమియా, అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి రేవంత్ రెడ్డి, సోదరుడు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, శనివారం కుప్పగిరి గ్రామానికి వెళ్లి బాబుమియా పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో హరితహారం

పరిగి,ఆగస్టు 26 మనం న్యూస్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి హరిత తెలంగాణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు శనివారము పరిగి మునిసిపల్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# హరిత విప్లవానికి నాంది తెలంగాణ రాష్ట్రం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- కోటి వృక్షార్చనలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్, ఆగస్టు 26, మనం న్యూస్: హరిత విప్లవానికి తెలంగాణ రాష్ట్రం నాందిగా మారిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలోని నిర్వహించిన హరితహార కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని నాయకులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశంలో ఎక్కడలేని విధంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఏకదాటిగా 8సంవత్సరాలుగా హరితహార కార్యక్రమం చేపట్టి పెద్ద ఎత్తున మొక్కలు నాటామన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడి భవిష్యత్తు తరాలకు పర్యావరణ రహిత సమాజాన్ని అందించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లె పచ్చదనంగా హరితవనాలుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కమిషనర్ వెంకటేశ్వర్లు, అటవిశాఖ అధికారి గౌతమ్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు ఓ



రుగంటి నాగేశ్వర్‌రావు, గుండా ఫణికుమారి, యరగాని గుర్వయ్య, కుంట ఉపేంద్రసైదులు, అమరబోయిన సతీష్, గాయత్రిభాస్కర్, మేనేజర్ యాకూబ్ పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, పర్యావరణ ఇంజనీయర్ రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. బీఆర్ఎస్‌లో చేరికలు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చింతలపాలెం మండలం బీజేపీ పార్టీకి చెందిన ఎంపీటీసీ తోట సంధ్యారాణిశేషు, హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కాల్వపల్లి బ్రహ్మారెడ్డి వారి అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వారందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పారీ





దే అని ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ప్రతికార్యకర్తకు అండగా ఉంటానని పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కలిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షునిగా చిట్యాల సైదులు



మాడ్గులపల్లి, ఆగష్టు 26. (మనం న్యూస్) : ఎంజెఎఫ్ జాతీయ అధ్యక్షులు మాతంగి దాస్, రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ ఆదేశఅనుసారం మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ బొంగరాల మట్టయ్య ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులుగా చిట్యాల సైదులు, ప్రధాన కార్యదర్శి దర్శనం శ్రీను ఉపాధ్యక్షులుగా చెరుకుపల్లి రాజు, వల్లపుదాస్ కిరణ్, కార్యదర్శులుగా బొంగరాల చక్రపాణి, సతీష్ ప్రచార కార్యదర్శిగా సైదులు, కోశాధికారిగా సురేందర్‌ను, మరో పది మందితో కమిటీని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శనం రాంబాబు పగడాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంఠమహేశ్వర బోనాలు



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 26. (మనం న్యూస్): మండల పరిధిలోని దంతూరు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు సిద్ధగోని అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఉడుతల బాలరాజ్ గౌడ్, పందుల సత్తయ్య గౌడ్, ఉడుతుల అంజయ్య గౌడ్, సిద్ధగోని మల్లయ్య గౌడ్, కొత్త బాలకిషన్ గౌడ్, సిద్ధగోని సైదులు గౌడ్, వార్డు సభ్యులు లింగస్వామి గౌడ్, ఎర్ర లావణ్య నరసింహ గౌడ్, అశోక్ గౌడ్, పోట్ల సైదులు గౌడ్,మద్దెల కుమార్ గౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



గరిడేపల్లి, ఆగస్టు 26, మనంన్యూస్: మండల పరిధిలోని గారకుంటతండాలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ వారి సహకారంతో పెన్నులు, పెన్సిల్లు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం సునీత, సర్పంచ్ బాబునాయక్, ఎస్ఎంసీ చైర్మన్ కోటయ్య, వైస్‌చైర్మన్ లక్ష్మి, లయన్స్ క్లబ్ కోశాధికారి లింగబోయిన రామకృష్ణ, కందిబండ శ్రీనివాస్‌రావు, జిలకర రామస్వామి, లక్ష్మారెడ్డి, రంగా రెడ్డి, ఉపాధ్యాయులు గోవిందు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన సదస్సు



గరిడేపల్లి, ఆగస్టు 26, మనం న్యూస్: మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో శనివారం అంగన్వాడీ కేంద్రంలో డైట్ కుటుంబ కౌన్సిలింగ్ సమాచార కేంద్రాల ప్రారంభం సందర్భంగా డా. సుగంధి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంచి ఆరోగ్యం కోసం పౌషకాహారం ఎంత ప్రముఖ్యమో వివరించారు. పిల్లలు, కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కుటుంబ విద్య, మానసిక ఒత్తిడిలాంటి సమస్యలను ఎలా జయించాలో వివరించారు. సమచార కేంద్రం ద్వారా కేంద్రరాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, ధనమ్మ, పద్మ, అంగన్వాడీ టీచర్లు బషీరబేగం, అనిత, సాయమ్మ, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## డెక్కన్ సిమెంట్స్ ఆధ్వర్యంలో హరితహారం

పాలకీడు, ఆగస్టు 26, మనం న్యూస్: మండల పరిధిలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాతక్మంగా చేపడుతున్న హరితహార కార్యక్రమంలో భాగంగా శనివారం పరిశ్రమ సిబ్బంది విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రాజు, సీజీఎం నాగమల్లేశ్వర్‌రావు, జీఎం ఎండీ. మస్తాన్‌లు మాట్లాడుతూ. ఏప్రిల్ 2021 నుండి ఆగస్టు 2023వరకు డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ ద్వారా 35వేల మొక్కలు నాటామని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కేవలం మొక్కల వలనే సాధ్యమని ప్రతిఒక్కరూ మొక్కలునాటి వాటిని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావిపహడ్ సర్పంచ్ కృష్ణారెడ్డి, అటవిశాఖ అధికారి తులస్యనాయక్, పీఎస్‌రావు, నర్సింహరెడ్డి, జగన్‌మోహన్, గోపాలకృష్ణ, ఎన్ఎస్ ప్రవీన్‌కుమార్, తిరుపతిరావు, రమణ, రమేష్, శ్రీనాథ్, వెంకటేశ్వర్లు, పరిశ్రమ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, ఆగష్టు 26. మనం న్యూస్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణానికి పాటుపడాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా కోదాడ పట్టణంలోని కట్టకొమ్ముగూడెం బైపాస్ వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించించిందని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ శాతం,గ్రీనరి శాతం ఘనంగా పెరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లోకూడా ఎంతోగొప్పగా అభివృద్ధిని సాధించిందని ఆయన అన్నారు.దేశానికే అన్నంపెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదగడం గర్వకారణం అని తెలియరు.హరితహారంలో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్జన కార్యక్రమం అద్భుతమైనదని ఆయన అన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. హరితహారం వల్లే వాతావరణ సమతుల్యాం ఏర్పడింది. సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారు. తెలంగాణకు ముందు చుక్క నీరులేని పరిస్థితుల నుంచి నీరు ఇక చాలు అనేదాకా వచ్చిందని అన్నారు. ఇదంతా సీఎం కెసిఆర్ వల్లే సాధ్యం అయిందని ఆయన అన్నారు.హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7% గ్రీనరీ పెరిగింది.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణానికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, అటవీ వివిధ శాఖల అధికారులు మహిళలు స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు విరివిగా నాటాలి

- కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు



కోదాడ, ఆగష్టు 26. మనం న్యూస్: నేడు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా కూచిపూడి గ్రామంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.అనంతరం వీరు మాట్లాడుతూ రాష్ట్రంలో 33శాతం పచ్చదనం పెంచడమే లక్ష్యంగా,అంతరించి పోతున్న అడవులకు పునర్జీవం పోయడమే లక్ష్యంగా కోట్లాది మొక్కలు ప్రాణంపోసుకున్నాయ్ రోడ్లకు ఇరువైపులా,ప్రభుత్వ స్థలాలు, పల్లె, పట్టణ, బృహత్ ప్రకృతి వనాలు,అర్బన్ పార్కులలో పెద్దఎత్తున నాటిన మొక్కలు పచ్చదనంతో కొంగోత్త అందాలను సాక్ష్యత్కరింప జేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, ఉపాధిహామీ ఫీల్ అసిస్టెంట్ లింగయ్య, బిల్ కలెక్టర్ పసుపులేటి ముత్తయ్య, శెట్టి రామానాయుడు, షేక్ ఖాసీంసాహెబ్,షేక్ లతీఫ్,ఆశా వర్కర్స్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికి ఇండ్లు మంజూరు చేయాలి : ఎంపీపీ

వేములపల్లి, ఆగస్టు 26. (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ గృహ లక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరి చేయాలని ఎంపీపీ పుట్టల సునీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ప్రతిసారి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె అన్నారు. గతంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని చెప్పి దానిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నిలిపివేశారన్నారు. మరో మారు అధికారంలోకి వచ్చేందుకే గృహ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చారని, వీటిని సైతం తమ అధికార పార్టీకి చెందిన వారి పేర్లు మాత్రమే లబ్ధిదారుల జాబితాలో చేర్చి అసలైన నిరుపేదలకు ఈ పథకంలో స్థానం లేకుండా చేయడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇచ్చిందని బారాస పాలనలో మాత్రం కేవలం తమ పార్టీ వారికే ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీలకతీతంగా అసలైన పేదవాడికి గృహ లక్ష్మి పథకం కింద ఇల్లను మంజూరు చేయాలని ఆమె అన్నారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస శర్మకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో



డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయా, వల్లంపట్ల ప్రవీణ్, శెట్టిపాలెం పిఎసిఎస్ డైరెక్టర్ బుసిరెడ్డి వెంకటరెడ్డి, ఎం. ప్రభాకర్రెడ్డి, ఓబీసీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ నాగవల్లి కృష్ణ, ఐఎన్‌టియుసి మండల ప్రెసిడెంట్ రమణాచారి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దైదగిరి,మాతంగి చంటి, పల్లా అశోక్, పెదమాం చంటి, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న, పళ్ళ వెంకన్న, కిరణ్ కుమార్ రెడ్డి, బుర్రి వెంకట్ రెడ్డి, చక్కని సత్యం, రావులపెంట మాజీ సర్పంచ్ శీలం శీను, భారీ పాండు, పేరపాక సతీష్, గంట కృష్ణ, ఉత్తర్ల సూరి, మైనార్టీ సెల్ నాయకులు సోహెల్, హన్ను, నవీద్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో ఘనంగా కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



చిట్యాల, ఆగస్ట్ 26. (మనం న్యూస్): చిట్యాల మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నల్గొండ నియోజకవర్గం శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం కంచర్ల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రూపని రామచంద్రం ఆధ్వర్యంలో నార్కెట్పల్లి దగ్గరలో ఉన్న వృద్ధుల అనాధ ఆశ్రమంలో కేక్ కట్‌చేసి, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసీ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ ప్రియతమ నాయకుడు నల్లగొండ అభివృద్ధి ప్రదాత భూపాల్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, నలగొండ జిల్లాను ఇంకా అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ వచ్చే ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలుపొంది నల్లగొండ నియోజకవర్గాన్ని మరింత ముందుకు అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, మలిదశ ఉద్యమకారుడు అల్లె శ్రీహరి,కో ఆప్షన్ నెంబర్ రూపాని రేనేష్, రూపాని సత్తయ్య, జనాపాల ప్రవీణ్, వెంకటేష్, ప్రదీప్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి



కోదాడ, ఆగష్టు 26. మనం న్యూస్: మండల పరిధిలోని గుడిబండ రైతు వేదిక నందు ఒకే రోజు కోటి మొక్కలు నాటే కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి.

ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కోటి వృక్షార్చన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో పాటు ఉద్యమంలా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విరివిగా అడవులు పెంచి ఆకుపచ్చ తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా అడుగులు వేస్తుందని అధినేత సీఎం కేసీఆర్ గారి దార్శనికతతో అడవులు పెంచి హరిత తెలంగాణ సాదిస్తున్నారని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని లక్ష్య సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ శ్రీ, ఏపిఓ తానియా,పంచాయతీ కార్యదర్శి ఫాతిమా,వార్డు సభ్యులు ఆత్కూరి శేషు,సురేష్,మండల మహిళాధ్యక్షురాలు నర్సింగోజు గీత, గ్రామశాఖ అధ్యక్షులు మహమ్మద్ సలీం, వాచేపల్లి వెంకటేశ్వర్లు, నాగయ్య, ఊదర బాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి



కోదాడ, ఆగష్టు 26. మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. శనివారం మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న పందిరి నాగిరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. నేను కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నానని ప్రజలందరూ ఆదరించాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలేవరు సంతోషంగా లేరని గత ఎన్నికల్లో బిజెపి,బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.రైతుల,రైతు కూలీల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ వారి సంక్షేమానికి పెద్ద పీట వేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలంధర్,పాషా,రామకోటయ్య, రాజేష్, సాయి, కుమారి, సుజాత, నాగమ్మ తదితులున్నారు.

# సమావేశాలలో చర్చించిన విషయాలను బహిర్గత పర్చకూడదు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 26. మనం న్యూస్: జడ్పీ సమావేశాలలో ప్రజా ప్రతినిధులు చర్చించిన విషయాలను, సమస్యలను ఆయా మండలాలలో బహిర్గతం చేయకూడదని జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక అధికారులకు సూచించారు. శనివారం ఆమె అధ్యక్షతన నిర్వహించిన ఒకటి, రెండు, నాలుగు, ఏడవ సంఘ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజా ప్రతినిధులు జిల్లాలోని ఆయా మండలాలలో ఉన్న సమస్యలను సమావేశంలో సంబంధిత అధికారులకు తెలియజేస్తారని, ఆ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలే తప్ప ఆ చెప్పిన సమస్యలను ఆయా మండలాలలో చర్చించకూడదన్నారు. అనంతరం సమావేశంలో జడ్పీటిసీలు తమ మండలాలలోని సమస్యలను సమావేశంలో చర్చించారు. నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ప్రగతి నివేధికను వినిపిస్తుండగా పలు మండలాలలో అక్రమంగా చెరువు ఆయకట్టు మట్టి తరలిస్తున్నారని, హైవేలకు దగ్గరగా ఉన్న చెరువుల ఆయకట్టును పూడ్చి అక్రమంగా డబ్బకొట్లను ఏర్పాటు చేసుకుంటున్నారని, సూర్యాపేట జిల్లా నుండి నల్లగొండ జిల్లాకు ప్రభుత్వ స్థలాలలోని మట్టి అక్రమంగా వందల ట్రాక్టర్ల ద్వారా తరలించడం జరిగిందని, ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. జిల్లాలో 20 వైకుంతదామాలకు స్థలాల కొరత ఉన్నదని ప్రజా ప్రతినిధులు చోరువ తీసుకువాలని డిపిఓ కోరారు. అదేవిధంగా కొన్ని గ్రామాలలోని వైకుంతదామాలు గ్రామాలకు దూరంగా ఉండటం వల్ల విద్యుత్ సమస్య ఉందని, అందుకుగాను సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని, వాటిల్లో నీటి వసతికి సిమెంట్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా బయోగ్యాస్‌తో మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్లు



పేర్కొన్నారు. మిషన్ భగీరథలో పని చేస్తున్న సిబ్బందికి రూ. 7 వేలను చెల్లించడం సరికాదని, వారి కుటుంబ పోషణకు తగినట్లుగా జీతం చెల్లించాలని, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథలో ఎంతమంది సిబ్బంది ఉన్నారు, ఎంత మొత్తం చెల్లిస్తున్నారు, వారి పని విధివిధానాలు ఎలా ఉన్నాయో అధికారికంగా పేపర్‌లో రాసి ఇవ్వాలని అధికారులను ప్రజా ప్రతినిధులు అడిగారు. మిషన్ భగీరథలో పని చేస్తున్న అధికారులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యుత్ తీగలు కొన్ని గ్రామాలలో కిందకు వెలాడుతు ప్రమాదకరంగా మారయని, వాటిని ఎవరికి తగలకుండా ఎత్తులో పెట్టాలన్నారు. సర్వేరియర్‌లకు రైతుల గెట్లు, హద్దు రాళ్ల విషయంలో సమస్యలు తలెత్తితే సరైన సమయంలో రావడంలేదని అన్నారు. విద్యాధికారిపై మరోమారు జడ్పీటిసీలు అసహనం వ్యక్తం చేశారు. ఆయన ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్, జడ్పీటిసిలు కందాల దామోదర్‌రెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, దావుల వీర ప్రసాద్‌యాదవ్, నర్సయ్య, శైలజ, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇమ్రాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అధ్వర్యంలో హరితహారం




రామకృష్ణాపూర్, ఆగష్టు 26, (మనం న్యూస్): క్యాతనపల్లి మున్సిపాలిటీ అధ్వర్యంలో భాగంగా మున్సిపాలిటీ నర్సరీ ముందు ఉన్న తెలంగాణ క్రీడ ప్రాంగణంలో మొక్కలను నాటారు.అనంతరం కమీషనర్ వెంకట నారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణంలోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ జంగం కళ,వైస్ చైర్మన్ అర్రం విద్యా సాగర్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది,మెప్మా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితని కలిసిన ఎమ్మెల్యే చందర్



గోదావరిఖని, ఆగష్టు 26, (మనం న్యూస్): భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శుక్రవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయింపుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధులకు దుస్తులు పంపిణీ



కరీంనగర్, ఆగస్టు 26, (మనం న్యూస్): హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు చీరలు, దోవతులు పంపిణీ చేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ మదర్ తెరిసా 113 వ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు, మానవసేవయే మాధవసేవయే అని ప్రార్థించే పెదాల కంటే సహాయం చేసే చేతులే మిన్న అని ప్రపంచానికి చాటి చెప్పిన మానవతమూర్తి మదర్ తెరిసా జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు చాలా ఆనందాన్ని కలుగజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ధనపురి సాగర్ సభ్యులు కొండ కింది వేణుగోపాల్ శర్మ, జిల్లా రమణ, తిరుపతి, శ్రీనివాస్, మునిగోపాల్ వృద్ధులు పాల్గొన్నారు

## ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం



ఇల్లంతకుంట, ఆగస్టు 26, (మనం న్యూస్): తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు సొల్లు శాంత ఆధ్వర్యంలో ఆశావర్కర్లు శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శాంత మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఆశాలపై అదనపు పనిభారాన్ని మోపరాదని డిమాండ్ చేశారు. తక్షణమే జాబ్ చార్టును విడుదల చేయడంతో పాటు 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలలకు సంబంధించిన బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆశావర్కర్లందరికీ సాధారణ బీమా, ప్రమాద బీమా సౌకర్యం కల్పించి హెల్త్ కార్డులు అందించాలని, జిల్లాలో ఆశాలకు తొలగించిన అన్ని రకాల పెన్షన్లు పునరుద్ధరించడంతో పాటు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలన్నారు. తమడిమాండ్లకు వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం మండల ఉపాధ్యక్షురాలు కె.కస్తూరి, మండల కమిటీ నాయకులు లక్ష్మి, అరుణ, సుజాత, మల్లగళ్ళ ఏసుమణి , సంతోష, ఎల్లవ్వ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర

పరకాల, ఆగస్టు 26, మనం న్యూస్ : పరకాల లలిత కన్వేషన్ హాల్‌లో జరిగిన చెల్పూరు గ్రామ వాస్తవ్యులు అడ్డూరి రాం గోపాల్ రావు వసంత దంపతుల కుమారుడు అరుణ్ రావు మానస వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువువరులను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ఆశీర్వదించారు.

# నీలి విప్లవంతో దిగుమతి స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం

- తెలంగాణ సాధించుకున్నాక కులవృత్తులకు న్యాయం జరిగింది
- మంత్రి గంగుల కమలాకర్
- ఎల్ఎండిలో చేప పిల్లల విడుదల



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 26, (మనం న్యూస్): నీలి విప్లవంతో దిగుమతి స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం ఎల్ఎండి జలాశయంలోని గంగమ్మ దేవాలయం వద్ద మత్స్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సమైక్య పాలనలో కుల వృత్తులు ధ్వంసమయ్యాయన్నారు. కులవృత్తులను కాపాడేందుకు కెసిఆర్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంటు, యాదవులకు గొర్రెలు, ముదిరాజ్ లకు ఉచితంగా చేపల పంపిణీ, 5 లక్షల బీమా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నీలి విప్లవం తీసుకువచ్చి ముదిరాజ్‌ల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. 2014 నుండి 2023 వరకు కరీంనగర్ జిల్లాలోని చెరువులు, కుంటలు, జలాశయాల్లో 10 కోట్ల 45 లక్షల విలువ చేసే 12 కోట్ల 35 లక్షల చేప పిల్లలు విడుదల చేశామని, 9 సంవత్సరాల కాలంలో 29627.52 లక్షల విలువ చేసే 49 వేల 379 టన్నుల దిగుబడి వచ్చిందని మంత్రి వివరించారు. లోయర్ మానేరు జలాశయంలో ప్రతి సంవత్సరం 30 లక్షల చేప పిల్లలు విడుదల చేస్తామని, ఇప్పటి వరకు 3 కోట్ల 43 లక్షల రూపాయల విలువ చేసే కోటి 55 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేస్తే 4,676 లక్షల విలువ చేసే 7,793 టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. చేపల దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ చేరుకుందన్నారు. దురదృష్టవశాత్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు 5 లక్షల ప్రమాద భీమా, అంగవైకల్యం చెందిన వారికి 2 లక్షల రూపాయలు ఇస్తున్నామన్నారు. సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలతో తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు తగ్గి, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వలసలు పెరిగాయని గంగుల తెలిపారు. ఈ మత్స్య సంపదను సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి.గోపి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, జిల్లా మత్స్యశాఖ అధికారి దేవేందర్, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

- గోదావరిఖని వన్ టౌన్ సీఐ ప్రమోద్ రావు
- బాపూజీ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం





గోదావరిఖని, ఆగష్టు 26, (మనం న్యూస్): గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీ నగర్ లో శనివారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు.గోదావరిఖని వన్ టౌన్ సీఐలు ప్రమోద్ రావు,ప్రసాద్ రావులు తమ సిబ్బందితో కలిసి బాపూజీ నగర్ లో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి,ఇళ్లను సోదాలు చేశారు.వాహన పత్రాలు సరిగా లేని 60 మోటార్ సైకిల్లు,7 ఆటోలు, 6 ట్రాలీలను సీజ్ చేసి,జరిమానా విధించారు.ఈ సందర్భంగా సీఐ ప్రమోద్ రావు మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత భావం, సేన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం,ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం తెలుసుకోవడం, నేరాల నిర్మూలనకై కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఇల్లు అద్దెకొరకు వస్తే వారి పూర్తి వివరాలు అడిగి వారి వద్ద నుండి ఆధార్ కార్డ్ తీసుకోవాలని, ఏమైనా అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అం దుబాటులో, రక్షణగా ఉంటారని తెలిపారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని,ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చుని క మ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలియనటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను,లింకును ఓపెన్ చేయొద్దు అని, లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని,ఏదైనా గిఫ్ట్ లు వచ్చాయని అత్యాశకు పోయి వచ్చిన మెసేజ్లను ఓపెన్ చేయకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100కి కాల్ చేసి ఫిర్యాదు చెయ్యాలని తెలిపారు. ఎవరిదైనా మొబైల్ పోయిన, దొంగిలించబడిన సిఇఐఆర్ పోర్టల్ నందు తమ వివరా లను నమోదు చేసుకున్నచో వారికి మొబైల్ దొరికే అవకాశం ఉన్నందున సిఇఐఆర్ పోర్టల్‌ను వినియోగించుకోవాలని వివరించారు.మహిళలకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్నచో రామగుండం కమిషనరేట్ పరిధిలో గల షిటీం 6303923700 నెంబర్ కు ఫోన్ చేసినట్లయితే తక్షణ పరిష్కారం లభిస్తుందని సిఐ పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీఐ2, ప్రమోదరావు ప్రసాద్ రావు,ఎస్ఐలు స్వామి, సుగుణాకర్, సౌజన్య, శరణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు ఈ నెలలోనైనా ఏరియర్స్ చెల్లింపులు జరిగేనా..?

మంచిర్యాల, ఆగస్ట్ 26, (మనం న్యూస్): సింగరేణి కార్మికులకు రావలసిన 23 నెలల 11 వ వేతన ఒప్పందం బకాయిల కోసం కార్మికులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. ఆగస్టు నెల జీతంతో పాటు బకాయిలు చెల్లించాలని కోల్ ఇండియా ఆదేశించినా సింగరేణి యాజమాన్యం చెల్లింపుల మాటపై ఇప్పటి వరకు స్పందించక పోవడంతో అసలు ఈనెల జీతం తో వస్తాయా? రావా? అనే విషయమై కార్మికుల్లో ఆందోళన నెలకొంది. తెలంగాణా సింగరేణి కార్మికులు అంటే ఒక ప్రత్యేకత. తెలంగాణ ఉద్యమం లో వీరి పాత్ర మరువలేనిది. 1956 లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గా మారిన సింగరేణి తెలంగాణా రాష్టానికే కాదు దేశానికే వెన్నెముకగా ప్రజ్వరిల్లుతోంది. రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్న గొప్ప కంపెనీ సింగరేణి. ప్రతి ఏడాది అనుకున్న లక్ష్యాలు సాధించడం లో కార్మికుల కష్టం అంతా ఇంతా కాదు. ఇటీవల జాతీయ సంఘాలు అన్ని కలసి కోల్ ఇండియా పరిధిలో ఉన్న బొగ్గు గని కార్మికుల కోసం ప్రతి 5 ఏళ్లకు జరిగే వేతన సవరణ ఒప్పందం కుదుర్చుకున్నాయి. 1 జులై,2021 నుంచి 30 జూన్, 2026 వరకు ఈ 11వ వేతన ఒప్పందం అమల్లో ఉంటుంది. సింగరేణిలో పెరిగిన ఈ వేతన ఒప్పందాన్ని జూన్,2023 నుంచి అమలు పరచింది. ప్రతి కార్మికునికి జులై 2021 నుంచి మే,2023 వరకు పెరిగిన వేతన బకాయిలు యాజమాన్యం చెల్లించాలి. కోల్ ఇండియా పరిధిలో ఉన్న ప్రతి బొగ్గు సంస్థ ఆగస్టు,2023 జీతం తో పాటు 11 వ వేతన బకాయిలను కూడా చెల్లిచాలని సర్కులర్ జారీ చేసింది. కానీ సింగరేణి లో వీటి చెల్లింపుల విషయంలో ఇంతవరకు సర్కులర్ జారీ కాలేదు. వెంటనే సర్కులర్ జారీ చేసి వేతన బకాయిలను చెల్లించాలని కార్మికులు సింగరేణి యాజమాన్ని కోరుతున్నారు. పెరిగిన బేసిక్, ఇతర అలావెన్స్ లు, ప్రావిడెంట్ ఫండ్, ఇతర అన్ని కలిపి 3 నుంచి 8 లక్షల వరకు ఏరియర్స్ తమకు వస్తాయని కార్మికులు లెక్కలు వేసుకుంటున్నారు. చెల్లిపుల విషయంలో ముఖ్యమంత్రి, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లు త్వరగా నిర్ణయం తీసుకోవాలని కార్మికులు, కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

### సర్క్యులర్ వెంటనే జారీ చేయాలి

### మంద నర్సింగారావు, సిఐటియు. ప్రధాన కార్యదర్శి.

సింగరేణి యాజమాన్యం వెంటనే సర్కులర్ జారీ చేసి ఈ నెల వేతనం తో పాటు ఏరియర్స్ కూడా చెల్లించాలని నర్సింగరావు డిమాండ్ చేశారు. కోల్ ఇండియా ఇచ్చిన సర్కులర్ పై ఇంతవరకు స్పందన లేదన్నారు. సర్కులర్ ఇచ్చి దాదాపు 20 రోజులకు పైగా కావస్తున్నా 23 నెలల ఏరియర్స్ చెల్లింపుల విషయంలో ఎందుకు యాజమాన్యం తాత్సారం చేస్తుందో అర్ధం కావడం లేదన్నారు. వెంటనే సర్కులర్ జారీ చేసి ఈనెల వేతనాలతో పాటు ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ 11 వ వేతన ఒప్పందం కాలం లో రిటైర్డ్ అయినా వారికి కూడ త్వరగా చెల్లించేలా యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరారు.

# కోటి వృక్షార్చనలో పాల్గొన్న రసమయి



మానకొండూరు, ఆగస్టు 26, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి.రామకృష్ణారావుతో కలిసి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాడ్గుల రవీందర్ రెడ్డి, సర్పంచులు రాఘవ రెడ్డి, రొడ్డ పృథ్వీరాజ్, ఉప సర్పంచ్ నెల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ భవన నిర్మాణ అవకతవకలపై విచారణ చేపట్టాలి

- పాలకవర్గ సభ్యులు



శంకరపట్నం, ఆగస్టు 26, (మనం న్యూస్): తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం నిర్మాణం సందర్భంగా జరుగుతోన్న అవకతవకలపై విచారణ జరిపించాలని కోరుతూ సహకార సంఘ పాలకవర్గ సభ్యులు శనివారం జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ పలుసార్లు జరిగిన సమావేశాల్లో నూతన భవన నిర్మాణం విషయంలో లెక్కలు చూపించాలని కోరినప్పటికీ సహకార సంఘ చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారన్నారు. ఈ భవన నిర్మాణంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. భవన నిర్మాణం లెక్కలపై జిల్లా అధికారులు తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడికల్ ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షులు నరహరి వెంకట రమణారెడ్డి, పాలకవర్గ సభ్యులు పోలాడి హనుమంతరావు, దొంగల రాములు, కల్వకుంట్ల సత్యనారాయణ, జూల శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీను, తిరుపతి సమ్మయ్య, స్వరూప పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండాలి

- మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆగ సురేష్



మెట్ పల్లి, ఆగస్టు 26, (మనం న్యూస్): జర్నలిస్ట్ లకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలవాలని టీయూడబ్ల్యూజే (ఐ జే యు)ప్రింట్ మీడియా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆగ సురేష్ అన్నారు.కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నజీర్ ఖాజీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు టియుడబ్ల్యూ జే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడి యా ఆధ్వర్యంలో శనివారం ఆరు నెలల వరకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం వార్తల సేకరణలో శ్రమిస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని జర్నలిస్ట్ లకు ప్రభుత్వాలు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు జర్నలిస్ట్ లు తోడుగా ఉండాలనే ఉద్దేశంతో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సలీం ఫారుకి, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షులు మహ్మద్ అజీమ్, మాసుల ప్రవీణ్, కార్యదర్శులు తరి రాజశేఖర్, జోరిగే శ్రీనివాస్, సాజిత్ అలీ, ముబీన్, ముక్రం మిర్జా, అలీ, పింజారి శివ, కుర్ర రాజేందర్, పటాన్ ఫిరోజ్ ఖాన్, అనష్ లు ఉన్నారు.

## కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ జీవో జారీ

కాటారం, ఆగస్టు 26, మనం న్యూస్ : కాటారంను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ శుక్రవారం జీవో జారీ చేశారు. కాటారం, మహాదేవపూర్, మహా ముత్తారం, మల్హర్ రావు, పలిమెల ఐదు మండలాలను కలుపుకొని ప్రభుత్వం కాటారంను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసింది. కాటారం రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంతో ఆయా మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరిపాలన సౌలభ్యం సులభతరం విద్యావంతులు విశ్లేషిస్తున్నారు.

# స్వీప్ కార్యక్రమాలు ప్రణాళికబద్ధంగా చేపట్టాలి

- కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ఆగస్టు, 26(మనం ప్రతినిధి): స్వీప్ కార్యక్రమాలు ఓటు హక్కు విశిష్టతను తెలిపేలా ప్రణాళికా బద్దంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఓటుహక్కుపై అవగాహన పొందేందుకు , అధికంగా యువత ఓటు నమోదుకు చేపట్ట వలసిన స్వీప్ కార్యక్ర మాలపై ఎన్నికల విభాగపు అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ.... హైస్కూల్స్, జూనియర్ కళాశాలలను ప్రధానంగా తీసుకోవాలని, లిటరసీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలలో ఆసక్తి కనబరిచిన వారిని గుర్తించి ఆర్గనైజర్స్ గా నియమిం చుకోవాలన్నారు. విస్తృతంగాసమావేశాలు ఏర్పాటు చేసి డిబేట్ క్యాంప టిషన్స్, వ్యాస రచన వంటి పోటీలు నిర్వహించాలన్నారు. స్వీప్ కార్యక్ర మాలపై ఏర్పాటు చేసే సమావేశాలకు బ్రాండ్ అంబాసిడర్ లను ఆహ్వానిస్తున్నందున సుమారు వెయ్యి మంది పైగా హాజరు అయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వీడియో, ఫోటోలు తీయించి డాక్యుమెంటరీ చేయించి ప్రచారానికి వినియోగించాలన్నారు.ప్రధానంగా జాతీయ క్రీడా దినోత్సవం వంటి కార్యక్రమంలో పి.ఈ.టి. లు పాల్గొం టున్నందున జిల్లా యువజన, క్రీడల అధికారి సహకారంతో 18 సంవత్సరం లు దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండే విధంగా చర్య లు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్,5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తారని ఈ సందర్భంగా సభను వినియోగించుకొని స్వీప్ కార్యక లాపాల గురించి తెలియజేయాలన్నారు.సెప్టెంబర్ 23వ తేదీన జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో చెవిటి, మూగ దివ్యంగులతో వినూత్నంగా కార్యక్రమం చేపట్టి ఓటుహక్కు విశిష్టత తెలియజేస్తూ స్వీప్ కార్యకలాపాలను విస్తృత పరచాల న్నారు.ప్రతి విద్యా సంస్థకు ఒకరోజు కేటాయించి ఓటు హక్కు కొరకు ఫారం 6, 7, 8 లపై అవగాహన పరచాలన్నారు. నియోజకవర్గ స్థాయి లో అత్యధికంగా యువత పాల్గొనే విధంగా టి.ఎస్.ఎస్. కళాకారులతో కార్యక్రమాలను చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవి డ్, ఆర్డీఓ (ఈ.ఆర్.ఓ.)లు స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, తహసీల్దార్ (ఏ.ఈ.ఆర్.ఓ)లు పాల్గొన్నారు.



## ఇల్లందు కాంగ్రెస్ టికెట్‌కు వెంకట్ లాల్ దరఖాస్తు



గార్ల, ఆగస్టు 26(మనం న్యూస్): కాంగ్రెస్ ఇల్లందు టికెట్ కోసం గార్ల మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ ముల్కనూరు ఎంపిటీసి మాలోత్ వెంకట్ లాల్ దరఖాస్తు చేసుకున్నారు. తన దరఖాస్తును జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భారత్ చంద్రారెడ్డి, డాక్టర్ మురళి నాయక్, చీమల వెంకటేశ్వర్లతో కలిసి అందజేశారు. ఎమ్మెల్యే గా ఇప్పటివరకు ఒక్కసారి కూడా గార్ల మండలానికి ప్రాధాన్యత లేదని, ఒక్క ఎమ్మెల్యే కూడా ఈ ప్రాంతం నుండి లేకపోవడం వల్ల గార్ల బయ్యారం మండలాలలో అభివృద్ధికి కుంటుప డిందన్నారు. ఇప్పటి వరకు స్థానికేతర ఎమ్మెల్యేలు ఉండటం వలన బయ్యారం ఉక్కు పరిశ్రమ, సీతారామ ప్రాజెక్ట్ లను గార్ల హైలెవల్ బ్రిడ్జిలను పట్టించుకోలేదని ఆరోపించారు. నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజాసేవ చేస్తూ గతంలో ఎంపీపీగా ప్రస్తుతం ఎంపీటీసీగా సేవలందిస్తున్న తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం కల్పించాలని వెంకట్ లాల్ అధిష్టానాన్ని కోరారు. ప్రజలు సైతం ఈ సారి అసెంబ్లీ ఎన్నికలలో స్థానికులకు అవకాశం కల్పిస్తేనే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, జాతీయ స్త్రీ శక్తి అవార్డు గ్రహీత సంసత్ బేగం, పొలపల్లి భిక్షపతి, ఎద్దు రవి, బాపనపల్లి సురేందర్, నాసర్ల వీరభద్రం, గుగులోత్ హరి, పళ్ళ నర్సయ్య, గోసు నగేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## దళిత బంధు పథకం ఎంపిక కోసం సన్నాహక సమావేశం



కురవి, ఆగస్టు 26 (మనం న్యూస్) : కురవి మండలం కొత్తూరు సి గ్రామంలో దళిత బంధు పథకం ఎంపిక కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాల య్య, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, గుం డ్రాతి మడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుడిబోయిన రామ చంద్రయ్య, ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి,పార్టీ అధ్యక్షుడు ఉపేందర్, నాయకులు సత్యానారాయణ పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి



కేసముద్రం, ఆగస్టు 26 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా తాళ్ల పూసపల్లి గ్రామంలో సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి మొక్కలు నాటారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రజలు అందరూ పాల్గొని గ్రామంలోని పచ్చదనం కాపాడుకుని, చెట్లను పెంచి ప్రకృతిని కాపాడావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దర్గయ్య, ఫీల్ అసిస్టెంట్ గోడిసెల అనిల్, అంగన్వాడి టీచర్లు,వివోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాంత్రీకరణతో వ్యవసాయంలో లాభాలు

- వ్యవసాయ అధికారి బి వెంకన్న

కేసముద్రం, ఆగస్టు 26 (మనం న్యూస్): శనివారం రోజున మండల వ్యవసాయ అధికారి కేసముద్రం, బి వెంకన్న గారు డ్రోను స్ప్రేయర్ ద్వారా వరిలో పిచికారి చేస్తున్న రైతు శ్రీ లక్కాకుల సత్యనారాయణ కేసముద్రం గ్రామ శివారులోని పంట క్షేత్రమును సందర్శించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగిన నేపథ్యంలో రైతులు పురాతన పద్ధతులను కాకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోను ద్వారా పిచికారి చేసినట్లయితే సమయం ఆదాముతుందని అదేవిధంగా రైతుకు పిచికారి చేసే శ్రమ తగ్గుతుందని, పిచికారికి వాడే నీటి వినియోగం మరియు శ్రమ తగ్గుతుందని వారు వివరించారు డోను ద్వారా 10 నిమిషాలలో ఒక ఎకరంకు పిచికారి చేయవచ్చని అదేవిధంగా 9 లీటర్ల మందు ద్రావణం 1ఎకరానికి సరిపోతుందని వారు వివరించారు, డ్రోన్ ద్వారా పిచికారి చేసినప్పుడు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు వివరించారు. డ్రోన్ అనే పిచికారి పరికరము బ్యాటరీ ద్వారా పనిచేస్తుందని అదేవిధంగా చార్జింగ్ చేయడానికి బ్యాటరీ కి విద్యుత్ అందుబాటులో ఉంటే ఒక రోజులో 15 నుంచి 20 ఎకరాల వరకు పిచికారి చేయవచ్చని,వారు వివరించారు అనంతరం కేసముద్రం గ్రామానికి చెందిన కమటం శ్రీరంగం సాగుచేసిన నాటు వేయకుండా, నేరుగా వరి విత్తనం వెదజల్లి పంట సాగుచేసిన వరి పంట క్షేత్రాన్ని సందర్శించినారు. అదేవిధంగా నేరుగా వెదజల్లిన పొలంలో రైతు కలుపు తీయడం కోసం ఏర్పాటు చేసిన గొర్రు ద్వారా పొలంలో సాధారణ పద్ధతి ద్వారా సాలు ఇరువాలు తిప్పించడం జరిగింది దానిద్వారా కలిగే ప్రయోజనాల గురించి రైతుకు వివరించడం జరిగింది. అదేవిధంగా నేరుగా వెదజల్లిన వరి పొలంలో, పిచికారి చేయవలసిన కలుపు మందుల గురించి రైతుకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది,నేరుగా విత్తనాన్ని వెలగడం వలన రైతులు నారు పోసే సమయం ఆదా మరియు కూలీల ద్వారా నాటు వేసే సమయాన్ని, అదనపు ఖర్చును,ఆదా చేసుకోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంట సాగు చేసిన రైతులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు, మార్పులు, చేర్పులకు ప్రత్యేక క్యాంపులు



మహబూబాబాద్, ఆగస్టు.26 (మనం ప్రతినిధి): కొత్తగా ఓటరు నమోదు ,ఓటరు జాబితాలో మార్పు లు ,చేర్పులు,ఓటరు జాబితాను సరి చూసుకోవడం వంటివి చేపట్టేందుకు ఆగస్టు 27 ,సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలుగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.శశాం క నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు,ముఖ్యంగా ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ,అదేవిధంగా ఎవరైనా చిరునామా మార్పు, పేర్లలో తప్పు ఉన్నట్లయితే సరి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ రోజుల్లో ఆయా పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు వారి పోలింగ్ కేంద్రాలలోనే ఉంటూ ఎవరైనా 18 సంవత్స రాలు నిండిన వారు కొత్త ఓటరు గా నమోదు చేసుకునేటట్లయితే వారికి ఫారం -6 ఇవ్వడం, అదేవిధంగా చిరునామా మార్పు, చనిపోయిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల పేర్ల తొలగింపు వంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బి ఎల్ ఓ లు ఓటరు జాబితాను సిద్ధంగా ఉంచుకొని వారి పోలింగ్ కేంద్రంలో అన్ని ఫారాలతో సిద్ధంగా ఉంటారని, ఓటర్లు ఓటర్ జాబితాలో వారి పేర్లు ఉన్నది లేనిది చూసుకోవాలని ,అలాగే పేర్లలో తప్పులు ఉన్నట్లైతే ,ఇంకేమైనా పొరపాట్లు ఉంటే సరి చేసుకోవడానికి ఇది మంచి అవకాశం అని ఆయన తెలిపారు. చనిపోయిన ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించేందుకు బిఎల్ఓ లు తప్పనిసరిగా మరణ ధ్రువీకరణ పత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, ఇందుకుగాను మున్సిపల్ కమిషనర్లు ,పంచాయతీ కార్యదర్శులు మరణ ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని చెప్పారు. ఓటరు జాబితాలో మార్పు చేర్పులను చేపట్టడం నిరంతరం జరిగే ప్రక్రియ అయినప్పటికీ, ఈ ప్రత్యేక ప్రచార రోజులలో అన్ని రకాల ఫామ్స్ ను తీసుకొవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో తప్పొప్పులను సరిచేసుకునేందుకు మంచి అవకాశం అని ,18 సంవత్సరాలు నిండిన ప్పటికి ఇంకా ఓటరుగా నమోదు చేసుకొనని వారు ఓటరు గా నమోదు చేసుకోవాలని, అదేవిధంగా మార్పులు,చేర్పులను చేసుకునేందుకు ఇది ఒక చక్కటి అవకాశం అని, ఏఈఆర్వోలు, బిఎల్వోలు, సూపర్వైజర్లు ఇదే పనిపై ఉంటారని స్వచ్ఛమైన ఓటరు జాబితానే లక్ష్యంగా వారు పనిచేస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల జాబితా ప్రదర్శన : కలెక్టర్

మహబూబాబాద్, ఆగస్టు 26(మనం ప్రతినిధి): ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శింప చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు.శనివారం ఐడివో సిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఓటర్ల జాబితా సవరింపులపై హైదరాబాదు నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ప్రత్యేక క్యాంపులు నిర్వహణ చేపటామన్నారు ఆగస్టు 26, 27 తేదీలలో సెప్టెంబర్ 2, 3 తేదీలలో జిల్లాలోని రెండు నియోజకవర్గాలైన మహబూబాబాద్ డోర్నకల్ లలోని పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓ లతో ఉదయం 10 గంటల నుండి ఓటర్ జాబితా సవరణలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.అదేవిధంగా 18 నుండి 19 సంవత్సరంల యువత ఓటు హక్కు నమోదు పెంచేం దుకు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.అదేవిధంగా పోలింగ్ కేంద్రం పరిధి లో సుమారు 835 ఓట్లకు సంబంధించి 250 ఇంటింటి సర్వే చేపడు తున్నామన్నారు.80 సంవత్సరములు పైబడిన వారిని కూడా గుర్తిస్తు న్నామని ఓటర్ల జాబితాలో ఎక్కువగా చేర్పులకే ప్రాధాన్యత ఇస్తూ సవరణలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మృతుల ఓటర్ల తొలగింపులకు తగిన ఆధారాలు రిజిస్టర్లలో నమోదు మరణ ధ్రువీకరణ పత్రాలు వంటివి పరిశీలన చేపట్టి తుది చర్యలు తీసుకుంటున్నామన్నారు.బిఎల్ఓ లకు ఓటర్ల జాబితాపై పూర్తి అవగాహన కొరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ డేవిడ్, స్వీప్ నోడల్ సన్యాసయ్య, మహబూబాబాద్ ,డోర్నకల్ ఆర్ డి వో లు అలివేలు నరసింహారావు తాసిల్దార్లు ఎన్నికల సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# దశాబ్ది వనంలో మొక్కలు నాటిన పాలకవర్గం





- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి

తొర్రూర్, ఆగస్టు 26 (మనం న్యూస్): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఐదో వార్డ్ దుబ్బ తండ యందు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో శనివారం నాడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే కాకుండా భావితరాలకు భూగోళాన్ని పరిరక్షించడం పర్యావరణపరంగా సుస్థిర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పెరుగుతున్న జనాభాతో అవసరాలు పెరిగి అడవులు కనుమరుగవుతున్నాయన్నారు. దానితో వాతావరణంలో మార్పులు వచ్చి వర్షపాతం తగ్గిపోతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తెలంగాణకు హరిత హారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు తెలంగాణకు అటవీ విస్తీర్ణం 24 శాతం నుంచి 33 శాతానికి పెంచే లక్ష్యంతో దశాబ్ది వనాలకు శ్రీకారం చుట్టిందని ప్రజలను రైతులను భాగస్వాములను చేసి ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు నడుపుతుంది అన్నారు చైనా బ్రెజిల్ తర్వాత పచ్చదనాన్ని పెంచడంలో అతిపెద్ద మానవ ప్రయత్నంగా ఖ్యాతికి ఎక్కిందన్నారు వీటితో సమతుల్యం కాపాడడంతో పాటు జీవనోపాధి కల్పన మంచి వర్షపాతం నమోదు అవుతుందని అన్నారు. మున్సిపల్ అఉ రంజిత్. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీని వాసరావు, మేనేజర్ కట్టాస్వామి, కాలేజీ ప్రిన్సిపల్ బానోత్ రెడ్డి ,కౌన్సి లర్లు సునీత జై సింగ్, గుగులోత్ శంకర్, కర్నే నాగ జ్యోతి నాగరాజు, దొంగరి రేవతి శంకర్, బిజ్జాల అనిల్ మాధవి, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు, మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటి వృక్షార్చనలో మొక్కలు నాటిన జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్

తొర్రూర్, ఆగస్టు 26( మనం న్యూస్): హరితహారం లో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమం అద్భుతమైనదని జెడ్పీటీసీ శ్రీనివాస్ అన్నారు.హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందని, సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నాయని అన్నారు. తెలంగాణకు ముందు చుక్క నీరు లేని పరిస్థితుల నుంచి నీరు ఇక చాలు అనే దాకా వచ్చిందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సింగారపు కుమార్, సర్పంచ్ వల్లపు శోభ, ఎంపిఇఓ గౌస్, ఉపాధి హామీ పథకం ఏపిఓ పార్థ సారధి, ఈజీఎస్ సిబ్బంది, వార్డు సభ్యులు శివరాత్రి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే

- కర్ణాటక ఎమ్మెల్యే మహేష్ తెంగినకై



ఎద్దవంగర, ఆగస్టు 26(మనం న్యూస్ ): తెలంగాణ రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీయే అధికారం చేపట్టబోతుందని కర్ణాటక రాష్ట్ర హుబ్లీ సెంట్రల్ శాసనసభ్యుడు మహేష్ తెంగినకై, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, అన్నారు. శనివారం పెద్దవంగర మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంనందు ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైన కర్ణాటక ఎమ్మెల్యే తెంగినకై, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం ఎంతో ఉందన్నారు. కేంద్ర నిధులు వాడుకుంటున్నారు కానీ కేంద్రం పేరు చెప్పకుండా తెలంగాణ నిధులు అని చెప్పుకోవడానికి ఈ ప్రభుత్వానికి కొంచమైనా బుద్ధి ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం పీఎం కిసాన్ పథకం కింద ఒక రైతుకు 6 వేల రూపాయలు అందిస్తున్న ఘనత బీజేపీదేనన్నారు. మంత్రి దయాకర్ రావుకు ప్రతి పథకంలోనూ కమీష న్ కావాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఈసారి దయాకర్ రావు కు ఓటమి తప్పదని , బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు సాయిని ఝాన్సీరవి, శ్రీమాన్,తలారి సోమయ్య, జలగం ఆనంద్, ఉడుత శ్యామ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదును పక్కాగా చేపట్టాలి

- సమగ్ర వివరాలు నమోదు చేయాలి : కలెక్టర్



మహబూబాబాద్, ఆగస్టు 26(మనం ప్రతినిధి): ఓటర్ల నమోదు ప్రక్రియను పక్కాగా చేపట్టేందుకు గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ మండలం సంద్రాల గూడెం గ్రామంలోని పోలింగ్ కేంద్రం లో ఏర్పాటుచేసిన ఓటర్ల నమోదు కేంద్రాన్ని సందర్శించి కలెక్టర్ నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని దరఖాస్తులను పరిశీలిస్తూ నమోదుపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఓటు నమోదు చేయాలన్నారు. ఓటర్ నమోదు తీరును రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరంలో నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోనడం లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా మృతుల ఓట్ల తొలగింపు పై సమగ్ర పరిశీలన చేపట్టాలని ధ్రువీకరణ పత్రం ఒక్కటే ప్రాతిపదిక కాదన్నారు ఓటు హక్కు పొందే విధంగా ఇంటింటికి పరిశీలన చేయాలన్నారు ప్రతి ఒక్కరి వివరాలు తెలుసుకోవాలని అత్యధిక ఓటర్ నమోదుకు కృషి చేయాలి అన్నారు .అదేవిధంగా కుటుంబాలలోని వారందరూ ప్రస్తుతం ఉన్నారా వారం దరికీ ఓటు హక్కు ఉన్నదా ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లయితే అక్కడ ఓటు హక్కు పొందారా వివరాలు సేకరించాలన్నారు .ఓటు హక్కు పొందకపోతే తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని అవగాహన పరుస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ సన్యాసయ్య తాసిల్దార్ ఇమ్మనియెల్ తదితరులు ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎస్ఐ ఉక్కుపాదం

- బుద్దారంలో 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



గార్ల, ఆగస్టు 26( మనం న్యూస్): గార్ల మండలంలో గుడుంబా స్థావరాలపై గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న ఉక్కు పాదం మోపుతున్నారు. శనివారం నాడు గార్ల మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో దాడి చేసి అక్రమంగా గుడుంబా తయారిచేస్తున్న భూక్య భద్రిని పట్టుకున్నారు. ఆమె వద్ద నుండి 9 లీటర్ల గుడుంబా 300 లీటర్ల బెల్లం పానకాన్ని పట్టకొని ధ్వంసం చేసి భద్రి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ వెంట కానిస్టేబుల్ లు మంగిలాల్ , శ్రీనివాస్, హోంమ్ గార్డులు కిషన్, భద్రు పాల్గొన్నారు.

# హరితహారంలో అవార్డు తీసుకునేందుకు సమిష్టి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా
- ఇల్లందులో హరితహారం

ఇల్లందు, ఆగస్టు 26, (మనం న్యూస్): ఇల్లందు పురపాలక సంఘం గతంలో హరితహారం విభాగంలో రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకుందని, మరో మారు అందుకునేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి చేయాలని కలెక్టర్ ప్రియాంక అలా పేర్కొన్నారు. ఇల్లందు పట్టనంలో శనివారం మున్సిపల్ చైర్మన్, కమిషనర్ ఆధ్వర్యంలో తెలంగాణకు హరితహారంలో భాగంగా శనివారం ఒక్కరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ తెలంగాణకు హరితహారం లో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ , మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి, ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, డీఎఫ్ఓ, సీఐ కరుణాకర్, ఎమ్మార్వో రవికుమార్, మేనేజర్ అంకు షావలి, 24 వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ డిఈ నవీన్, పంచాయతీరాజ్ డి ఈ రామకృష్ణ, భారత రాష్ట్ర సమితి పట్టణ కమిటీ నాయకులు, మున్సిపల్ అధికారులు మెప్మా సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# నా ప్రయాణం పూర్తయింది



- మీ హృదయాల్లో మంచి మార్కులు వేసే ఉంటారని అనుకుంటున్నా
- ప్రతి ఒక్కరూ కెసిఆర్ నిర్ణయంకు అనుగుణంగా పనిచేయాలి
- మెగా హరితహారంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



కారేపల్లి, ఆగస్టు 26, (మనం న్యూస్): పోలీస్‌గా కారేపల్లిలోనే పదవి విరమణ చేశానని, ఎమ్మెల్యేగా సైతం ప్రజాసేవలో నా ప్రయాణం పూర్తయిందని వైరా శాసనసభ్యులు నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం కారేపల్లిలోని ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వైరా అసెంబ్లీ సీటు కేటాయింపు జరిగిన తర్వాత మొట్టమొదటిసారి మండలానికి వచ్చిన ఎమ్మెల్యే రాములు నాయక్ పార్టీ శ్రేణులు డప్పులతో ఘన స్వాగతం పలికారు. ప్రధాన రహదారి నుండి పాఠశాల వరకు విద్యార్థులు ఇరువైపులా పూలు చల్లుతూ చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఇక్కడ నాటిన ప్రతి మొక్క బతికే విధంగా చర్యలు తీసుకోవాలని అప్పుడే పాఠశాలకు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు పెద్ద బోయిన ఉమాశంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కారేపల్లి లోనే ఎస్ఐగా పదవి విరమణ చేసి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికలలో నిలబడిన నాకు కారేపల్లి మండలం అక్కున చేర్చుకొని అసెంబ్లీలో అడుగుపెట్టడంలో కీలకపాత్ర పోషించిందని అన్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని అనేక సందర్భాల్లో కొంతమంది పైన ఆగ్రహం వ్యక్తం చేసిన అది ప్రేమతో కూడిన ఆగ్రహమేనన్నారు. నేను చేసిన సేవకు మీ హృదయాల్లో మంచి మార్కులు వేసే ఉంటారని అనుకుంటున్నాను అని, ఏ విధమైన పొరపాటు జరిగిన మన్నించాలని కోరారు. రాబోయే నాలుగు నెలల వ్యవధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి కంకణబద్ధులై ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. కలిసిమెలిసి పనిచేసి మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ను తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని సాధింపు చర్యలకు ఎవరు పాల్పడవద్దని కోరారు. ఇంతకు ముందు పార్టీ కార్యాలయంలో మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 26, (మనంప్రతినిధి) : ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం టేకులపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రం 158, 159, 160 మరియు 161లలో జరుగుతున్న ప్రత్యేక క్యాంపులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా నంబర్లు వేయించాలని చెప్పారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 26వ తేదీ శని, 27వ తేదీ ఆదివారాల్లో జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితాను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తన ఓటును పరిశీలన చేసుకోవాలని చెప్పారు. జాబితా పరిశీలన తదుపరి ఏమైనా తప్పులుంటే నిర్ణిత ఫారాలల్లో సవరణలు, మార్పులు, చేర్పులకు దరఖాస్తులు చేసుకునే విధంగా ఓటర్లుకు అవగాహన కల్పించాలని బూతు స్థాయి అధికారులను ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. చనిపోయిన ఓటరు వివరాలు సేకరించి విచారణ తదుపరి నోటీసులు జారీ చేసిన తదుపరి మాత్రమే తొలగించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఓటరు నమోదుకు క్షేత్రస్థాయిలో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం టేకులపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలో జరుగుతున్న మన ఊరు – మన బడి పనులను తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రంగా ఉందని పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతి అధికారులను ఆదేశించారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో ముకాముఖీ అయిన కలెక్టర్ మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని, విద్యా బోధన గురించి విదాతది తరులు ర్థులను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు మన బడి పథకంలో బాగంగా ఈ పాఠశాలకు డైనింగ్ హాలు మంజూరు చేశామని త్వరలో డైనింగ్ హాలు నిర్మాణం పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరబాబు, తహసీల్దార్ కృష్ణ వేణి పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి

- కలెక్టర్ గౌతమ్



ఖమ్మం, ఆగస్టు 26, (ఖమ్మం బ్యూరో): భావితరాలకు ఆహ్లాదకరమైన జీవన విధానం అందించే దిశగా మనమంతా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు, ముదిగొండ మండలం వెంకటాపురం, ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల అర్బన్ పార్క్, కైకొండాయిగూడెం ఇండస్ట్రియల్ కాలనీల్లో కలెక్టర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలలో భాగంగా ప్రభుత్వం ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటేందుకు వృక్షార్చన కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో 5.60 లక్షల మొక్కలు నాటుతున్నామని అన్నారు. మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ చాలా ముఖ్యమని,మొక్కల సంరక్షణ బాధ్యతను అధికారులతో స్థానికులు కూడా తీసుకోవాలన్నారు. మన భవిష్యత్తు తరాలు జీవనం కొనసాగించేందుకు అభివృద్ధి సంపదతో పాటు మంచి వాతావరణం, కలుషిత రహిత పర్యావరణం అందించడం చాలా ముఖ్యమని , చెట్ల ద్వారా ప్రాణవాయువు లభిస్తుందని, నేడు పెద్దఎత్తున మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తే భవిష్యత్తులో చెట్లుగా ఎదిగి పర్యావరణ సమతుల్యతకు దోహదం చేస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యత రక్షించడానికి పచ్చదనం పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమం చేపట్టి పెద్దఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణ చేస్తుందని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలు, సంపద వనాల క్రింద పలు కార్యక్రమాలు అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమే కాదని, ఇది ప్రజలు, మనందరి కార్యక్రమమని ఆయన అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మంచి జీవన ప్రమాణాలు అందించే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీఓ విద్యాచందన, ఏడి మైన్స్ సంజయ్, ఎల్డిఎం శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, ఎంపిపిలు బెల్లం ఉమ, సామినేని ప్రసాద్, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, ఎంపిడివోలు రవీందర్ రెడ్డి, అశోక్ కుమార్, తహశీల్దార్లు రామకృష్ణ, రామారావు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకూ కాంగ్రెస్

- ప్రచారంలో జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య



ఇల్లందు, ఆగస్టు 26. (మనం న్యూస్): ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య శనివారం గడప గడపకూ పర్యటించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పట్టణ అధ్యక్షుడు దొడ్డాడానియేలు, పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్, ఎస్టీ సెల్ నాగరాజు,ఐ.ఎన్.టి.యూ.సీ మహబూబ్, సీనియర్ నాయకులు జీ.వీ భద్రం,ఈశ్వర్ గౌడ్, గొడుగు వేణు, గందె సదానందం, భోగి నంద కిషోర్,నెల్లూరిసైదులు, వెంకటనారాయణ, ఇమామ్, మహిళా నాయకురాళ్ళు నిర్మల, పద్మ, పత్తి స్వప్న, స్వరూప, చుంచమ్మ, శారదా, సరస్వతి, స్వాతి, చుక్కమ్మ, పద్మ, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్ రావు, ఫిరోజ్, సందీప్, రమేష్, కుక్కల వెంకటేశ్వర్లు, మండల రాము, తాటి బిక్షం, కాకాటి భార్గవ్, ఆముదాల ప్రసాద్, గుగ్లోత్ నాగార్జున,రావూరి సతీష్, ప్రసన్న కుమార్ యాదవ్, శివరాత్రిఎల్లయ్య, బియ్యన్నిసుధాకర్, పత్తిరంజిత్, పాయంఆంజనేయులు, కౌశిక్, కమల్, బల్లెం సాల్మన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోలో బూర్గంపహాడ్ మండల వాసి



బూర్గంపహాడ్, ఆగస్టు 26 (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామానికి చెందిన డి రాము అనే యువకుడు ఇస్రోలో సైంటిస్ట్‌గా ఉద్యోగం సాధించాడు. ఇటీవల చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో అందులో పని చేస్తున్న ప్రతి ఒక్కరిని దేశ ప్రజలు అభినందించారు. ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారతదేశంలో దేశ పౌరుడిగా సారపాక గ్రామానికి చెందిన యువకుడు ఉండటం గర్వకారణమని స్థానికులు పేర్కొన్నారు.రాము తండ్రి రాజు విద్యుత్ శాఖలో సీనియర్ లైన్మెన్‌గా భద్రాచలం సీనియర్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. చంద్రయాన్3 విజయంలో రాము ఉండడాన్ని ఈ ప్రాంత వాసులు ఎంతో గర్వ పడుతున్నారు. డి రాము 10వ తరగతి వరకు ప్రగతి స్కూల్లో, ఇంటర్మీడియట్ నారాయణ కాలేజీ విజయవాడలో, బీటెక్ భరత్ ఇంజనీరింగ్ కాలేజీ హైదరాబాద్, మల్లారెడ్డి విద్యా సంస్థలలో పిహెచ్డి చేసి ఇస్రోలో సైంటిస్ట్‌గా ఉద్యోగం సంపాదించారు.

## బత్తులపల్లిలో జడ్పీ నిధులతో డ్రైనేజీ నిర్మాణం



కల్లూరు, ఆగస్టు 26, (మనం న్యూస్): మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామపంచాయతీ నందు జడ్పిటిసి సహకారంతో జడ్పీ నిధులతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ శీలం సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొర్ర కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ చొరవతో బత్తులపల్లి లోని 2 లక్షల 50 వేలు రూపాయలతో 80 మీటర్ల పొడవు గల డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఎప్పుడూ బురదమయంగా ఉండే డ్రైనేజీ కష్టాలు తీరుతున్నట్లు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేయించినందుకు జడ్పిటిసికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్ర కృష్ణ, తల్లపురెడ్డి అన్విరెడ్డి, కొర్ర రామయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం ప్రభుత్వ పాఠశాలలో కోటి వృక్షార్చన



కల్లూరు, ఆగస్టు 26, (మనం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి వృక్షార్చన చేపట్టి భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆదేశిస్తూ ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో ప్రతి గ్రామపంచాయతీ నందు మొక్కలు నాటే కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ క్రమంలో గోకవరం పంచాయతీ నందు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు అమర్లపూడి చక్రవర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అమర్లపూడి చక్రవర్తి మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను పిల్లలకు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో వాతావరణ సమతుల్యానికి మొక్కలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎండాకాలంలో ఎండ తీవ్రతను తగ్గించటంలో, వాతావరణంలో గాలి కాలుష్యాన్ని నివారించడంలో సహాయపడతాయని, ప్రకృతికి స్వచ్ఛమైన గాలిని, నీడను అందిస్తాయని తెలిపారు. సకాలంలో వర్షాలు కురవడానికి, వరద కోతను తగ్గించడానికి చెట్లు ఎంతో ప్రాముఖ్యమైనవని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఆర్ సామేలు, శంకర్, రాము, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకుపచ్చ తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- మొక్కలు నాటిన ఎంపీపీ రేగా కాళిక



కరకగూడెం, ఆగస్టు 26, (మనం న్యూస్):తెలంగాణ ఏర్పడిన తర్వాత హరితహారం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ కోట్లాది మొక్కలను నాటిస్తున్నారని కరకగూడెం మండల ఎంపీపీ రేగా కాళిక తెలిపారు.శనివారం కరకగూడెం మండలంలోని ఒక్కరోజు కోటి మొక్కలు నాటే హరితహారం కార్యక్రమాల్లో భాగంగా పలు చోట్ల అటవీ అధికారులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. హరితహారంలో భాగంగా కేటాయించిన మొక్కలను నాటించడమే కాక సంరక్షించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు.హరితహారానికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అప్పుడప్పుడు కోటి వృక్షోత్సవం, కోటి వృక్షార్చన, ఒక్కరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నరని, హరితహారం కార్యక్రమాల్లో పచ్చదాన్ని చేయడంలో అటవీ అధికారుల పాత్ర గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కొమరం విశ్వనాథం,ఊకే రామనాథం, ఉప సర్పంచు రావుల రవి, ఫారెస్టు అధికారి శ్రీనివాసు, ఈజీఎస్ ఎపిఓశ్రీను, బీఆర్ఎస్ మండల నాయకులు రేగా సత్యనారాయణ,గుడ్ల రంజిత్ కుమార్, కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలి

- ఓటు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు 26, (మనం బ్యూరో) : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశా రు. సెక్టార్ అధికారి కేంద్రాన్ని సందర్శించింది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఆధార్ ట్యాగింగ్ ప్రక్రియ ఎంతవరకు జరి గింది, నమోదు, మార్పులు చేర్పులుకు సంబంధించి ఎన్ని ఫారాలు వచ్చింది, 18–19 సంవత్సరాల వయస్సు వారు ఎంతమంది ఉన్నది, ఎలక్టోరల్‌లో ఎంతమంది ఉన్నది, వేరే గ్రామాల ఓటర్లు ఎవరైనా నమోదై ఉన్నారా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన వారందరూ, 1అక్టోబర్, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే పౌరులకు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళా శాలలో, వివిధ వృత్తి నైపుణ్య విద్యార్థులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రధానోపాధ్యాయుల సహకారంతో చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేలా చూడాలని, డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను ఆగస్టు 21న విడుదల చేశామని, ఆగస్టు 26, ఆగస్టు 27, సెప్టెంబర్ 2, సెప్టెంబర్ 3 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం శిబిరాన్ని ఏర్పాటు చేసి నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓట రు జాబితాలో మరణించిన వ్యక్తుల వివరాలు ఉంటే వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 19 లోపు తెలియజేయాలని, అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ కోసం దరఖాస్తు చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బిఎల్ఓలు ఎం. షాలిని, కె. కవిత తదితరులు ఉన్నారు.

## ఏన్కూరులో కోటి మొక్కల కార్యక్రమం

- హాజరైన ఏపిడి శ్రీదేవి

ఏన్కూరు, ఆగస్టు 26, (మనం న్యూస్): స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి, కోటి మొక్కలు నాటాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక సిఎల్ఆర్సి భవన ఆవరణంలో మండల ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, జడ్పిటిసి బాదావత్ బుజ్జి కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏపీడి శ్రీదేవి హాజరై, హరితహారం కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మేడ ధర్మారావు, ఏపీవో సిహెచ్. సూరయ్య, సీనియర్ అసిస్టెంట్ రమేష్, సీసీలు వెంకట్, ఉమ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్ అసిస్టెంట్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటరు జాబితాలో పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదు

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 26, (మనం న్యూస్): తుది ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. ముఖ్యంగా డబుల్ ఎంట్రీ, బోగస్ పేర్లు లేకుండా జాబితాను బిఎల్ఓ మొదలుకుని ఈఆర్ఓ స్థాయి వరకు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎన్నికల సన్నద్ధతలో భాగంగా శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఓటరు జాబితా పక్కాగా, పూర్తి పారదర్శకంగా రూపొందేలా అన్ని స్థాయిలలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. జాబితాలో రెండేసి పేర్లు కలిగిన ఉన్నవారిని గుర్తించినట్లయితే, అలాంటివారికి నోటీసులు జారీ చేయాలని అన్నారు. పక్షం రోజుల వరకు వివరణతో కూడిన సమాధానం రాకపోతే, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని ఇంటికి పంపించి విచారణ జరిపించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డూప్లికేట్, అనుమానాస్పద పేర్లు జాబితాలో ఉండకూడదని, ఇలాంటి వాటి వల్ల ఎన్నికల సందర్భంగా గందరగోళ పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉంటుందన్నారు. ఇంకనూ అర్హులైన వారు మిగిలివుంటే ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సి.ఈ.ఓ సూచించారు. పేర్ల నమోదు, మార్పులు-చేర్పుల కోసం పోలింగ్ బూత్ ల వారీగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన యువత తప్పనిసరిగా ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ఈ మేరకు కళాశాలలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అర్హులైన వారందరిచే నిర్ణీత ఫారం-6 దరఖాస్తు చేయించాలని అన్నారు. జనాభా లెక్కల వివరాలకు అనుగుణంగా పద్దెనిమిదేళ్లు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు సెప్టెంబర్ 19 లోపు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టాలని సి.ఈ.ఓ సూచించారు. మృతి చెందిన ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించే సమయంలో నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, క్షేత్ర స్థాయిలో పర్యటించి మరణ ధ్రువీకరణ పత్రం వంటి ఆధారాలను సేకరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల, సహాయ ఎన్నికల అధికారులు కూడా స్వయంగా క్షేత్ర స్థాయిలో పోలింగ్ స్టేషన్లను సందర్శించి సదుపాయాలను పరిశీలించాలని, ఏవైనా లోటుపాట్లను గమనిస్తే వాటిని అధిగమించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటదివెంట ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు చొరవ చూపాలని, తమకు గుర్తింపు కార్డు అందాలేదంటూ ఏ ఒక్కరి నుండి సైతం ఫిర్యాదు రాకూడదని సూచించారు. పోస్టల్ శాఖ ద్వారా పంపిస్తున్న ఓటరు ఐ.డీ లు సకాలంలో, సంబంధిత ఓటర్లకు చేరుతున్నాయా? లేదా? అన్నది పర్యవేక్షణ జరపాలన్నారు. కాగా, ఏదైనా పోలింగ్ కేంద్రం పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్యలో రెండు శాతానికి మించి పేర్లు తొలగింపు జరిగితే, ఈ.ఆర్.ఓలు తామే జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు ముందే జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, నూటికినూరు శాతం జాబితా పక్కాగా ఉండాలని సి.ఈ.ఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు పి.యాదిరెడ్డి, చిత్రామిశ్రా, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్ డీసీఓ సింహాచలం, ఈ.ఆర్.ఓలు, సహాయ ఈ.ఆర్.ఓలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్ పాల్గొన్నారు.

## ప్రజా గర్జన సభకు వాహనాల ర్యాలీ

- జెండా ఊపి ప్రారంభించిన మానాల మోహన్ రెడ్డి



నిజామాబాద్, ఆగస్టు 26, (మనం న్యూస్): రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా నుంచి భారీగా వాహనాలు చేవెళ్ల దళిత గిరిజన ప్రజా గర్జన సభకు పటాన్ చెరువు నుండి వెళ్తున్నా వాహనాలను నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు నియోజకవర్గ ఇంఛార్జి శ్రీనివాస్ గౌడ్, నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు,నిజామాబాద్ ఎన్ ఎ స్ యు ఐ అద్యక్షులు వేణు రాజ్, అశ్రఫ్,పటాన్ చెరువు నియోజకవర్గ పరిధి మున్సిపల్ నాయకులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ మధు శేఖర్‌ను సన్మానించడం మా అదృష్టం

- ఏ ఎం ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షుడు అంగారి ప్రదీప్ కుమార్



ఆర్మూర్, ఆగస్టు 26, (మనం న్యూస్): ఛైర్మన్ గా నియమితులైన డాక్టర్ మధు శేఖర్‌కు సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని ఏ ఎం ఏ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంగారి ప్రదీప్ కుమార్ అన్నారు. శనివారం ఆర్మూర్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్మన్ డాక్టర్ మధు శేఖర్ ని ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూడాక్టర్ మధుశేఖర్ అంటరాని గుడిసె నుండి అఖిల భారత స్థాయి లో గొప్ప పేరును సంపాదించుకున్న సర్జన్ అని ఆర్మూర్ డివిజన్ లో చేయూత స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఉచితంగా పేదప్రజాలకు సర్జరీలు, మందులు అందించి ఆరోగ్యదాతగా నిలిచారన్నారు,చదువుల్లో మంచి ప్రతిభ కనబరుస్తూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల పాలిట చదువుల దాతగా ఏంతో మందికి తోడ్పాటు అందించారని, అటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో, ఇటు సామాజిక ఉద్యమాల్లో డాక్టర్ మధుశేఖర్ పాత్ర మారువరానిదని తెలిపారు.

## పూర్తి స్థాయిలో రైతుబంధు అమలు

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేంకటేశ్వరరావు

బోధన్, ఆగస్టు 26, (మనం న్యూస్): రైతును రాజును చేయాలనే సంకల్పంతో కెసిఆర్ అమలుచేస్తోన్న రైతుబంధు పథకం పూర్తి స్థాయిలో అమలవుతున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్ తెలిపారు. నియోజక వర్గంలో 12 శాతం ఎస్సి రైతులు, 14శాతం ఎస్టీ రైతులు, 52 శాతం బిసి రైతులు రైతు బంధు ప థకాన్ని ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. మొట్ట మొదటి సారి 5.90 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగులో ఉన్న పోడు రైతు లకు 294.80 కోట్ల రూపాయల రైతుబంధును అందజేసిన ట్లు దేశాయ్ తెలిపారు.

## పేద విద్యార్థుల భవిష్యత్తు కోసమే మైనార్టీ పాఠశాల

- దేశంలో ఎక్కడా లేనివిధంగా మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్య
- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి





నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 26, (మనం న్యూస్): పేదింటి మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తు కోసమే మైనార్టీ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో 6.70 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 'తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల భవనాన్ని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ మహమూద్అలీతో కలిసి ప్రారంభించారు. అనంతరం స్పీకర్ పోచారం మాట్లాడుతూ 2014 వరకు తెలంగాణ రాష్ట్రంలో 230 గురుకులాలు ఉంటే, 1016 కు పెంచినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏడు మైనారిటీ గురుకుల పాఠశాలలను 204 వరకు పెంచినట్లు తెలిపారు. మొత్తం లక్షా నలభై వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, గురుకుల పాఠశాలలో ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి రూ.1.25 లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. పేదింటి పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో విద్య అందించడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. దీంతో మైనార్టీ విద్యా ర్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన సూచించారు. ఇంటర్ చది విన విద్యార్థులు డిగ్రీ కూడా ఇక్కడే చదవడానికి వీలుగా బాన్సువాడ కు ఉర్దూ డిగ్రీ కాలేజీ మంజూరు అయిందని తెలిపారు. విద్యార్థులకు చదువే ఆస్తి, ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారికి మంచి అవకాశాలు ఉంటాయనీ ఆయన తెలిపారు. బాన్సువాడలో కట్టించిన వెయ్యి డబుల్ బెడ్ రూం ఇళ్ళలో 430 ఇళ్ళను ముస్లిం మైనారిటీలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. హోం మినిస్టర్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ కార్పొరేట్ స్కూలుకు ధీటుగా మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు చదువుతున్నారన్నారు. పేద మైనారిటీ ఆడబిడ్డల పెళ్ళికి షాదీముబారక్ ద్వారా నగదు సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. గంగా జమున తెహజీబ్ లాగా అందరూ కలిసి ఉండాలనీ ఆయన సూచించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి లాగా అన్ని వర్గాలను సమానంగా చూస్తున్న ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరన్నారు. నూతన సచివాలయంలో దేవాలయం, మజీద్, చర్చీ లను నిర్మించి అందరూ సమానమే అని తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే ప్రభుత్వ మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాల భవనాలు అత్యాధునిక వసతులు, అన్ని సదుపాయాలతో తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో 17 మైనారిటీ స్కూల్స్, కాలేజీస్, మరో రెండు కళాశాలలు కలుపుకుని మొత్తం 19 విద్యా సంస్థలలో 7200 మంది విద్యార్థినీ విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. వీరికి ప్రభుత్వం ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కింద 9 కోట్ల 48 లక్షల రూపాయలను మంజూరు చేసిందని వివరించారు. అంతే కాకుండా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా ఆరుగురు మైనార్టీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కీం కింద 20.60 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించిందని కలెక్టర్ తెలిపారు. మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అర్హులైన వారికి గ్రాంట్ రూపంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తోందన్నారు. ఇదివరకు బ్యాంక్ కాన్సెంట్‌తో లబ్ధిదారులు తమవంతు వాటాను చెల్లిస్తే, సబ్సిడీ రూపంలో అర్హులకు రుణం మంజూరయ్యేదని గుర్తు చేశారు. ప్రస్తుతం నేరుగా ప్రభుత్వం లబ్ధిదారులకు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కమీషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహ్మద్ ఇంతియాజ్, ఉర్దూ ఆకాడమీ చైర్మన్ ముజీబుద్దీన్, వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీఉల్లా ఖాన్, నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్లు దాదన్నగారి విఠల్ రావు దఫేదార్ శోభా రాజు, జిల్లా కలెక్టర్ రాజీవ్ హనుమంతు, బోధన్ ఆర్డీవో రాజా గౌడ్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ సెక్రటరీ షఫీఉల్లా, పోచారం సురేందర్ రెడ్డి , మైనారిటీ కమీషన్ చైర్మన్ తారిక్ అన్సారి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, వక్ఫ్ బోర్డు చైర్మన్ మసిఉల్లా ఖాన్, ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దీన్, డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీలోఫర్‌లో అరుదైన శస్త్ర చికిత్స

- జిల్లా ప్రజల పక్షాన నీలోఫర్ వైద్యుడికి కృతజ్ఞతలు
- ప్రస్తుతం పాప క్షేమంగానే ఉంది
- పిల్లల శస్త్ర చికిత్స వైద్యుడు డాక్టర్ బాబురావు



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 26, (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి గ్రామానికి చెందిన సలీం అని పేద కుటుంబంలో జన్మనిచ్చిన 'ఇక్రా'అనే రెండు మాసాల పాప తీవ్రమైన కడుపునొప్పితో బాధపడడం కుటుంబ సభ్యులకు ఆందోళనకు గురిచేసింది. పలు వైద్యుల వద్దకు చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు వెళ్తే చిట్టిలపై మందులు రాసి ఇచ్చి పంపించారు. రెండు మాసాలుగా ఎన్ని మందులు వాడినా పాప కడుపు నొప్పి తగ్గకపోవడంతో ఇక స్కానింగ్ చేయక తప్పదు అని స్కానింగ్ చేస్తే శరీరంలో ఉన్న చిన్న పేగు పెద్ద పేగు రెండు ఒకటి దానిపై ఒకటి మడతై ఉందని స్కానింగ్ లో తెలిసింది. ఎన్ని ఆస్పత్రులు పాపను పట్టుకొని కుటుంబ సభ్యులు పరుగులు తీసినప్పటికీ ఎక్కడ సరైన వైద్య అందక చివరి క్షణంలో హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. నిలోఫర్ ఆసుపత్రిలోని శస్త్ర చికిత్స కు సంబంధించిన పిల్లల సర్జన్ వైద్యుడు డాక్టర్ బాబురావు పరీక్షించారు. ఈ ఇక్రా అనే రెండు మాసాల పాప కడుపులో ప్రేగులు ఒకదానిపై ఒకటి మడతై ఉందని కచ్చితంగా శాస్త్ర చికిత్స చేస్తేనే పాప బతుకుతుందని ఆ పిల్లల సర్జన్ వైద్యుడు డాక్టర్ బాబురావు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఎలాగైనా శాస్త్ర చికిత్స చేసి మా పాప ప్రాణాన్ని కాపాడాలని పాప తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు వైద్యుడికి విన్నవించుకున్నారు. ఆ వైద్యుడు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బి ఆర్ఎస్ విభాగం ఎస్సీ సెల్ కన్వీనర్ గా ఉన్న పాశం కుమార్ కు మంచి మిత్రుడు ఉండడంతో ఆ పాప తో పాటు కుటుంబ సభ్యులకి ఎంతో మేలు జరిగింది. ఇంతటి అరుదైన శాస్త్ర చికిత్స చేసిన నిలోఫర్ ఆస్పత్రి పిల్లల సర్జన్ వైద్యుడైన డాక్టర్ బాబురావు జిల్లా ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ఎమ్మెల్సీ కవితతో ఎమ్మెల్యే షకీల్ మర్యాద పూర్వక భేటీ



బోధన్ ఆగస్టు 26,(మనం న్యూస్): త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికల్లో బోధన్ నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే షకీల్ శనివారం నిజామాబాద్ ఎమ్మెల్సి కల్వకుంట్ల కవితను హైదరాబాద్ లో ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 29న జాబ్ మేళా

- జాబ్ మేళా కర పత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాజిరెడ్డి



నిజామాబాద్ రూరల్, ఆగస్టు 26, (మనం న్యూస్): ఈనెల 29 వ రోజున నిజామాబాద్ జిల్లా లోకల్ యూత్ మెగా జాబ్ మేళా ఎమ్మెల్సీకల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్లను టిఎస్ ఆర్టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆవిష్కరించారు. ఈనెల 29వ రోజున నిజామాబాద్ జిల్లా లో భూమారెడ్డి ఫంక్షన్ హాల్ లో లోకల్ యూత్ మెగా జాబ్ మేళా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు సంబందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ వేదికగా నిజామాబాద్ జిలాలో ఉన్న యువకులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్ ఏడు మండలాలకు చెందిన స్థానిక ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్యంగా బీసీ కుల వృత్తుల లబ్దిదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 26, (మనం న్యూస్): ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు అవకాశం కల్పిస్తూ పోలింగ్ బూత్ ల పరిధిలో ఈ నెల 26, 27 తేదీలలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం పలు పోలింగ్ బూత్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోస్రా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, చందూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరుతెన్నులు పరిశీలించారు. బీ.ఎల్.ఓ లు, ఎన్నికల అధికారులు అందుబాటులో ఉన్నారా ? అని ఆరా తీశారు. వారి వద్ద గల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పుల వివరాలను పరిశీలించారు. ప్రత్యేక శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకు నేలా చొరవ చూపాలన్నారు. మృతి చెందిన ఓటర్లకు సంబంధించి వారి కుటుంబ సభ్యులను సంప్రదించి మరణ ధ్రువీకరణ పత్రం సేక రించి క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే జాబితా నుండి పేరు తొల గించాలని సూచించారు. కలెక్టర్ వెంట అధికారులు, స్థానిక ప్రజాప్ర తినిధులు ఉన్నారు.

## వాణి విద్యా నికేతన్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

- తెలంగాణ విద్యార్థి పరిషత్




బోధన్, ఆగస్టు 26, (మనం న్యూస్): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బోధన్ పట్టణం శక్కర్ నగర్‌లోని వాణి విద్యానికేతన్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బోధన్ ఎంఈఓ నాగనాథ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాల నగేష్ మాట్లాడుతూ వాణి విద్యానికేతన్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేకుండా, కనీసం విద్యార్థులకు తరగతి గదులు సరి అయినవి లేకుండా రేకుల షెడ్డులో విద్యా బోధన సాగిస్తున్న వాణి విద్యానికేతన్ పాఠ శాల గుర్తింపును రద్దు చేయాలని లేని పక్షంలో టీజీవిపి ఆధ్వర్యంలో పాఠశాల గుర్తింపు రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవ్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆరోగ్య మిత్ర తలారి మహిపాల్



మిరుదొడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించేందుకు ఆయుష్మాన్ భారత్‌తోపాటు ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేయడం జరిగిందని ఆరోగ్య మిత్ర తలారి మహిపాల్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల చెప్యాల పరిధి సాంఘిక గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ ధనలక్ష్మితోపాటు ఉపాధ్యాయులకు ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందించే వైద్య సేవల గురించి తెలిపారు. ఇలాంటి పథకాలు విద్యార్థులకు తెలియజేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం అందించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాల స్వామి



మిరుదొడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్‌: ఆశా వర్కర్లకు పని భారం తగ్గించి నెలకు రూ. 18 వేలు వేతనం అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. శనివారం మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరసన చేపట్టి ఆశా వర్కర్లతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖలో అనేక సంవత్సరాలుగా కార్యకర్తలు పని చేస్తున్నా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వీరికి కేవలం రూ. 7 వేల నుండి రూ. 9 వేలు మాత్రమే జీతం ఉన్నందున వారి కుటుంబాన్ని నడుపుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల ఆరోగ్యానికి కూడా ప్రభుత్వం ప్రమాదబీమా, ఆరోగ్యబీమా వంటివి అందించాలన్నారు. లేదంటే రానున్న రోజుల్లో నిరవధిక సమ్మెతోపాటు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్లు ఎల్లయ్య, అంజయ్య, బాలమణి, లక్ష్మి, సుజాత, మహాలతి, రమణ, కవిత, వీరమణితోపాటు తదితరుల ఉన్నారు.

## అందమైన చేతి రాతతో బంగారు భవిష్యత్తు

- చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్



మిరుదొడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్: అందమైన చేతిరాత విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని జాతీయ చేతిరాత నిపుణులు హైమద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కాసులాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ చేతిరాతపై అవగాహన కలిచారు. చేతిరాత అందంగా వచ్చేలా విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. కష్టపడితే అందమైన చేతిరాత అందరికీ సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో రాయడం, చదవడం ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో మానసిక ఉత్తేజాన్ని పెంచడానికి చేతిరాత ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు దాతల సహకారంతో ఉచితంగా హ్యాండ్ రైటింగ్ బుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, సర్పంచ్ తుమ్మల బాల్‌రాజుతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ రిజర్వేషన్‌లు జనాభా ప్రాతిపదికన కేటాయించాలి

- గౌడ సంఘం రాష్ట్ర నాయకులు రావుల రాజుగౌడ్



చేర్యాల, ఆగస్టు 26, మనం న్యూస్: వెనుకబడిన తరగతుల వారు రాజ్యాధికారం దిశగా చట్ట సభలో రిజర్వేషన్‌లపై ఐక్యంగా పోరాటం చేయాలని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు రావుల రాజు గౌడ్ అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు కూడా బిసి సంఘాలతో కలిసి సమైక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనాభాలో 80 శాతం ఉన్న బిసిలకు చట్ట సభల్లో రిజర్వేషన్‌లు కల్పింకుండా 1.2 శాతం ఉన్న అగ్రవర్ణ కులాల నాయకులు ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీలకు రాజ్యాధికారం రాకుండా అణిచివేస్తున్నారన్నారు. రాజకీయ రిజర్వేషన్‌లు జనాభా ప్రాతిపదికన కేటాయించాలని, బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





వనపర్తి, ఆగస్టు 26 (మనం ప్రతినిధి): స్వచ్ఛమైన గాలి, నీరు ఆహారాన్ని అందించే వృక్షాలను సంరక్షించుకోవడం ప్రతి ఒకరి బాధ్యత అని ప్రతి సీజన్లో ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటాలనే సంకల్పాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఐ.డి. ఒ.సి. వెనక ప్రాంతంలో అటవీశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయగా కలెక్టర్ మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆక్సిజన్ లేకుండా మూడు నిమిషాల కన్నా ఎక్కువగా జీవించలేమని, పది సంవత్సరాల వయసు గల వృక్షాలు ఆక్సిజన్ అందిస్తాయని తెలిపా రు. మంచి ఆక్సిజన్ కొరకు పది సంవత్సరాల ముందు నుంచే మొక్క లు నాటాల్సిన అవసరాన్ని గుర్తించాలని సూచించారు. నీరు లేకుండా రెండు రోజులు కూడా జీవించమని సంవత్సరంలో కేవలం రెండు మూడు నెలల పాటు కురిసే వర్షాల కోసం మొక్కలు పెంచడం ఎంత అవసరమో అవగాహన ఉండాలని అన్నారు. ఆహారం లేకుండా రెండు మూడు రోజులు కూడా జీవించలేని మానవుడికి మూడు నుంచి ఆరు నెలలు పంటలు పండితే కానీ ఆహార ధాన్యాలు లభ్యం కావనే విషయం మర్చిపోరాదని వివరించారు. సకల ప్రాణ కోటి జీవించటానికి అవసరమైన గాలి, నీరు, ఆహారం, మంచి వాతావరణం లభించటానికి ఎంతో ముందు జాగ్రత్తగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని దానికి చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ సూచించారు. కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోగా మన జిల్లాలో రెండు లక్షల నాలుగు వేల మొక్కలు నాటడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో మునిసిపాలిటీ గ్రామపంచాయతీలలో నేడు లక్ష మేరకు మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో వెయ్యి మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. హరితహారం పథకంలో మొక్కలు నాటడం నీరు పెట్టి ఎరువులు వేసి కాపాడటం ముఖ్యమని ఈ మేరకు కార్యాచరణ అమలు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ఆహుతులకు అటవీశాఖ తరపున వివిధ రకాల పండ్లను అందించారు. ఈ పండ్లు ఉత్పత్తి కావడానికి పట్టే సమయం ఎంత? ఆహారంగా తీసు కునే సమయం ఎంత అంటూ జిల్లా కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నించారు. కాబట్టి మొక్కలు పెంపకం ఎంత అవసరమెంతో విద్యార్థులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణకు అడవుల పెంపకం ఎంతో ముఖ్యమైనదని వాటిని పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు ఉన్నత విలువలు పెంపొందించుకో వడానికి జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని వాతావరణం కల్పించడంలో జిల్లా కలెక్టర్ కృతకృత్యుడయ్యాడని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ కుమార్ డిఆర్‌డిఓ నరసింహులు డిపిఓ సురేష్ అదనపు జిల్లా కలెక్టర్ ఎస్ తిరుపతి రావు పాల్గొన్నారు.

## యువత ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



వనపర్తి, ఆగస్టు 26, (మనం ప్రతినిధి) : అక్టోబర్ ఒకటి నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకోబోయే ప్రతి యువతి యువకుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ బి.ఎల్. ఒలను ఆదేశించారు. శనివారం, ఆదివారం రెండురోజులు ఓటర్ జాబితాపై ఓటర్లకు అవగాహన, కొత్త ఓటర్ల నమోదు,ఇతర మార్పు చేర్పులకు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న పోలింగ్ బూత్ వారీగా ప్రత్యేక క్యాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. వనపర్తి జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రతి పోలింగ్ కేంద్రంలో బి.ఎల్.ఓలు ఓటరు జాబితా పట్టుకొని ఉన్నారా లేదా అని పరిశీలించారు. మణిగిల్ల, పెద్దమందడి, మోజర్ల గ్రామ పంచాయతీల తో పాటు మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్ వారీగా ఎంతమంది ఇక్కడికి వచ్చారు, కొత్తగా ఓటరు నమోదుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, పేరు మార్పు చేర్పుల పై మార్పులు కోరుతూ ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు అనే వివరాలు బి.ఎల్.ఒలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ బూత్‌లో ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు చేసిన విషయం గ్రామ ప్రజలకు ముందుగానే ప్రచారం చేయాలని సూచించారు. ఓటరు జాబితా పరిశీలించి కొత్త ఓటర్ల పేర్లు నమోదుకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త ఓటర్ల నమోదుకు, ఎవరిదైనా పొరపాటున ఓటర్ల పేర్లు పొరపాటుగా పడటం లేదా తొలగించడం లాంటివి ఏమైనా జరిగాయా అనే విషయాలను ప్రజలు ఈ రెండు రోజుల్లో బి.ఎల్ ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని కోరారు. సెప్టెంబర్, 2,3 తేదీలలో సైతం ఈ ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

- దివ్యాంగులకు పెంచిన పింఛన్ అందుకున్న బషీరాబాద్ మండల్ వికలాంగుల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్



బషీరాబాద్ ఆగస్టు 26, మనం న్యూస్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అత్యధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని బషీరాబాద్ మండల్ వికలాంగుల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్ అన్నారు ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మరొక చరిత్ర గటానికి వేదికగా నిలిచిందని ఆసరా పింఛన్ అవసరమైన దివ్యాంగులకు నేనున్నానంటూ ఆర్థిక భరోసాగా అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరింతగా పెంచింది దివ్యాంగుల పింఛన్ సుమారుగా వెయ్యి రూపాయల పెంచినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ప్రతినెల 3016 రూపాయలు అందుకుంటున్న దివ్యాంగులు ఈ పెంపుతో 4016 రూపాయల పెన్షన్ అందుకున్న దివంగుడు రాజు సంతోష్ వ్యక్తం చేశారు కెసిఆర్ కు ఎల్లప్పుడు మేము రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## నాడు కన్న కలలన్నీ నిజమయ్యాయి

- ప్రజలను దోచుకున్న కాంగ్రెస్, బీజేపీలు
- సిద్దిపేటకు రైలు ట్రయల్ రన్
- సెల్ఫీ దిగిన మంత్రి హరీష్‌రావు





సిద్దిపేట, ఆగస్టు 26, మనం న్యూస్ ప్రతినిధి: ఉమ్మడి రాష్ట్రంలోకన్న కలలన్నీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజమయ్యాయని మంత్రి హరీష్‌రావు అన్నారు. గోదావరి జలాలు, రైలు కూత, విద్యాలయాలు, మెరుగైన వైద్యం అన్నీ సమకూరాయన్నారు. ట్రయల్ రన్‌లో భాగంగా సిద్దిపేటకు రైలు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు బిసిలకు రుణాలు ఇవ్వాలంటే బ్యాంకుల చుట్టూ తిప్పేదని, నేడు సీఎం కేసీఆర్ మంచి మనసుతో ఇంటి వద్దకే బిసి బంధు అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఎప్పుడూ ప్రజలను దోచుకునే రాబంధులుగానే మారాయని, పేద ప్రజలకు సంపదను పంచిపెట్టే ప్రజాబంధు, ఆత్మబంధు, బిఆర్ఎస్, కేసీఆర్ ప్రభుత్వమన్నారు. ఎస్సీ కార్పోరేషన్ కింద అర్హులైన 80 మంది లబ్ధిదారులకు రుణమంజూరు పత్రాలు, బిసి కార్పోరేషన్ కింద అర్హులైన 276 మంది లబ్ధిదారులకు రూ. 1 లక్ష గ్రాంట్ రూపేనా చెక్కులు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పేరిట మన బిసి బంధునే నకలు కొట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు బంధును ఇచ్చి చరిత్రకు తెరలేపారన్నారు. రుణసదుపాయం పొందిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్‌లో చేరికల పర్వం

- గులాబి కండువా కప్పుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా



ఆత్మకూరు, ఆగస్టు 26, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేపడుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలు చూసి ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఒకటవ వార్డు మెంబర్ ఎంబటి రాజయ్యతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెండ్యాల బుచ్చిరెడ్డి, అరెల్లి శ్రీనివాస్, పిరికి పోషాలు గులాబి కండువా కప్పుకున్నారు. వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఎనలేని ఆదరణ లభిస్తుందన్నారు. నిరు పేదల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపడుతుందన్నారు.అన్ని వర్గాల వారికి కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. పార్టీ విధానాలను అనుసరిస్తూ, పార్టీ బలోపేతానికి కషి చేయాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. అందరితో పాటు పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసమే కొత్త స్కీములు

- తెలంగాణలో అభివృద్ధి శూన్యం
- బిజెపి పార్టీ కార్యాలయంలో మీడియాతో మురళీకృష్ణ గౌడ్ నరేష్ మహారాజ్



తాండూరు, ఆగస్టు 26 మనం న్యూస్ : రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త స్కీములను తెరపైకి తీసుకొని వచ్చిందని, తొమ్మిదేళ్లలో తెలంగాణ లో అభివృద్ధి శూన్యం అని రానున్న అసెంబ్లీ ఎన్నికలో బీఆర్ఎస్కు ఓటమి తప్పదని కర్ణాటక రాష్ట్రం బళ్లారి ఎమ్మెల్సీ సతీష్ యేచరెడ్డి పేరొన్నారు. గత 8 రోజులుగా తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహించిన బీజేపీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రవాస యోజన ముగిసింది. ఈ మేరకు శనివారం తాండూరు పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సతీష్ యేచరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శురాలు, రైల్వే పీఏసీ మెంబర్ ఉమారాణి, నాయకులు మురళీకృష్ణ గౌడ్ నరేష్ మహారాజ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో తెలంగాణ అభివృద్ధి శూన్యం అని అన్నారు పేదలకు డబుల్ బెడ్‌రం ఇప్పటి వరకు అమలు చేయలేదన్నరు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టిందన్నారు. రైతుబంధు, బీసీ బంధు, దళితబంధు, గృహలక్ష్మి వంటి పథకాలలో అర్హులకు అమలు చేయలేదన్నారు. గృహలక్ష్మి పథకానికి మూడు రోజుల గడువు ఇచ్చి.. మద్యం టెండర్లకు పక్షం రోజులు గడువు ఇవ్వడంలో తెలంగాణ చిత్తశుద్ధి అర్థమైపోతుందన్నారు. మద్యం ఆధాయంపై పెట్టిన శ్రద్ధను సంక్షేమ, అభివృద్ధిలో చూపకపోవడం దురదృష్టకరమన్నారు. హామీలు, సంక్షేమాన్ని విస్మరించిన తెలంగాణకు గుణపాఠం తప్పదన్నారు. కొత్త పథకాలను తీసుకురావడం జరిగిందని అన్నారు. అలాగే ఈ ప్రాంతంలో స్వార్థ రాజకీయాల కోసం ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే ఒకటయ్యారని అన్నారు. కార్యకర్తలను మోసం చేయడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీవైపు మొగ్గుచూపడం ఖాయమన్నారు. అదేవిధంగా తాండూరు నియోజకవర్గంలో 9ఏండ్లుగా ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. కేంద్రం ఒక్కరోజులోనే 35 కిలోమీటర్ల రోడ్డు విస్తరణం చేస్తే ఇక్కడ మాత్రం బైపాస్ రోడ్డు ఇంకా నిర్మాణంలోనే ఉందని, 100 మీటర్లుగా విస్తరించాల్సిన జాతీయ రోడ్డును సక్రమంగా నిర్మించలేదని విమర్శించారు. ప్రజల రక్తం పీల్చే వారికే ముందుగా టిఆర్ఎస్ ప్రభుత్వం టికెట్లను ప్రకటించిందని విమర్శించారు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు సాధ్యమైనట్లే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు నరేష్ మహరాజ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లేష్ యాదవ్, అసెంబ్లీ ఇంచార్జ్ రజనీకాంత్, పూజారి పాండు, మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు సాహు శ్రీలత, కౌన్సిలర్ బాలప్ప, తాండూరు మండల అధ్యక్షులు శేఖాపురం ఆంజనేయులు, పెద్దేముల్ మండల అధ్యక్షులు సం దీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి దోమ కృష్ణ, బషీ రాబాద్ మండల అధ్య క్షులు గంగాదర్, నాయకులు రామ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో పాల్గొన్న ఎంపీపీ



బషీరాబాద్ ఆగస్టు 26 మనం న్యూస్ : బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో శనివారం రోజు ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ హరితహారం (మెగా ప్లాంటేషన్) ఒక్క రోజు కోటి మొక్కల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ ఎనర్జీ ఎస్ అధికారులు మరి యు సెక్రెటరీ సర్పంచ్ నర్సిరెడ్డి వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చెల్లి పెళ్లిలో కన్నీరు పెట్టుకున్న స్టార్ క్రికెటర్..

### వీడియో వైరల్

చిన్నప్పటి నుంచి మన కళ్ల ముందే ఉన్న అక్కగాని, చెల్లిగాని పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళ్తుంటే సోదరులు తీవ్ర భావోద్వేగానికి గురవుతారు. కన్నీరు పెట్టుకుంటూ మా సోదరిని కష్టపెట్టకుండా బాగా చూసుకోవాలని బావగారిని కోరతారు. సెలబ్రెటీల ఇళ్లలో ఇలా జరగడం చాలా అరుదు. కానీ, శ్రీలంక ఆల్రౌండర్, స్టార్ క్రికెటర్ వానిందు హసరంగ తన చెల్లి పెళ్లి అప్పగింతల సమయంలో చాలా ఎమోషనల్ అయ్యాడు. చెల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్నాడు. హసరంగ చెల్లి కూడా భోరున విలపించింది. చెల్లిని జాగ్రత్తగా చూసుకోమని చెబుతూ హసరంగ తన బావపై మీద పడి ఏడ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్గా మారింది. ఐపీఎల్లో హసరంగ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 30 నుంచి శ్రీలంక, పాకిస్థాన్ వేదికగా జరిగే ఆసియా కప్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం అతడు తొడ కండరాల నొప్పితో బాధపడుతున్నాడు. దీంతో గ్రూప్ దశ మ్యాచ్లకు అందుబాటులో ఉండకపోవచ్చని శ్రీలంక జట్టు యాజమాన్యం భావిస్తోంది. ఒకవేళ హసరంగ కోలుకోకపోతే శ్రీలంకకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లే.




## ఆసియాకప్ ఆరంభానికి ముందు కరోనా ముప్పు..?

క్రికెట్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న ఆసియా కప్ ఆగస్ట్ 30 నుంచి ఆరంభం కానుంది. హైబ్రిడ్ మోడల్ లో జరుగనున్న ఈ మెగా ఈవెంట్ కి పాకిస్థాన్, శ్రీలంకలు ఆతిథ్యం ఇస్తున్నాయి. మరో నాలుగు రోజుల్లో ఈ టోర్నమెంట్ స్టార్ట్ కానుంది. కానీ, ఇప్పుడు కరోనా టెన్షన్ నెలకొంది. శ్రీలంకకు చెందిన ఇద్దరు కీ ప్లేయర్స్ కొవిడ్ బారిన పడ్డారు. దీంతో వారిద్దరిని ఐసోలేషన్ లోకి పంపించారు. ఆగస్టు 31న శ్రీలంక జట్టు బంగ్లాదేశ్తో పోటీ పడనుంది. ఈ మ్యాచ్ టైంకి కోలుకుని నెగెటివ్ వస్తే.. వాళ్లు బరిలోకి దిగనున్నారు. ఆ ఇద్దరు ప్లేయర్స్ ఎవరో కాదు.. అవిష్క ఫెర్నాండో, ఓపెనింగ్ బ్యాటర్ కుశాల్ పెరెరాలు. ఈ ప్లేయర్స్ ప్రస్తుతం శ్రీలంక వన్డే జట్టులో కీలకంగా ఉన్నారు. ఇటీవల నిర్వహించిన లంక ప్రీమియర్ లీగ్ ముగిసే టైంలో వీరు కరోనా బారిన పడినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఈ విషయం తెలిసిన క్రికెట్ ఫ్యాన్స్ కంగారు పడుతున్నారు. ఆసియా కప్లో పాల్గొనే ప్లేయర్స్ కు కరోనా సోకకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు లంక బోర్డును కోరుతున్నారు.అయితే, ఆసియా కప్లో టీమిండియా ఆడే మ్యాచ్ లన్నీ శ్రీలంక వేదికగా జరుగనున్నాయి. ఇక, ఈ టోర్నీ ముగిసిన తరువాత భారత జట్టు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తరువాత వన్డే వరల్ కప్ బరిలోకి దిగుతుంది. ఇప్పటికే భారత జట్టు ప్లేయర్లు గాయాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు కీలక ఆటగాళ్లు కరోనా బారిన పడి కీలక మ్యాచ్ లకు దూరమైతే.. జట్టు ఆటతీరుపై ప్రభావం చూపుతుంది. గతంలో మాదిరిగా ప్రస్తుతం కరోనా తీవ్రత అంత అధికంగా లేదు. అయినప్పటికీ పాజిటివ్గా నిర్ధారణ అయితే మాత్రం ఐసోలేషన్లో ఉండాల్సిందే. బయోబబుల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం అయితే లేదు గానీ ఖచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనని వైద్యారోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్రౌండ్లు, పెవిలియన్ దగ్గర శానిటైజేషన్ చేయాల్సి అవసరం ఉందని తెలిపారు. ఈ మెగా టోర్నీలో శ్రీలంక ఆగస్ట్ 31న తమ తొలి మ్యాచ్ను బంగ్లాదేశ్తో ఆడనుంది. పల్లెకెలెలో ఈ మ్యాచ్ జరుగనుంది. మరోవైపు ఇదే టోర్నీలో భారత్-పాక్ మ్యాచ్ సెప్టెంబర్ 2న జరగనుంది. ఈ మ్యాచ్ కూడా పల్లెకెలె గ్రౌండే ఆతిథ్యమివ్వనుంది. అనంతరం సెప్టెంబర్ 4 భారత్.. నేపాల్తో మ్యాచ్ ఆడనుంది. భారత్, శ్రీలంకలు వేర్వేరు గ్రూప్లో ఉండటంతో స్టేజీ-1లో తలపడే ఛాన్స్ లేదు. సెప్టెంబర్ 17న జరిగే ఫైనల్తో ఆసియాకప్ క్లోజ్ అవుతుంది. అనంతరం అక్టోబర్, నవంబర్ నెలల్లో వన్డే వరల్డ్కప్ స్టార్ట్ కానుంది.

## ఆటగాళ్ల ఫిట్నెస్పై సందేహాలుంటే ప్రపంచకప్కు ఎంపిక చేయొద్దు: కపిల్ దేవ్



ఆగస్టు 30 నుంచి ప్రారంభంకానున్న ఆసియా కప్నకు టీమ్ఇండియా జట్టును ఇటీవల ప్రకటించారు. గాయాల కారణంగా కొన్ని నెలల నుంచి ఆటకు దూరంగా ఉన్న కేఎల్ రాహుల్ , శ్రేయస్ అయ్యర్లు ఆసియా కప్ జట్టులో చోటు దక్కించుకున్నారు. అయ్యర్ పూర్తిస్థాయిలో కోలుకున్నప్పటికీ.. కేఎల్ రాహుల్ ఇంకా మోకాలి నొప్పితో బాధపడుతున్నాడని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పేర్కొన్నాడు. ఆసియా కప్లో అతడు మొదటి రెండు మ్యాచ్లో ఆడే అవకాశాలు తక్కువేనని చెప్పాడు. ఈ అంశంపై భారత మాజీ కెప్టెన్ కపిల్దేవ్ మాట్లాడాడు. ఆసియా కప్నకు శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ ఎంపిక సరైందే అని, ప్రపంచకప్నకు ముందు ప్రతి ఆటగాడి ఫిట్నెస్ను పరీక్షించాలన్నాడు. ప్లేయర్స్ ఫిట్నెస్ను తెలుసుకోవడానికి ఆసియా కప్ సరైన వేదిక అని పేర్కొన్నాడు. ఆటగాడి ఫిట్నెస్పై ఏవైనా సందేహాలు ఉంటే అతడిని ప్రపంచకప్నకు ఎంపిక చేయవద్దని కపిల్దేవ్ సూచించాడు. ''ప్రతి ఆటగాడిని టెస్ట్ చేయాలి. మరికొన్ని రోజుల్లో ప్రపంచ కప్ ప్రారంభంకానుంది. ఇప్పటికే మీరు ఆటగాళ్లకు అవకాశం ఇవ్వరా?వారు ప్రపంచ కప్నకు వెళ్లి గాయపడితే జట్టు మొత్తం ఇబ్బంది పడుతుంది. ఆసియా కప్లో ఆటగాళ్లకు అవకాశం ఇస్తే కాస్త లయను అందుకుంటారు. దురదృష్టవశాత్తు ప్రపంచ కప్ సమయంలో ఆటగాళ్లు మళ్లీ గాయపడితే.. జట్టులో చోటు దక్కని ఆటగాళ్లకు అన్యాయం జరుగుతుంది. గాయపడి తిరిగి జట్టులోకి వచ్చిన ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి. వారు ఫిట్గా ఉంటే ప్రపంచకప్లో ఆడొచ్చు. మన దేశంలో ప్రతిభకు కొదవలేదు. గాయపడిన ఆటగాళ్లు ఫిట్గా లేకుంటే వెంటనే ప్రపంచ కప్ జట్టులో మార్పులు చేసే అవకాశం ఉంటుంది. ప్రపంచ కప్ కోసం జట్టును రూపొంది ంచడానికి ఆసియా కప్ రూపంలో అద్భుతమైన అవకాశం దొరికింది. తిరిగి జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు రాణించాలని కోరుకుంటున్నా. వారి ఫిట్నెస్పై ఏవైనా సందేహాలుంటే పక్కన పెట్టేయండి. ఆసియా కప్లో మీరు వారికి అవకాశం ఇవ్వకపోతే అది ఆటగాళ్లకే కాకుండా సెలెక్టర్లకు అన్యాయం చేసినట్లవుతుంది. ప్రపంచకప్నకు భారత్ ఆతిథ్యమివ్వనుంది. మనం బెస్ట్, ఫిట్టెస్ట్ టీమ్ను ఎంచుకోవాలి'' అని కపిల్దేవ్ సూచించాడు.

## వరల్డ్ కప్ జట్టు ప్రకటించిన మాజీ సెలెక్టర్ ఎమ్మెస్కే

### '3 డీ' ప్లేయర్ ఎక్కడ అంటూ ట్రోలింగ్



భారత్ వేదికగా మరో 40 రోజుల్లో వన్డే ప్రపంచ కప్ ప్రారంభంకానుంది. ప్రస్తుతం ఆసియా కప్పై దృష్టిపెట్టిన టీమ్ఇండియా యాజమాన్యం..వరల్ కప్ కోసం జట్టును సెప్టెంబర్ 4 లోగా ప్రకటించే అవకాశం ఉంది. కొంతమంది భారత మాజీలు ఆలోగా తమ అంచనాలతో కూడిన జట్టును ప్రకటిస్తున్నారు. మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ, మాజీ కోచ్ సంజయ్ బంగర్ ఇప్పటికే తమ అంచనా జట్టును వెల్లడించారు. భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ప్రపంచ కప్ కోసం తన జట్టును ప్రకటించారు. అయితే, ఎమ్మెస్కే ప్రస్పా నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. దీనికి కారణం '3 డీ' ప్లేయర్ ట్యాగ్.2019 ప్రపంచకప్ సమయంలో ఎమ్మెస్కే ప్రసాద్ టీమ్ఇండియా చీఫ్ సెలెక్టర్గా ఉన్న విషయం తెలిసిందే. అప్పుడు ఆల్రౌండర్ విజయ్ శంకర్ని ఎమ్మెస్కే ప్రసాద్ '3 డీ' ప్లేయర్గా అభివర్ణించి ప్రపంచకప్ జట్టులోకి తీసుకున్నారు. అంబటి రాయుడిని మాత్రం సెలెక్టర్లు జట్టుకు ఎంపిక చేయలేదు. దీంతో రాయుడు బహిరంగంగానే సెలెక్టర్లపై విమర్శలు గుప్పించాడు.

## ఐదు సినిమాలతో రానున్న శ్రీలీల



యువ నటి శ్రీలీల ప్రస్తుతం టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మంచి అవకాశాలతో కొనసాగుతున్నారు. తొలిసారిగా సీనియర్ యాక్టర్ శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా గౌరి రోణంకి తెరకెక్కించిన పెళ్ళిసందడి మూవీతో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చారు శ్రీలీల. ఆ సినిమా మంచి విజయం అందుకోవడంతో పాటు అందులో తన ఆకట్టుకునే అందం, అభినయంతో అందరినీ అలరించారు శ్రీలీల. ఇక ప్రస్తుతం ఆమె చేతిలో పలు చిన్న సినిమాలతో పాటు బడా సినిమాలు కూడా ఉన్నాయి.అయితే మ్యాటర్ ఏమిటంటే, రానున్న ఐదు నెలల్లో వరుసగా ప్రతినెలా తన సినిమాలతో ఆడియన్స్ ముందుకి రానున్నారు శ్రీలీల. ముందుగా రామ్ హీరోగా బోయపాటి శ్రీను తీస్తున్న స్కంద మూవీ సెప్టెంబర్ 15న విడుదల కానుంది. బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న భగవంత్ కేసరిలో శ్రీలీల కీలక పాత్ర చేస్తున్నారు. ఆ మూవీ దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదల కానుంది. మెగా యువ నటుడు పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా తెరకెక్కుతున్న ఆదికేశవలో కూడా హీరోయిన్ గా నటిస్తున్నారు శ్రీలీల. ఈ మూవీ నవంబర్ 10న విడుదల కానుంది. ఇక నితిన్ హీరోగా వక్కంతం వంశీ తెరకెక్కిస్తున్న మూవీ ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్.ఈ మూవీలో కూడా ఆమె హీరోయిన్ గా నటిస్తుండగా దీనిని డిసెంబర్ 23న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు. వీటితో పాటు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న గుంటూరు కారంలో మెయిన్ హీరోయిన్ గా నటిస్తున్నారు శ్రీలీల. ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది.



## గ్లామర్ హద్దులు చెరిపేసిన షాలిని పాండే..

స్పైసి లుక్తో అదరగొట్టిందిగా.. షాలిని పాండే ఈ భామ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. రౌడీ హీరో విజయ్ దేవరకొండ సరనన 'అర్జున్ రెడ్డి'లో షాలినీ పాండే నటించిన సంగతి తెలిసిందే.ఈ చిత్రం విడుదలై ఇప్పటికే ఆరేళ్లు గడిచింది. ఈ సినిమా తర్వాత షాలినీ తెలుగు, తమిళం, హిందీ లో మంచి ఆఫర్లు దక్కించుకుంది.మొదటి చిత్రంతోనే షాలినీ పాండే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఇమేజ్ ను సొంతం చేసుకుంది. ఓవైపు ట్రెడిషనల్గా కనిపిస్తూనే మరోవైపు బోల్డ్ పెర్ఫామెన్స్తో కూడా ఈ భామ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. 'అర్జున్ రెడ్డి' తో ఈ భామ బాగా పాపులర్ అయింది.కానీ ఆ తర్వాత విడుదలైన సినిమాలు మాత్రం ఆశించిన విజయం అందించలేకపోయాయి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ కెరీర్ స్లోగా సాగుతుంది. ఈ భామ ప్రస్తుతం హిందీలో ఒక సినిమాలో నటిస్తోంది. గతేడాది హిందీ చిత్రం 'జయేష్ బాయ్ జోర్దార్' తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక తెలుగు లో 'నిశ్శబ్దం' సినిమాతో చివరిగా కనిపించింది. సినిమాల పరంగా తన కెరీర్ ఎలా వున్నా కానీ ఈ భామసోషల్ మీడియాలో మాత్రం రచ్చ రచ్చ చేస్తోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్గా ఉంటూ తన హాట్ ఫొటోస్తో అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. వరుస పోస్టులు పెడుతూ ఫ్యాన్సని ఫిదా చేస్తోంది. మరోవైపు బోల్డ్గా ఫొటోషూట్లు చేస్తూ మతి పోగొడుతుంది. ఇక తాజాగా మరోసారి ఇంటర్నెట్లో అలజడి సృష్టించింది.. తాజాగా బ్రా లేకుండా బోల్డ్గా ఫొటోలకు ఫోజులిచ్చి రెచ్చగొట్టింది.

మనం సినిమా
manamcinema

## హెబ్బా పటేల్ అందాలు అడవి కాచిన వెన్నెలనా..?



కుమారి 21 ఎఫ్ సినిమాతో ఒక్కసారిగా క్రేజ్ తెచ్చుకుంది ముద్దుగుమ్మ హెబ్బా పటేల్. అంతకు ముందు వరుణ్ సందేష్తో కలిసి అలా ఎలా అనే సినిమా చేసింది. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్పై వచ్చిన కుమారి 21 ఎఫ్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ఈ చిన్నదానికి అవకాశాలు క్యూ కట్టాయి. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది ఈ వయ్యారి. ప్రస్తుతం ఈ చిన్నదానికి సినిమా అవకాశాలు తగ్గాయి. దాంతో స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తుంది. అంతే కాదు పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లోనూ నటించి మెప్పించింది ఈ బ్యూటీ. ప్రస్తుతం బడా హీరోల సినిమాల్లో ఛాన్స్ కోసం ఎదురుచూస్తుంది. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు చాలా యాక్టివ్గా ఉంటుంది. రకరకాల ఫోటోలు షేర్ చేసి అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా హెబ్బా పటేల్ వదిలిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. మెరూన్ కలర్ డ్రస్లో మెరుపులు మెరిపించింది హెబ్బా. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ చిన్నది హీరోయిన్గా కాకపోయినా సెకండ్ హీరోయిన్గా అయినా హెబ్బా పటేల్ అవకాశాలు అందుకుంటుందేమో చూడాలి.

## అల్లు అర్జున్ని అభినందించిన మెగాస్టార్ దంపతులు



టాలీవుడ్ స్టార్ యాక్టర్స్లో ఒకరైన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇటీవల సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్ మూవీ ద్వారా ఆడియన్స్ ముందుకి వచ్చారు. మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మించిన ఈ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించగా దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించారు. ఇక ఈ మూవీలో టైటిల్ రోల్ పోషించి అత్యద్భుత పెర్ఫార్మన్స్ కనబరిచిన అల్లు అర్జున్కి అందరి నుండి మంచి పేరు లభించింది. ఇక తాజాగా ప్రకటించిన 69వ నేషనల్ అవార్డుల్లో భాగంగా అల్లు అర్జున్ కి బెస్ట్ యాక్టర్ అవార్డు లభించిన విషయం తెలిసిందే.కాగా అల్లు అర్జున్ పై ఇప్పటికే పలువురు ప్రేక్షకాభిమానులతో పాటు సినీ ప్రముఖుల నుండి మంచి ప్రసంశలు కురిసాయి. అయితే మ్యాటర్ ఏమిటంటే, నేడు కొద్దిసేపటి క్రితం నేషనల్ అవార్డుల లభించిన సందర్భంగా ప్రత్యేకంగా అల్లు అర్జున్కి పుష్ప గుంచం అందించి మెగాస్టార్ చిరంజీవి దంపతులు అభినందించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.